# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 271 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం13-11-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




ఎన్నికల నిబంధనల ఉల్లంఘన.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కేసు



యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాల్సిందే.. మంత్రి ఆదేశాలు

### తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు...

## హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు

### సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలి: పవన్ కళ్యాణ్

సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలంటూ పవన్ కల్యాణ్ ట్వీట్

తిరుపతి లడ్డూ కేవలం ప్రసాదం కాదు, అది ఒక ఉమ్మడి భావోద్వేగం అని వెల్లడి

సనాతన ఆచారాలను ఎగతాళి చేయడం కోట్ల మంది నమ్మకాన్ని దెబ్బతీయడమేనని వ్యాఖ్యలు

లౌకికవాదం అనేది రెండు వైపులా ఉండాలని స్పష్టీకరణ



అమరావతి: సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ డిమాండ్ చేశారు. సెక్యులరిజం రెండు మార్గాల్లో ఉంటుందని, మత విశ్వాసాల రక్షణ, గౌరవం అంశంలో రాజీ ఉండదని మిగతా 2లో

### మాదక ద్రవ్య రహిత సమాజమే ధ్యేయంగా కృషి




గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ గారితో కలిసి 20,000 మంది యువత మాదకద్రవ్య రహిత భవిష్యత్తు కోసం ప్రతిజ్ఞ చేశారు

"కాశ్మీర్ యువత ప్రేమతో నిండిన హృదయాలను కలిగిన వారు.

గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ గారితో కలిసి 20,000 మంది యువత మాదకద్రవ్య రహిత భవిష్యత్తు కోసం ప్రతిజ్ఞ చేశారు "కాశ్మీర్ యువత ప్రేమతో నిండిన హృదయాలను కలిగిన వారు. వారు చైతన్యవంతులు, మిగతా 2లో

### తిరుపతి, సింహాచలంలో భక్తులు చనిపోయినప్పుడు

## పవన్ ఎక్కడ ఉన్నారు

### ఓ మై గాడ్... నాకు నిజంగా ఆశ్చర్యం వేస్తోంది

టీడీపీ నేత వద్ద లక్షల కిలోల గోమాంసం దొరికితే ఎందుకు స్పందించలేదని ప్రశ్న

వైసీపీ ర్యాలీలకు ముందు చంద్రబాబు చెప్పినట్టే పవన్ ట్వీట్లు చేస్తున్నారా? అంటూ ఆగ్రహం

సనాతన ధర్మ యోధుడినని చెప్పుకోవడం వెనుక ఉన్న నిజ స్వరూపం ఇదేనా? అంటూ ట్వీట్



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా 2లో

### వాళ్లు డాక్టర్లు కాదు..

## టెర్రరిస్టులు



- ఢిల్లీ పేలుడు ఘటనపై స్పందించిన ఎమ్మెల్యే రాజా సింగ్
- పేర్లు చూసి డాక్టర్లు అనుకోవద్దు, వారంతా ఉగ్రవాదులేనని ఆరోపణ
- వారు 'జన్నత్ మిషన్' సిబ్బంది అంటూ సంచలన వ్యాఖ్యలు
- ఎంత చదువుకున్నా వారి మనసుల్లో మత విషం నిండిపోయిందని విమర్శ

ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటనపై గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ తీవ్రంగా స్పందించారు. నిందితులుగా భావిస్తున్న కొందరి పేర్లను ప్రస్తావిస్తూ, వారు డాక్టర్లు కాదని, దేశంలో విధ్వంసం మిగతా 2లో

### ప్రజలు మాకు కూడా పదేళ్లు పాలించే

## అవకాశం ఇస్తారు

### 2034 వరకు మేమే: సీఎం రేవంత్

### 'కాళేశ్వరం'పై సీబీఐ దర్యాప్తులో ముందడుగేదీ?

### 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు రావు.. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు

### పదేళ్లలో వందేళ్ల అభివృద్ధి ప్రణాళికలు రచించి ముందుకు తీసుకెళ్తాం

ఎవరిది అగ్రికల్చర్.. ఎవరిది డ్రగ్స్ కల్చరో ప్రజలే నిర్ణయించుకోవాలి

కేటీఆర్ అరెస్టుకు అనుమతి కోరితే 3 నెలలైనా గవర్నర్ స్పందించలేదు

కాలేజీల్లో అన్నీ సవ్యంగా ఉన్నట్లు తేలితే అదే రోజు 100% ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తా

'జూబ్లీహిల్స్'లో గెలుస్తాం.. బీఆర్ఎస్ పనైపోయింది.. బీజేపీకి డిపాజిట్టూ రాదు

ఉమ్మడి ఏపీలో పదేళ్ల కాంగ్రెస్ పాలనను, బీఆర్ఎస్ పాలనను పోల్చుకొని ఓట్లేయాలి

'నేను చెబుతున్నది గుర్తుపెట్టుకోండి. అసెంబ్లీ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో రావు. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఐదేళ్లకు ఎన్నికలు జరుగుతాయి. 2034 జూన్ వరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలో ఉంటుంది. పదేళ్లు టీడీపీ, పదేళ్లు కాంగ్రెస్, పదేళ్లు కేసీఆర్‌కు ప్రజలు అవకాశమిచ్చారు.

మాకు కూడా పదేళ్లు అధికారమిస్తారు. ఈ పదేళ్లలో 100 ఏళ్లకు అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను రచించి ముందుకు తీసుకెళ్తాం. 2004-14 వరకు జరిగి ఆ తర్వాత ఆగిపోయిన అభివృద్ధిని 2024-34 మధ్య కొనసాగిస్తాం.

ఇప్పటికి రెండేళ్లయింది. ఇంకో ఎనిమిదేళ్లలో అన్నీ పూర్తి చేస్తాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్-2047ను వచ్చే నెలలో ఆవిష్కరిస్తామన్నారు.

ఆ తర్వాత విలేకరుల ప్రశ్నలకు సీఎం బదులిచ్చారు.




'నేను చెబుతున్నది గుర్తుపెట్టుకోండి. అసెంబ్లీ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో రావు. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఐదేళ్లకు ఎన్నికలు జరుగుతాయి. 2034 జూన్ వరకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలో ఉంటుంది. పదేళ్లు టీడీపీ, పదేళ్లు కాంగ్రెస్, పదేళ్లు కేసీఆర్‌కు ప్రజలు అవకాశమిచ్చారు. మిగతా 2లో

### జూబ్లిహిల్స్ లో 20 వేల

## నకిలీ ఓట్లు వేయించారు



- జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో 20 వేల నకిలీ ఓట్లు వేయించారని బీఆర్ఎస్ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేసారు.
- ఈ వ్యవహారంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు స్పందించలేదని మండిపడ్డారు.
- ఎన్నికల కమిషన్‌తో రేవంత్ రెడ్డి కుమ్మక్కై జూబ్లీహిల్స్ బైపోల్ లో అరాచకం సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేసారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో 20 వేల నకిలీ ఓట్లు వేయించారని బీఆర్ఎస్ నేత ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆరోపణలు చేసారు. ఈ వ్యవహారంపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు స్పందించలేదని మండిపడ్డారు. మిగతా 2లో

### విదేశీ విద్యార్థులు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిది

అమెరికాలో చదువుకోవడానికి ఎలాంటి అడ్డంకులు లేవన్న ట్రంప్

ఇది దేశ ఉన్నత విద్యావ్యవస్థకు మద్దతుగా ఉంటుందన్న ట్రంప్



విదేశీ విద్యార్థులు అమెరికాలో విద్యనభ్యసించడానికి రావడం తమ దేశంలోని వ్యాపారాలకు మేలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. మిగతా 2లో

### పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో

## ఆత్మాహుతి దాడి... 12 మంది మృతి

ఇస్లామాబాద్ జ్యుడీషియల్ కాంప్లెక్స్ వద్ద భారీ పేలుడు

ఈ ఘటనలో 12 మంది మృతి, 20 మందికి పైగా గాయాలు



పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ భారీ పేలుడుతో దద్దరిల్లింది. మిగతా 2లో

### ఈ ఏడాది చివరి నాటికి 70,000 మందికి ఉద్యోగాలు

భారత్, రష్యా మధ్య కీలక వలస ఒప్పందం

పుతిన్ భారత పర్యటనలో ఒప్పందంపై సంతకాలు



భారత్, రష్యా మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో మరో కీలక ముందడుగు పడనుంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డిసెంబర్ మొదటి వారంలో భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య చారిత్రక వలస ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. మిగతా 2లో

### అది భక్తి కాదు...

## రాజకీయ నటన




- పవన్ ఆందోళనంతా రాజకీయ నటన అని విమర్శ
- చంద్రబాబును రక్షించడానికే ధర్మంపై మాట్లాడుతున్నారని ఆరోపణ
- పవన్ ప్రసంగాల్లో చిత్తశుద్ధి లోపించిందని వ్యాఖ్య
- తిరుమలకు బోర్డులు కాదు నిజాయతీ అవసరమని స్పష్టం
- ముందు నిలకడగా ఉండటం నేర్చుకోవాలని పవన్‌కు హితవు మిగతా 2లో

### నాయుడుపేటలో దేశంలోనే అతి పెద్ద పీసీబీ

## తయారీ యూనిట్ వస్తోంది

### హయ్యర్ ఎడ్యుకేషన్ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్

### మా ప్రభుత్వ లక్ష్యానికి కీలక ముందడుగు పడింది

### ఏపీకి మరో భారీ పెట్టుబడి

### నాయుడుపేటలో సిర్మా ఎస్‌జీఎస్ ప్లాంట్

### రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు శ్రీకారం

38 మెగా పరిశ్రమలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు

యువతను పారిశ్రామికవేత్తలుగా చేస్తామన్న ముఖ్యమంత్రి

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యమని వెల్లడి

గతంలో పారిపోయిన పరిశ్రమలు ఇప్పుడు మళ్లీ ఏపీకి వస్తున్నాయన్న లోకేశ్

అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టీకరణ

రూ.1,595 కోట్ల పెట్టుబడితో పీసీబీ తయారీ యూనిట్

సుమారు 2,170 మంది యువతకు నైపుణ్యంతో కూడిన ఉపాధి

తమ ప్రభుత్వ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వల్లే సాధ్యమైందన్న లోకేశ్

ఏపీ వేగాన్ని చూసే ఇక్కడికి వచ్చామన్న కంపెనీ ఎండీ జేఎస్ గుజ్రాల్

సీఐఐ దక్షిణ మండలి, వీఐటీ సంయుక్తంగా నిర్వహించిన హయ్యర్ ఎడ్యుకేషన్ కాన్‌క్లేవ్‌లో ఏపీ మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు.

భారత ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను మరింత ఉన్నత స్థాయిలో ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు నారా లోకేష్ అన్నారు.



సీఐఐ దక్షిణ మండలి, వీఐటీ సంయుక్తంగా నిర్వహించిన హయ్యర్ ఎడ్యుకేషన్ కాన్‌క్లేవ్‌లో మిగతా 2లో

### ఏపీలో 39 లక్షల మందికి

## క్యాన్సర్ స్క్రీనింగ్ పూర్తి



- ఆరు నెలల్లో మిగిలిన వారికి పరీక్షలు పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధంచేశామన్న మంత్రి సత్యకుమార్
- పరీక్షల్లో వేల సంఖ్యలో క్యాన్సర్ అనుమానిత లక్షణాల గుర్తింపు
- మహిళల కోసం ప్రత్యేక ఆహ్వాన పత్రికలతో అవగాహన కార్యక్రమం చేపడుతున్నామన్న మంత్రి

ఆంధ్రప్రదేశ్‌లో క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. మిగతా 2లో

# విదేశీ విద్యార్థులు రావడం అమెరికాలోని వ్యాపారాలకు మంచిది

ఇతర దేశాల విద్యార్థులు అమెరికాలో చదువుకునేందుకు ఎలాంటి ఆటంకాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఇది దేశంలోని ఉన్నత విద్యా వ్యవస్థకు ప్రోత్సాహకరంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నుంచి అమెరికాకు వస్తోన్న విద్యార్థుల సంఖ్యను సగానికి తగ్గించాలనే ఆలోచనను ఆయన వ్యతిరేకించారు. అలా చేస్తే అమెరికాలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలల వ్యవస్థ తీవ్రంగా నష్టపోతుందని, అది జరగకుండా చూస్తానని ఆయన అన్నారు. ఇతర దేశాల విద్యార్థులు రావడం మంచి పరిణామమని ఆయన అభివర్ణించారు. తాను ప్రపంచంతో కలిసి ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ అన్నారు.

# పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ లో ఆత్మాహుతి దాడి... 12 మంది మృతి

నగరంలోని జ్యుడీషియల్ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన శక్తిమంతమైన పేలుడులో కనీసం 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో అత్యధికులు న్యాయవాదులేనని పాక్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ఇది ఆత్మాహుతి దాడి అని భావిస్తున్నారు. స్థానిక కాలమాన ప్రకారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కోర్టు గేటు వద్ద పార్క్ చేసి ఉన్న ఓ కారులో ఈ పేలుడు సంభవించింది. ఇది అత్యంత రద్దీగా ఉండే సమయం కావడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, కారులోని గ్యాస్ సిలిండర్ పేలడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని భావిస్తున్నా, ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండొచ్చని కూడా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ పేలుడు తీవ్రతకు చుట్టుపక్కల పార్క్ చేసిన అనేక వాహనాలు ధ్వంసమయ్యాయి.

## ఈ ఏడాది చివరి నాటికి 70,000 మందికి ఉద్యోగాలు

ఈ ఒప్పందం ద్వారా రష్యాలో భారతీయ నిపుణులకు వేలాది ఉద్యోగావకాశాలు లభించడంతో పాటు కార్మికుల హక్కులకు చట్టబద్ధమైన రక్షణ లభించనుంది.వేగంగా అభివృద్ధి చెందుతున్న రష్యా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం కలిగిన నిపుణుల కొరత తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో నిర్మాణ, టెక్స్‌టైల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాల్లో ఖాళీలను భర్తీ చేయడానికి భారత మానవ వనరులను ఆశ్రయిస్తోంది. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే ఇప్పటికే రష్యాలో పనిచేస్తున్న భారతీయుల ప్రయోజనాలకు భద్రత లభిస్తుంది. ఈ ఏడాది చివరి నాటికి రష్యా కార్మిక మంత్రిత్వ శాఖ వర్కపర్మిట్లలో 70,000 మందికి పైగా భారతీయులు అధికారికంగా ఉద్యోగాల్లో చేరే అవకాశం ఉందని అంచనా.మాస్కో కేంద్రంగా పనిచేస్తున్న ఇండియన్ బిజినెస్ అలయన్స్ (ఐబీఏ) ఈ ఒప్పందాన్ని స్వాగతించింది. ఇది ఇరు దేశాల సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని ఐబీఏ అధ్యక్షుడు సమ్మీ మనోజ్ కొత్వాని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత నైపుణ్యం, చైతన్యం గల వర్క్‌ఫోర్స్ భారత్‌లో ఉంది.

# వాళ్లు డాక్టర్లు కాదు.. టెర్రరిస్టులు

సృష్టించేందుకు సిద్ధమైన ఉగ్రవాదులని సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు.ఈ వీడియోలో రాజా సింగ్ మాట్లాడుతూ.. "డాక్టర్ ముజమ్మిల్ షకీల్, డాక్టర్ ఆదిల్ అహ్మద్, డాక్టర్ షాహీన్, డాక్టర్ మొహియుద్దీన్ సయ్యద్, డాక్టర్ మొహమ్మద్ ఉమర్.. ఈ పేర్లు వింటే వీరంతా ఏదో వైద్య బృందం అని మీరు అనుకోవచ్చు. కానీ వీరు రోగుల ప్రాణాలను కాపాడే వైద్యులు కాదు. వీరంతా దురాశతో ఏర్పడిన, 72 మంది 'జన్నత్ మిషన్' సిబ్బంది. అంటే, వారందరూ ఉగ్రవాదులు" అని ఆరోపించారు.భారత్‌లో డిగ్రీలు సంపాదించి, లక్షల రూపాయలు ఖర్చు చేసి చదువుకున్నప్పటికీ, వారి మనసుల్లో మత విషం నిండిపోయిందని రాజా సింగ్ విమర్శించారు. "అంతిమంగా డాక్టర్ కాకుండా ఉగ్రవాదిగా మారదానికే అయితే, ఈ చదువుల నాటకం ఎందుకు? హిందువులను మోసం చేయడానికే ఇదంతా. ఈ దేశద్రోహులకు ఇళ్లు, రేషన్, ఆయుష్మాన్ కార్డుల వంటి లక్షల విలువైన సౌకర్యాలు కల్పించినా ప్రయోజనం లేదు" అని అన్నారు.వీరికి ఈ జిహాదీలు మదర్సాల్లో వారికి శిక్షణ ఇచ్చిన పనులనే చేస్తారని, వారి అసలు స్వరూపం అదేనని రాజా సింగ్ తన వీడియోలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

## జూబ్లీహిల్స్ లో 20 వేల నకిలీ ఓట్లు వేయించారు

ఎన్నికల కమిషన్‌తో రేవంత్ రెడ్డి కుమ్మక్కై జూబ్లీహిల్స్ బైపోల్ లో అరాచకం సృష్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోగస్ ఓటింగ్ జరిగే ప్రాంతాలపై ఉదాహరణలతో ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసి అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఈసీకి సూచించామని, షేక్ పేట్ డివిజన్‌లోని చాలా బూత్‌ల వద్ద అసలు బందోబస్తు పెట్టలేదన్నారు.బోగస్ ఓటర్లు వివరాలను లైవ్‌గా చెప్పినా కూడా పోలీసులు వారి ఆపలేదని, ఎగ్జిట్ పాయింట్ వద్ద బోగస్ ఓటర్లను యథేచ్ఛగా అనుమతించారని ఫైర్ అయ్యారు. బోగస్ ఓటర్ల వద్ద ఒరిజినల్ ఐడీలు కాకుండా, జిరాక్స్ కాపీలు ఉన్నాయని, ఈ ఓటర్ పేరుకు అసలైన ఓటరు పేరుకు తేడా ఉందన్నారు. పోలీసులు, అధికారులు అవేమీ అడగకుండానే ఓట్లు వేయించారని ఆర్ఎస్పీ మండిపడ్డారు.

## ఏపీలో 39 లక్షల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పూర్తి

అసంక్రమిత వ్యాధుల (ఎన్‌సీడీ) నియంత్రణ, నివారణ కార్యక్రమం 4.0లో భాగంగా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 39 లక్షల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు పూర్తి చేసినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాగున్న ఆరు నెలల్లో మిగిలిన వారందరికీ ఈ పరీక్షలు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన ఒక ప్రకటనలో వెల్లడించారు.మంత్రి అందించిన వివరాల ప్రకారం.. మహిళలకు నోటి, గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, పురుషులకు నోటి క్యాన్సర్ ప్రాథమిక పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు పరీక్షలు చేయించుకున్న వారిలో 9,963 మందికి బ్రెస్ట్ క్యాన్సర్, 22,861 మందికి సర్వైకల్ క్యాన్సర్, 26,639 మందికి నోటి క్యాన్సర్ అనుమానిత లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. వీరిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరోసారి పరీక్షించి, అవసరమైన వారిని జిల్లా బోధనాసుపత్రులకు పంపుతున్నారు. అక్కడ ఆంకాలజిస్టులు తుది నిర్ధారణ చేసి చికిత్స ప్రారంభిస్తారు.

# అది భక్తి కాదు... రాజకీయ నటన

సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు ఏర్పాటు చేయాలంటూ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై వైసీపీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా, ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి రోజా కూడా పవన్ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్ కల్యాణ్ ధర్మం గురించి మాట్లాడటం కేవలం రాజకీయ నటన అని, అందులో ఏమాత్రం చిత్తశుద్ధి లేదని ఆమె ఆరోపించారు."పవన్ కల్యాణ్ గారూ, మీరు పవిత్రత, ధర్మం గురించి మాట్లాడిన ప్రతిసారి మీ ద్వంద్వ వైఖరి స్పష్టంగా బయటపడుతుంది. మీ ఆందోళన కేవలం ఎంపిక చేసుకున్న అంశాలకే పరిమితమని తెలిసిపోతుంది. తిరుమలలో భక్తులు చనిపోయినప్పుడు గానీ, వ్యవస్థలో తీవ్రమైన లోపాలు బయటపడినప్పుడు గానీ మీ నోరు పెగలలేదు. కానీ, ఎప్పుడైతే చంద్రబాబుకు ఒక రక్షణ కవచం అవసరమవుతుందో, అప్పుడు హఠాత్తుగా మీరు ధర్మం గురించి ప్రవచనాలు మొదలుపెడతారు.ఇదే భక్తి అనరు, స్వప్రయోజన రాజకీయ నటన అంటారు. మీరు నిజాయతీ గురించి మాట్లాడుతారు, కానీ నిజాయతీ అంటే మనకు అసౌకర్యంగా ఉన్నప్పుడు కూడా నిజాన్ని నిర్భయంగా చెప్పగలగడం.

## ఎన్నికల నిబంధనల ఉల్లంఘన.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కేసు

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల పోలింగ్ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించి, పోలింగ్ కేంద్రం వద్ద హల్‌చల్ చేశారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం జరిగిన పోలింగ్ సమయంలో యూసుఫ్‌గూడలోని ఓ పోలింగ్ కేంద్రం వద్ద ఆయన గందరగోళం సృష్టించారని, ఈ ఘటనపై మధురానగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని అధికారులు తెలిపారు.పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం నిన్న పోలింగ్ జరుగుతుండగా కౌశిక్‌రెడ్డి తన అనుచరులతో కలిసి యూసుఫ్‌గూడలోని మహ్మద్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం లోనికి వెళ్లడానికి వీల్లేదని పోలీసులు అడ్డుకున్నప్పటికీ, ఆయన వినిపించుకోకుండా నిబ్బందిని నెట్టుకుంటూ లోపలికి వెళ్లారని వారు పేర్కొన్నారు.కౌశిక్‌రెడ్డి తీరు పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తతలను రెచ్చగొట్టే విధంగా ఉందని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో, ఆయనపై అక్రమంగా చొరబడటం (ట్రెస్పాస్), పబ్లిక్ న్యూసెన్స్ కింద కేసులు నమోదు చేసినట్టు మధురానగర్ పోలీసులు వివరించారు. నిన్న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినప్పటికీ, కొన్నిచోట్ల ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి.

## యుద్ధ ప్రాతిపదికన పనులు చేయాల్సిందే.. మంత్రి ఆదేశాలు

వెలిగొండ ప్రాజెక్టు పనులను మంత్రి నిమ్మల రామానాయుడు పరిశీలించారు. వారం రోజుల వ్యవధిలోనే రెండోసారి ప్రాజెక్టును మంత్రి పరిశీలించారు. మొంథా తుఫాను కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు, జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను ఇరిగేషన్ నిపుణుల బృందంతో పరిశీలించారు. ఐబీవీ ఫీడర్ కెనాల్ గండి పూడిక పనులు, టన్నెల్‌లో డీవాటరింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.యుద్ధ ప్రాతిపదికన టన్నెల్ డీవాటరింగ్ పనులు పూర్తి చేయమని ఆదేశించినా పూర్తి కాకపోవడం పై అధికారులు, ఏజెన్సీపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి చేయాలనే లక్ష్యం ప్రభుత్వానికి ఉంటే సరిపోదని.. ఏజెన్సీలకు, అధికారులకు కూడా ఉండాలన్నారు. 2026 కల్లా వెలిగొండ పూర్తి చెయ్యాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా పనులు చేయడంపై నిర్లక్ష్యం వహిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.లక్ష్యం మేరకు వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా చంద్రబాబు ఆదేశాలతో నిరంతర పర్యవేక్షణ చేస్తానని మంత్రి చెప్పారు. వెంటనే టన్నెల్‌లో లైనింగ్, బెంచింగ్ పనులు ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులు, ఏజెన్సీకి మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజలు మాకు కూడా పదేళ్లు పాలించే అవకాశం ఇస్తారు

మాకు కూడా పదేళ్లు అధికారమిస్తారు. ఈ పదేళ్లలో 100 ఏళ్లకు అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను రచించి ముందుకు తీసుకెళ్తాం. 2004–14 వరకు జరిగి ఆ తర్వాత ఆగిపోయిన అభివృద్ధిని 2024–34 మధ్య కొనసాగిస్తాం. ఇప్పటికే రెండేళ్లయింది. ఇంకో ఎనిమిదేళ్లలో అన్నీ పూర్తి చేస్తాం'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఓ హోటల్‌లో నిర్వహించిన 'మీట్ ద ప్రెస్'కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. రెండేళ్లలో తమ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. విపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టారు. తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్–2047ను వచ్చే నెలలో ఆవిష్కరిస్తామన్నారు. ఆ తర్వాత విలేకరుల ప్రశ్నలకు సీఎం బదులిచ్చారు. ముఖ్యాంశాలు ఆయన మాటల్లోనే... కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలకు బాధ్యులెవరో నిగ్గుతేల్చేందుకు ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తే బీఆర్ఎస్ నేతలు మాపై ఆరోపణలు చేశారు. అందుకే దీనిపై అసెంబ్లీలో చర్చించి ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకు ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాం. కేసును సీబీఐకి అప్పగిస్తే 48 గంటల్లోనే నిందితులను జైల్లో పెడతామని కిషన్‌రెడ్డి అన్నారు. కానీ ఇప్పటికీ 3 నెలలైనా విచారణ ఇంకా మొదలుకాలేదు. సీబీఐ కాళ్లకు బంధం వేస్తున్నదెవరో మీరే (మీడియా) తేల్చాలి.

కాలేజీల బంద్‌తో ఫీజు'సమస్య పరిష్కారం కాదు...

నేను ఇవ్వాల్సింది ప్రతి విద్యార్థికి రూ. 35 వేలే. కానీ కాలేజీలు రూ. లక్షల్లో డొనేషన్లు వసూలు చేస్తున్నాయి. యాజమాన్యాల కోరికలు తీర్చడానికే పగతో కళాశాలలు బంద్ చేస్తామంటున్నారు. బంద్ చేస్తే పిల్లలు నష్టపోయే విద్యాసంవత్సరాన్ని ఎవరు తెచ్చిస్తారు? బంద్ బందూకులు వల్ల సమస్య పరిష్కారం కాదు. రూల్ బుక్ ప్రకారం ఏం చేస్తున్నారో చూద్దాం. మీడియా, విజిలెన్స్, కళాశాలల యాజమాన్యాలతో నిజనిర్ధారణ చేద్దాం. 100 శాతం కరెక్టుగా ఉందని ఈ కమిటీ నిర్ధారిస్తే ఆ కళాశాల కోసం ఈ తాకట్టు పెట్టయినా ఆ రోజే 100 శాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తా.

బీఆర్ఎస్‌ను గెలిపించాలని కేసీఆర్ కోరలేదేం?

బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించి ప్రజల మద్దతు అడిగితే బాగుండేది. కానీ ఆ పార్టీ నాయకుడే శాసనసభకు రాడు. టీఆర్ఎస్ పుట్టుక నుంచి మరణశయ్యపైకి చేరుకొనే సమయంలో ఆ పార్టీకి ఎప్పుడైనా సున్నా సీట్లు వచ్చాయా? కేసీఆర్ బతికి ఉన్నప్పుడే, కేటీఆర్ నాయకత్వంలో గుండుసున్నా వచ్చాక ఎవరి కోసం ఈ బుకాయింపులు? వాళ్ల పనైపోయింది. బీఆర్ఎస్ కాలగర్భంలో కలవబోతోంది. ఆ బాధతోనే కేసీఆర్ బయటకు రావట్లేదు. ఇప్పటివరకు ఆయన బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరలేదు. ఇది దేనికి సంకేతం? కేసీఆర్‌ను సానుభూతితో చూడాల్సిన పరిస్థితిలో వచ్చాయి తప్ప ప్రత్యర్థిగా చూడాల్సిన పరిస్థితిలేదు. ఫార్ములా–ఈ రేసులో అవకతవకలపై నమోదైన కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేసేందుకు అనుమతి కోరుతూ 3 నెలల క్రితమే గవర్నర్‌కు లేఖ రాసినా ఇప్పటివరకు అనుమతి ఇవ్వలేదు.

నేను కాంగ్రెస్ కార్యకర్తను..

నాది కాంగ్రెస్ మనస్తత్వం. పార్టీ ఎక్కడ ఎన్నికల్లో పోటీ చేస్తున్నా నేను ఇంట్లో కూర్చోను. నా మనసు ఒప్పుకోదు. హుజూరాబాద్, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, మునుగోడు ఎన్నికల్లోనూ ఇలాగే తిరిగా. నేను కాంగ్రెస్ కార్యకర్తను.. ఆ తర్వాత ఎమ్మెల్యేను.. ఆ తర్వాతే ముఖ్యమంత్రిని. సెక్యూరిటీ వాళ్లు అనుమతిస్తే గడపగడపకూ ప్రచారం చేసేవాడిని.

పంచాయతీ ఎన్నికలపై...

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసమే పంచాయతీ ఎన్నికలు కొంత ఆలస్యమయ్యాయి. ఆ మేరకు రిజర్వేషన్లు కల్పించి త్వరలోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తాం. మాకు అధికంగా సమస్యలున్నాయి కానీ మా ఆలోచనలు, ప్రణాళికల్లో లోపం లేదు.

కేంద్ర సాయానికి కిషన్‌రెడ్డి అడ్డంకి..

కేంద్రంతో విభేదాలు, తగాదాలు మేం పెట్టుకోదల్చుకోలేదు. గతంలో పోలిస్తే కేంద్రం నుంచి వచ్చే నిధులు పెరిగాయి. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెచ్చామో ప్రజలకు వివరిస్తా. బీజేపీలోనూ కిషన్‌రెడ్డితో తప్ప మిగిలిన వారితో ఇబ్బంది లేదు. హైదరాబాద్ సమస్యల పరిష్కారంలో కేంద్ర సాయానికి కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారు. కేటీఆర్, కిషన్‌రెడ్డి ఇద్దరూ బ్యాడ్ బ్రదర్స్, బ్యాడ్ మైండ్‌సెట్‌లో ఉన్నారు.

వైఎస్, కేసీఆర్ పాలనను ప్రజలు పోల్చి చూడాలి..

ఎవరిది అగ్రికల్చర్.. ఎవరిది డ్రగ్స్ కల్చర్ ప్రజలే నిర్ణయించుకోవాలి. కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ గెలిస్తే అక్కడి సమస్యలను పరిష్కరించగలిగాం. ఈ నియోజకవర్గంలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తాం. ఈ నిబద్ధత మీద తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరుతున్నా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఆధ్వర్యంలో 2004%–%09 మధ్య, ఆ తర్వాత 2009%–%14 మధ్య రెండుసార్లు ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంతో 2014%–%23 మధ్య కేసీఆర్ ఆధ్వర్యంలో రెండుసార్లు ఏర్పాటైన ప్రభుత్వాన్ని ప్రజలు పోల్చి చూడాలి. నాడు కాంగ్రెస్ రూ. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్, రూ. 69 వేల కోట్ల అప్పుతో రాష్ట్రాన్ని అప్పగిస్తే ఆ తర్వాత పదేళ్లు పాలించిన కేసీఆర్ మాకు రూ. 8.11 లక్షల కోట్ల అప్పుతో అప్పగించారు. రెండు పార్టీల పాలనను పోల్చుకొని ప్రజలు ఓటేయాలని అడుగుతున్నా.

మైనారిటీలంతా మావైపే...

మైనారిటీల మద్దతుతోనే మేం అధికారంలోకి వచ్చాం. ఇప్పుడు జూబ్లీహిల్స్‌లోనూ ముస్లింలు సహా మైనారిటీలంతా మా వైపే ఉంటారు'అని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. సీనియర్ జర్నలిస్ట్ రవికాంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా వ్యవహరించగా, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీరాం విజయ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేశ్ వరికుప్పల తదితరులు పాల్గొన్నారు.

'జూబ్లీహిల్స్'లో గెలుపు కాంగ్రెస్‌దే..

ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. బీఆర్ఎస్ ఓడిపోతుంది. కిషన్‌రెడ్డికి చెబుతున్నా... మీకు డిపాజిట్ రాదు. మీ దోస్తు ఈ ఎన్నికల్లో ఓడిపోతాడు. మీరు ఎన్ని గూడుపుఠాణీలు చేసినా 14న సాయంత్రం ఇదే ఫలితం వస్తుంది. పదేళ్లు అధికారం చెలాయించిన వాళ్లు,పన్నెండో సంవత్సరం అధికారంలో కొనసాగుతున్న వారు ఇద్దరూ ఏకమై మాపై ముప్పేట దాడి చేస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీ ఒకవేళ గెలిస్తే దేశంలోనే కాదు.. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లోనూ ఆ పార్టీ గెలిచినట్లే.

# నాయుడుపేటలో దేశంలోనే అతి పెద్ద పీసీబీ తయారీ యూనిట్ వస్తోంది

ఏపీ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఆర్థికాభివృద్ధి లక్ష్యాలను మరింత ఉన్నత స్థాయిలో ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు నారా లోకేష్ అన్నారు. "ముందుగా సీజీఐ, వీజీటీకి ఈ అద్భుతమైన కార్యక్రమం నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. అలాగే భారత 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా ఉన్నత విద్యను పునర్నిర్మించుకోవాలని చెబుతున్నారు. కానీ మనం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకోవాలని లోకేష్ అన్నారు."ప్రధాని నరేంద్ర మోదీ భారతదేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే దృష్టి, మనం ఇక్కడి నుంచి చేసే సంస్కరణలు, సహకారం, మార్పులపై ఆధారపడి ఉంటుందని, మానవ, మేథో మూలధనాన్ని సద్వినియోగం చేయకుండా ఆర్థిక వృద్ధి సాధ్యం కాదని మంత్రి నారా లోకేష్ చెప్పుకొచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధికి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు, 38 పరిశ్రమలకు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కనిగిరిలోని పెదఇర్లపాడులో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ పార్కులో పాటు మిగిలిన వాటిని వర్చువల్‌గా ప్రారంభించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పన లక్ష్యానికి నేడు ముందడుగు పడింది. రాష్ట్రవ్యాప్తంగా 50 ఎంఎస్ఎంఈ పార్కులకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరిగాయి. 38 మెగా పరిశ్రమల్నీ సీఎం గారు ప్రారంభించారు. ఒక్క ఎంఎస్ఎంఈల ద్వారానే 5 లక్షల మంది యువతకు నేరుగా ఉద్యోగాలు లభిస్తాయి. ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్న ముఖ్యమంత్రి గారి సంకల్పం ఈ ఎంఎస్ఎంఈల ద్వారా నెరవేరబోతోంది. పరిశ్రమల ఏర్పాటుతో అన్ని ప్రాంతాలూ సమానంగా అభివృద్ధి చెందాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. గత పాలకుల వైఖరితో పరిశ్రమలు రాష్ట్రం నుంచి పారిపోతే మేం అధికారంలోకి వచ్చాక ఏపీకి క్యూ కట్టేలా చేశాం" అంటూ "పెట్టుబడులతో ముందుకు వస్తున్నాయి" అంటూ మంత్రి నారా లోకేశ్ ట్వీట్ చేశారు.ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి తరలివస్తోంది. దేశంలోనే అతిపెద్ద మల్టీ-లేయర్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ (పీసీబీ) తయారీ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు ప్రముఖ ఎలక్ట్రానిక్స్ సంస్థ సిర్మా ఎస్‌జీఎస్ టెక్నాలజీస్ ముందుకొచ్చింది. తిరుపతి జిల్లా నాయుడుపేట సమీపంలో రూ.1,595 కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్‌ను నెలకొల్పనున్నట్లు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ పరిశ్రమ ద్వారా 2,170 మంది యువతకు ఉన్నత నైపుణ్యం కలిగిన ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు.ఈ పెట్టుబడి కేవలం ఒక పరిశ్రమ ఏర్పాటు మాత్రమే కాదని, రాష్ట్ర ప్రజల సామర్థ్యంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని ఆచరణలో చూపిస్తున్నామని తెలిపారు. పరిశ్రమలు వేగంగా కార్యకలాపాలు ప్రారంభించేందుకు వీలుగా భూమి, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలను ముందే సిద్ధం చేసి, తక్షణమే అందించే పరిస్థితులను అందిస్తున్నామని వివరించారు.ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ఏపీని ప్రత్యేకంగా నిలుపుతోందని తెలిపారు. ఈ విషయాన్ని సిర్మా ఎస్‌జీఎస్ మేనేజింగ్ డైరెక్టర్ జేఎస్ గుజ్రాల్ మాటలు బలపరుస్తున్నాయని చెప్పారు. "మాకు వేగం అవసరం, అందుకే ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్నాం" అని గుజ్రాల్ అన్నట్లు లోకేశ్ ఉటంకించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యత, ఓడరేవులకు సమీపంలో ఉండటం వంటి అనుకూలతల వల్ల అత్యాధునిక తయారీ రంగ సంస్థలకు ఏపీ మొదటి ఎంపికగా మారిందని అభిప్రాయపడ్డారు.భారత్ ఏటా సుమారు 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటోందని, ఈ కొత్త ప్లాంట్ ఏర్పాటుతో ఆ దిగుమతుల భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడి రాష్ట్రంలో బలమైన ఎలక్ట్రానిక్స్ తయారీ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తుందని, ఇది రాష్ట్రానికి, ప్రజలకు గర్వకారణమైన మైలురాయి అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.ఎక్కడివక్కడే ఉన్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. రెండు ప్రభుత్వాల హయాంలోనూ ప్రజల కష్టాలు తీరలేదని, ఇదేనా బంగారు తెలంగాణ అని ఆమె ప్రశ్నించారు. బుధవారం నల్గొండలో పర్యటించిన ఆమె, జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.నల్గొండ జిల్లాకు గత 12 ఏళ్లుగా కృష్ణా జలాలు పూర్తి స్థాయిలో అందాయా లేదో ఆలోచించుకోవాలని కవిత అన్నారు. సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిపోతే కాంట్రాక్టర్‌ను ఒక్క మాట కూడా అనలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. ప్రాజెక్టుల వద్దకు తాము వెళ్తే నిర్మాణాలు కన్పిస్తే పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నల్లొండ ప్రభుత్వ ఆస్పత్రిలో మెటర్నిటీ వార్డులో కనీస వసతులు లేవని, ఐసీయూలో ఒకే బెడ్డుపై ఇద్దరు రోగులను ఉంచి చికిత్స అందిస్తున్నారని తెలిపారు.

# తిరుపతి, సింహాచలంలో భక్తులు చనిపోయినప్పుడు పవన్ ఎక్కడ ఉన్నారు

పవన్ కల్యాణ్ సనాతన ధర్మం గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, ఆయన పూర్తిగా చంద్రబాబు చేతిలో రాజకీయ కీలుబొమ్మగా మారారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేవలం చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్ట్‌ను అనుసరిస్తూ, ఆయన రాజకీయ ప్రయోజనాల కోసమే పవన్ పనిచేస్తున్నారని అంబటి ధ్వజమెత్తారు."ఓ మై గాడ్... నిజంగా నాకు ఆశ్చర్యం వేస్తోంది. సనాతన ధర్మ యోధుడినని చెప్పుకునే పవన్ కల్యాణ్ గారు ఎట్టకేలకు తన సుదీర్ఘ నిద్ర నుంచి బయటకు వచ్చారు. కానీ ఆయన వచ్చింది న్యాయం కోసమో, ధర్మం కోసమో కాదు. కేవలం చంద్రబాబు తన రాజకీయ ప్రయోజనాల కోసం వాయించే ప్రచార డప్పుకు అనుగుణంగా డ్యాన్స్ చేయడానికి మాత్రమే! ఇది చూస్తుంటే నాకు నవ్వొస్తోంది.నేను సూటిగా అడుగుతున్నా. తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు చనిపోయినప్పుడు ఈ ధర్మ పరిరక్షకుడు ఎక్కడికి వెళ్లారు? సింహాచలంలో ఏడుగురు ప్రాణాలు కోల్పోయినప్పుడు ఈయన దైవాగ్రహం ఏమైంది? కాశీబుగ్గలో తొమ్మిది మంది అమాయకులు మరణించినప్పుడు ఈ మహాయోధుడు ఎందుకు కనిపించలేదు ఒక్కటంటే ఒక్క సంఘటన జరిగిన చోటుకు ఆయన వెళ్లలేదు. ఒక్క మాట మాట్లాడలేదు. కనీసం ప్రగాఢ సానుభూతి కూడా ప్రకటించలేదు. ఒక ప్రజా నాయకుడి నుంచి కనీసం ఆశించే మానవత్వం కూడా చూపించకుండా, బాధిత కుటుంబాలను కలవకుండా ఏం సాధించారు?ఇక అసలు విషయానికి వద్దాం. విశాఖపట్నంలో టీడీపీ నేత సుబ్రహ్మణ్య గుప్తాకు చెందిన కోల్డ్ స్టోరేజీలో 1,89,000 కిలోల గోమాంసం పట్టుబడినప్పుడు, సనాతన ధర్మాన్ని కాపాడతానని చెప్పే పవన్ కల్యాణ్ గారు మళ్లీ మాయమైపోయారు. ఆ ఘటనపై ఆయనలో ఎలాంటి ఆగ్రహం లేదు, కనీసం ఖండన లేదు. కేవలం నిశ్శబ్దం, కపటత్వం మాత్రమే కనిపించాయి.కానీ ఈ రోజు, సరిగ్గా నవంబర్ 12న వర్షం కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ తలపెట్టిన ర్యాలీకు ముందు, పవన్ గారు అకస్మాత్తుగా మేల్కొన్నారు. వెంటనే 'ఎక్స్' లోకి వచ్చి చంద్రబాబు అందించిన పాత ధర్మ పద్యం లాంటి స్క్రిప్ట్‌ను వల్లించడం మొదలుపెట్టారు.పవన్ గారూ, దీన్ని ధర్మం అనరు. ఇది నిస్సిగ్గుగా చంద్రబాబు చేతిలో కీలుబొమ్మలా మారి చేస్తున్న రాజకీయ నాటకం. ఇది మీ నిబద్ధత, మీ సిద్ధాంతాలను మీరే అపహాస్యం చేసుకోవడం కాదా? జనం అన్నీ గమనిస్తున్నారన్న విషయం మీకు గుర్తుందా?" అంటూ అంబటి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# తిరుపతి లడ్డూ కేవలం స్వీట్ కాదు... హిందువుల విశ్వాసాలతో ఆడుకోవద్దు

ఆయన అన్నారు. మన సనాతన ధర్మం అత్యంత ప్రాచీనమైనది, నాగరికతతో ఆ ధర్మం పెట్టిపెరుగుతున్నది, ఇలాంటి సమయంలో సనాతన ధర్మ పరిరక్షణ బోర్డును ఏర్పాటు చేయాలని ఆయన అభిప్రాయపడ్డారు. తన ఎక్స్ అకౌంట్‌లో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ ఓ పోస్టు చేశారు. ఆ పోస్టులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ సమాజం కోసం ఆ బోర్డు ఉండాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కేవలం యాత్రా స్థలం మాత్రమే కాదు అని, అది పవిత్ర ఆధ్యాత్మిక యాత్రకు కేంద్రమని, తిరుపతి లడ్డూ అనేది కేవలం స్వీటు మాత్రమే కాదు అని, అదొక భావోద్వేగం అన్నారు. మన స్నేహితులు, కుటుంబీకులు, దగ్గరవారికి ఆ లడ్డూను ఎంతో ప్రేమతో పంపిపెడతామని పవన్ కల్యాణ్ అన్నారు. ఇది మనలో ఉన్న సామూహిక నమ్మకానికి, విశ్వాసానికి చాటుతుందన్నారు. ప్రతి ఏడాది సగటున 2. 5 కోట్ల మంది భక్తులు తిరుమలను దర్శించుకుంటారని, సనాతన విధానాలు అవలంబిస్తున్న వారి మనోభావాలను దెబ్బతీయాలని చూసినా, లేక హేళన చేసినా, అది కేవలం బాధను మాత్రమే కలిగించదు అని, లక్షలాది మంది భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసినట్లు అవుతుందని పవన్ కల్యాణ్ అన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన ఎక్స్‌లో తిరుపతి లడ్డూపై ఓ పత్రిక రాసిన కథనాన్ని రీపోస్టు చేశారు. టీటీడీ లడ్డూ తయారీ కోసం ఉత్తరాఖండ్‌కు చెందిన డెయిరీ సంస్థ నెయ్యి సరఫరాలో అక్రమాలకు పాల్పడినట్లు ఆ కథనం పేర్కొన్నది. ఒక్క పాలచుక్కను కూడా సేకరించని ఆ సంస్థ ఎలా 68 లక్షల కేజీ నెయ్యిని సరఫరా చేసిందని కథనంలో ప్రశ్నించారు. 2019 నుంచి 2024 వరకు ఆ డెయిరీ సంస్థ సుమారు 250 కోట్ల ఖరీదైన నెయ్యిని టీటీడీకి సరఫరా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.సనాతన ధర్మాన్ని, హిందువుల మనోభావాలను పరిరక్షించేందుకు 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రపంచవ్యాప్త హిందూ సమాజానికి కేవలం పుణ్యక్షేత్రం మాత్రమే కాదని, అదొక పవిత్రమైన ఆధ్యాత్మిక గమ్యస్థానం అని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, "తిరుపతి లడ్డూ కేవలం ఒక స్వీట్ కాదు, అది మనందరి ఉమ్మడి భావోద్వేగం. స్నేహితులు, కుటుంబ సభ్యులు, చివరికి అపరిచితులతో కూడా మనం ఆ ప్రసాదాన్ని పంచుకుంటాం. ఎందుకంటే, అది మన సామూహిక విశ్వాసానికి, ప్రగాఢ భక్తికి ప్రతీక" అని వివరించారు. ఏటా సగటున 2.5 కోట్ల మంది భక్తులు తిరుమలను సందర్శిస్తారని గుర్తుచేశారు."సనాతన మనోభావాలను, ఆచారాలను ఎగతాళి చేసినప్పుడు లేదా కించపరిచినప్పుడు అది కేవలం బాధ కలిగించదు. అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. లోతైన గాయాన్ని చేస్తుంది. మా విశ్వాసానికి రక్షణ, గౌరవం ఇవ్వడంలో రాజీ పడకూడదు" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.మన సనాతన ధర్మం అత్యంత పురాతనమైన, నిరంతరం అభివృద్ధి చెందుతున్న నాగరికత అని పేర్కొన్న పవన్, భాగస్వాములందరి ఏకాభిప్రాయంతో 'సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు'ను స్థాపించడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు.ఆకస్మికముగా, నటుడు ప్రకాశ్ రాజ్ సోషల్ మీడియాలో తిరుపతి లడ్డూ అంశంపై తనదైన శైలిలో స్పందించారు. పూర్తి సామర్థ్యం కలిగిన వారు" అని ఏడు సంవత్సరాల తర్వాత కాశ్మీర్ పర్యటించిన సందర్భంగా గురుదేవ్ అన్నారు.ఏడు సంవత్సరాల తర్వాత, ప్రపంచ మానవతావాది మరియు ఆధ్యాత్మిక గురువు గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ గారు కాశ్మీరుకు విచ్చేశారు.

# మాదక ద్రవ్య రహిత సమాజమే ధ్యేయంగా కృషి

కేంద్రీకృతమైన వారు, పూర్తి సామర్థ్యం కలిగిన వారు" అని ఏడు సంవత్సరాల తర్వాత కాశ్మీర్ పర్యటించిన సందర్భంగా గురుదేవ్ అన్నారు. ఏడు సంవత్సరాల తర్వాత, ప్రపంచ మానవతావాది మరియు ఆధ్యాత్మిక గురువు గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ గారు కాశ్మీరుకు విచ్చేశారు. శాంతి, మత సామరస్యం, ఒత్తిడి లేని, హింస లేని మరియు మాదకద్రవ్య రహిత కాశ్మీర్ కు సందేశాన్నిచ్చారు. వేలాది మంది ఈ చారిత్రాత్మక సందర్శన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూశారు. గురుదేవ్‌ను జమ్మూ %c% కాశ్మీర్ ప్రభుత్వ ఆరవ ప్రధాన కార్యదర్శి శ్రీ అటల్ దుల్లూ స్వాగతించారు.కాశ్మీర్ యువత ఎదుర్కొంటున్న అత్యవసర సవాళ్లలో ఒకటిగా మాదకద్రవ్యాల దుర్వినియోగం ఉద్భవిస్తున్న తరుణంలో, ఐక్య స్టేడియంలో ఆశాజనక మరియు సంకల్పంతో కూడుకొన్న శక్తివంతమైన ప్రతి-ప్రవాహం రూపుదిద్దుకుంది. 50 కళాశాలలు మరియు నాలుగు విశ్వవిద్యాలయాల నుండి 20,000 మందికి పైగా విద్యార్థులు గురుదేవ్ సమక్షంలో ఎద్యూ యూత్ సమావేశానికి సమావేశమయ్యారు. జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖ నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల రహిత కాశ్మీర్‌ను సృష్టిస్తామని ప్రతిజ్ఞ చేశారు.విద్యార్థులు, సిబ్బంది మరియు ప్రముఖ విద్యావేత్తలను ఉద్దేశించి గురుదేవ్ ఇలా అన్నారు, "కాశ్మీర్ మాదకద్రవ్యాల నుండి విముక్తి పొందేలా మనం చూద్దాం. హింస లేని సమాజం, వ్యాధి లేని శరీరం, గందరగోళం లేని మనస్సు, నిరోధం లేని తెలివితేటలు మరియు దుఃఖం లేని ఆత్మ నా కల. ఇది ప్రతి ఒక్కరి జన్మహక్కు ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వును, మీ నుండి ఎవరూ తీసివేయలేని చిరునవ్వును నేను చూడాలనుకుంటున్నాను. ఇది విద్య యొక్క సంకేతం "మాదకద్రవ్యాల సమస్యకు శక్తివంతమైన పరిష్కారాన్ని వెల్లడిస్తూ గురుదేవ్ అన్నారు, "దీనికి రహస్యం శ్వాసలో ఉంది. శ్వాసలోని శక్తిని ఉపయోగించడం ద్వారా, ధ్యానం మరియు కొన్ని వ్యాయామాల ద్వారా, మాదకద్రవ్య వ్యసనం నుంచి సులభంగా బయటపడవచ్చు."కాశ్మీర్‌ను ప్రాచీన జ్ఞాన భూమిగా పేర్కొంటూ, గురుదేవ్ ఆధునిక జ్ఞానం కంటే లౌకిక శాస్త్రం మరియు కాశ్మీర్ శైవ మతంలోని పురాతన గ్రంథం స్పందకారికా మధ్య ఒక ఆకర్షణీయమైన సమాంతరాన్ని గీశారు."ధ్యానం కాశ్మీర్‌కు పరాయిది కాదు" అని ఆయన అన్నారు. "ఇది కాశ్మీర్ వారసత్వం. ఈ నేల ప్రపంచానికి ధ్యానాన్ని ఇచ్చింది మరియు ఏ మత విశ్వాసంతో సంబంధం లేదు.

అఖండ భూమి
గురువారం 13 - 11 - 2025

## మంత్రి నిమ్మల రామానాయుడును కలిసిన నలగాటి.శివ



**పెద్దదోర్నాల నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు నాయుడు వెలుగొండ ప్రాజెక్టు పర్యటనలో భాగంగా పెద్దదోర్నాల లోని అతిథి గృహానికి రాగా పంచాయతీ కార్యదర్శి నలగాటి శివకోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రాజెక్టు పూర్తయితే పశ్చిమ ప్రాంత ప్రజలకు సాగు, త్రాగునీటి కష్టాలు తీరతాయని తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగవంతం కావడంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు.

## పేదల డబ్బుని దోచుకోవడం కోసం ప్రైవేటుకరణ

చంద్రబాబు నాయుడు లోకేష్ ఇద్దరు ఈ రాష్ట్రాన్ని ప్రైవేటు సంస్థలకు అమ్ముకుంటున్నారు

వైయస్ జగన్మోహన్ రెడ్డి సృష్టించిన సంపదను కూటమి ప్రభుత్వం అమ్ముకుంటుంది

పథకాలు ఇవ్వకుండా ఇండస్ట్రీ పార్కు పేరుతో మాసాలు







**యర్రగొండపాలెం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం నియోజకవర్గం కేంద్రంలో బుధవారం రోజు శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజా ఉద్యమం" కార్యక్రమంలో కదం తొక్కిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సైన్యం ప్రైవేటు కరణ పై నిరసన ర్యాలీ చేపట్టారు. యర్రగొండపాలెం పట్టణం నందు మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కార్యాలయంలో నుండి మండల కార్యాలయం వరకు భారీ జన సందోహంతో ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్య వైద్యంపై ప్రైవేటీకరణ చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. అన్ని ప్రైవేట్ కరణ చేస్తే ప్రభుత్వం ఎందుకు ఇంకా ప్రజల సొమ్మును దోచిపెట్టుకుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఐదు మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.

## యర్రవరంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ

సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ





**ఏలేశ్వరం, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను నిరసిస్తూ సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణలో భాగంగా సంతకాల సేకరణ చేపట్టారు.మాజీ ముఖ్యమంత్రి,వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో, నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు పిలుపు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేక నిరసనలో భాగంగా కోటి సంతకాల సేకరణ చేపడుతున్నామని సర్పంచ్ బీశెట్టి అప్పలరాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గుల్లంపూడి గంగాధర్,బుద్ద నానాజీ,నీరుకొండ అర్జునరావు,బర్రె బాబురావు,బీశెట్టి ప్రసాద్,బర్రె బాలాజీ,వేదుళ్ల నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## నరసన్న పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** నరసన్నపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేయాలనీ,వెంట వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుండి కొనుగోలు చేసిన అనంతరం ఎప్పటికప్పుడు లారీలలో లోడ్ చేయించి మిల్లులకు తరలించాలని, ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు..తేమశాతం చెక్ చేయాలనీ, ప్రతిరోజూ సంబంధిత అధికారులు మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ - గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలు చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడం తో పాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయలు చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు.. కలెక్టర్ వెంట సివిల్ సప్లై వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం వైట్ కోట్ సెరిమనీ కడవేరిక్ ఓల్డ్ ఓల్ కార్యక్రమం..!





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం 100 మంది విద్యార్థుల కోసం "వైట్ కోట్ సెరిమనీ" "కడవెరిక్ ఓత్" కార్యక్రమాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి నూతన విద్యార్థులకు వైట్ కోట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వైద్య వృత్తిలో నైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల క్యాంపస్ ను సందర్శించి, నిర్మాణ పనులను బుధవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్. పరిశీలించారు.





**నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కేంద్రం లోని దేవునిపల్లి లో నూతనంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల క్యాంపస్‌ను జిల్లా కలెక్టర్ సందర్శించి,నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించి, సంబంధిత శాఖాధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా నిర్మాణం లో ఉన్న మెడికల్ కాలేజీ మొత్తం కలియ తిరుగుతూ ప్రధాన కళాశాల భవనం, బాలికల హాస్టల్, బాలుర హాస్టల్, డైనింగ్ హాల్ భవనాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పనుల పురోగతిపై, వైద్య కళాశాలకు కావలసిన మంచి నీటి వసతి గురించి మిషన్ భగీరథ , మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మార్చి లోగా నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్, మునిసిపల్ కమిషనర్, కామారెడ్డి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం... ముఖ్యమంత్రి చంద్రబాబు జీవితాశయం : ప్రత్తిపాటి

పట్టణంలోని 207 పేద కుటుంబాలకు గృహ మంజూరు పత్రాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చింది.

జనవరి నాటికి నియోజకవర్గంలో 1148 ఇళ్లను పేదలకు అందించబోతున్నాం

గత పాలకులు పేదల జీవితాశయంతో వ్యాపారం చేసి తమ ఖజానా నింపుకున్నారు : ప్రత్తిపాటి

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తైతే జిల్లాలో 11,200 పూర్తయ్యాయి : కలెక్టర్ కృతికా శుక్లా

కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి అర్హులైన పేదకుటుంబాలకు ఇంటి నిర్మాణ పత్రాలు అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.









**చిలకలూరిపేట నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అందరికీ ఇళ్లు అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని, పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ఆయన జీవితాశయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి పట్టణంలోని 207 పేద కుటుంబాలకు బుధవారం ఆయన ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలను అందించారు. ఒక కుటుంబంలో కలిసి కొత్తగానిర్మించిన ఇంట్లోకి గృహ ప్రవేశం చేసిన ప్రత్తిపాటి.. కలెక్టర్ తో కలిసి ఆ ఇంట్లో దీపం వెలిగించి, లబ్ధిదారుల్ని సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కలెక్టర్ కృతికా శుక్లా ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు.

**జనవరి నాటికి పేదలకు 1148 ఇళ్లు అందిస్తాం..**

పేదల సొంతింటి కలని కూటమిప్రభుత్వం కేవలం 17నెలల్లో నిజం చేసిందని, నేడు రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు జరగడం దేశమే గర్వించాల్సిన అంశమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. పట్టణంలోని 207 కుటుంబాలకు ఇంటి నిర్మాణ పత్రాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఇళ్లను సకాలంలో నిర్మించి నివాసముంటేనే ప్రభుత్వలక్ష్యం నెరవేరుతుందన్నారు. జనవరినాటికి నియోజకవర్గంలో మరో 1148 ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి పేదకుటుంబాలకు అందించాలనే బృహత్తర లక్ష్యంతో ఉన్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. సొంతస్థలంలో ఇళ్లు నిర్మించుకునేవారికి కూటమి ప్రభుత్వం రూ.2.50 లక్షల వరకు అందిస్తోందని, ఆసొమ్ము లబ్ధిదారులు తిరిగి చెల్లించే పనిలేదన్నారు. అలానే ఇంటినిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వమే అందిస్తోందని, ఉచిత ఇసుక విధానంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణరంగం కూడా బలోపేతమవుతుందన్నారు. స్థలం లేనివారికి ప్రభుత్వం త్వరలోనే ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని, పట్టణాల్లోని పేదలకు 2 సెంట్లు, గ్రామీణప్రాంతాల్లోని వారికి 3 సెంట్ల ఉచిత స్థలం అందిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. పేదల గృహసముదాయాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు కూటమిప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇళ్ల లబ్ధిదారులు తమకు కేటాయించిన నివాసాల్లో హాయిగా జీవించవచ్చని ప్రత్తిపాటి చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందడంతో పాటు.. సకాలంలో వారి సొంతింటి కలలు నిజమవుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

**తమ ఖజానా నింపుకున్న ఘనులు వైసీపీనేతలు**

పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి అంతులేని అవినీతికి పాల్పడ్డారని, వారి జీవితాశయంతో వ్యాపారం చేసి తమ ఖజానా నింపుకున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నివాసానికి పనికిరాని స్థలాల్ని పేదల జీవితాలతో ఆటలాడి, తమ జేబులు నింపుకున్న ఘనత వైసీపీనేతలకు దక్కుతుందన్నారు.

ఇళ్లనిర్మాణం పూర్తిచేస్తే మరలా ఇళ్లు తీసుకుంటారు: కలెక్టర్

ప్రభుత్వం తమకు కేటాయించిన ఇళ్లను లబ్ధిదారులు సకాలంలో వెంటనే నిర్మించుకోవాలని, నాణ్యమైన నిర్మాణ సామగ్రిని వినియోగించి ఇళ్లు నిర్మించుకుంటేనే ప్రభుత్వాలు అందించే ఆర్థికసాయం సకాలంలో అందుతుందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ప్రతి కుటుంబం తమకు మంజూరు చేసిన ఇళ్లను త్వరగా పూర్తిచేస్తేనే, మరలా అర్హులైన వారికి ప్రభుత్వాల నుంచి ఇతర కేటాయింపు జరుగుతుందన్నారు. నేడు పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి 3 లక్షల సామూహిక గృహప్రవేశాలు జరిపించారని, ఆ క్రమంలో పల్నాడు జిల్లాలో కూటమిప్రభుత్వం వచ్చాక 11,200 ఇళ్లనిర్మాణం పూర్తైందని, చిలకలూరిపేట నియోజకవర్గంలో 1418 పూర్తయినట్టు కలెక్టర్ వివరించారు. మొంథా తుపాన్ ప్రభావం నుంచి ప్రజల్ని కాపాడటంలో యంత్రాంగం, ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసిందని కలెక్టర్ తెలిపారు. గతంలో ఇక్కడ జాయింట్ కలెక్టర్ గా పనిచేశానని, అప్పటికీ, ఇప్పటికీ అభివృద్ధిలో జిల్లాలో, నియోజకవర్గంలో చాలా మంచి మార్పు వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫానీ, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, డి.ఈ అబ్దుల్ రహీమ్, హౌసింగ్ బోర్డు పిడి బందారు శివలింగం, ఏఈ విజయ్ కుమార్, , ఏఈ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల స్వంత ఇంటి కల సాకారం గోకవరం మండలంలో పీఎం ఆవాస్ యోజన 2.0 గృహప్రవేశాలు ఘనంగా

"ప్రజల కలల ఇల్లు ఇప్పుడు వాస్తవం అభివృద్ధి దిశగా పటిష్ట అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం"











**గోకవరం, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** తూర్పు గోదావరి జిల్లా గోకవరం మండల పరిధిలో పేదవారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ పీఎం ఆవాస్ యోజన 2.0 కింద గృహప్రవేశ కార్యక్రమాలు బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట శాసన సభ్యుడు జ్యోతుల నెహ్రూ పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. "ప్రభుత్వం ప్రజల కలను నిజం చేస్తోంది" ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, పేదవారి స్వంత ఇంటి కల సాకారం అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమిష్టిగా కృషి చేస్తున్నారు. పీఎం ఆవాస్ యోజన 2.0 ద్వారా పూర్తికాని ఇళ్లకు కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత అందిస్తున్నాయి," అని పేర్కొన్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో జల జీవన్ మిషన్ కింద రాష్ట్రానికి భారీ నిధులు వచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో కేంద్రం మంజూరు చేసిన రూ.21 వేల కోట్లలో రూ.16–18 వేల కోట్లు తిరిగి వెళ్లిపోయాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేస్తోంది," అని పేర్కొన్నారు. "జిల్లాలో 8,773 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు చేసుకున్నారు" కలెక్టర్ కీర్తి చేకూరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 8,773 మంది లబ్ధిదారులు తమ స్వంత ఇళ్లలోకి ప్రవేశించి కొత్త జీవితం ప్రారంభించారు. గ్రామీణ పేదలందరికీ ఇళ్లు అందించేందుకు సర్వే కొనసాగుతోంది," అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు మున్సిపాలిటీలలో 800 ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఒక్కో యూనిట్‌కు రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి," అని పేర్కొన్నారు. "పేదవారి ఇళ్ల కలను సాకారం చేయడం కూటమి ప్రభుత్వ సంకల్పం" ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సభకు అధ్యక్షత వహించిన జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వం సామాజిక న్యాయం, అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తోంది," అన్నారు. గత 17 నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల ఇళ్ల గృహప్రవేశాలు నిర్వహించడం ప్రభుత్వ సంకల్పబలానికి నిదర్శనం అని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా పేదల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. అన్న నందమూరి తారక రామారావు ఆశయాలే మాకు మార్గదర్శకం," అని నెహ్రూ అన్నారు. గోకవరం మండలంలో మొత్తం 168 ఇళ్ల గృహప్రవేశాలు జరిగాయి. అందులో 43 పి.ఎం.ఎ.వై.ఎన్.టి.ఆర్. 125 గ్రామీణ పథకాల కింద పూర్తిచేయడం సంతోషకరమని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఆనందం "జీవితంలో కల నెరవేరింది" కామరాజుపేటకు చెందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. గత 20 ఏళ్లుగా అద్దె ఇళ్లలో ఉన్నాం. ఇప్పుడు ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మా స్వంత ఇల్లు దక్కింది. ఇది మా జీవితంలో మరిచిపోలేని రోజు," అని పేర్కొన్నారు. కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా గృహప్రవేశానికి హాజరుకావడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన విద్య, నీటి సదుపాయాలు మెరుగుదల దిశగా పీఎం శ్రీ పథకం కింద సర్వ శిక్షా అభియాన్ నిధులతో రూ.76.26 లక్షల అంచనా వ్యయంతో జెడ్.పి.హెచ్.ఎస్ కామరాజుపేట పాఠశాలలో పలు మౌలిక సదుపాయాల పనులకు శంకుస్థాపన చేశారు. దీనిలో కెమిస్ట్రీ ల్యాబ్ (₹23.10 లక్షలు), కంప్యూటర్ ల్యాబ్ (₹18.50 లక్షలు), ఫిజిక్స్ ల్యాబ్ (₹23.10 లక్షలు), ప్లే ఫీల్డ్ (₹5 లక్షలు), ఫర్నిచర్ (₹1 లక్ష), సోలార్ ప్యానెల్స్ (₹5 లక్షలు), ఫైర్ ఎక్స్టింగ్విషర్స్ (₹0.50 లక్ష) వంటి పనులు ఉన్నాయి. అదే విధంగా జల జీవన్ మిషన్ కింద 60 వేల లీటర్ల సామర్థ్యంతో రూ.45 లక్షల వ్యయంతో పైప్‌లైన్ వ్యవస్థ (1 కి.మీ) పనులు ప్రారంభించారు. కొత్తపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రం ప్రారంభం గోకవరం మండలం కొత్తపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రం, ప్యాక్ సొసైటీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. బుజ్జి, ఎస్.ఎస్.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. సుభాషిణి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, డీసీవో ఎం.వి. వెంకటరమణ, సర్పంచ్ అడపా వెంకటరావు, ఎంపీటీసీ అడపా సుహాసిని, ఎంపీడీవో ఎం. భరత్ కుమార్, సొసైటీ అధ్యక్షుడు పీర్ల వెంకటేశ్వర్, ఎంపీడీవో ఎం. గోవింద్, తహసీల్దార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. "ప్రతి పేదవారి గృహ స్వప్నం నెరవేర్చడం – కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయం" గోకవరం మండలంలోని ఈ గృహప్రవేశాలు ప్రజల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపాయి. అభివృద్ధి పనులతో పాటు సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వం పట్ల ప్రజల్లో విశ్వాసం మరింత బలపడుతోంది.



## నరసన్న పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** నరసన్నపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేయాలనీ,వెంట వెంటనే లారీలలో లోడ్ చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా రైతుల నుండి కొనుగోలు చేసిన అనంతరం ఎప్పటికప్పుడు లారీలలో లోడ్ చేయించి మిల్లులకు తరలించాలని, ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారని అడిగి తెలుసుకున్నారు..తేమశాతం చెక్ చేయాలనీ, ప్రతిరోజూ సంబంధిత అధికారులు మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు టాబ్ ఎంట్రీ లు పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరను అందిస్తూ ఏ - గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు 2389 రూపాయలు, సాధారణ రకానికి 2369 రూపాయలు చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడం తో పాటు సన్న రకానికి అదనంగా 500 రూపాయలు చొప్పున బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు.. కలెక్టర్ వెంట సివిల్ సప్లై వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణపై చైతన్యం కలిగి ఉండాలి

- యువత గంజాయికి దూరం ఉండాలి
- జీవితంలో మంచి మార్గాన్ని ఎంచుకోవాలి
- గంజాయి స్మగ్లర్లు ఉంటే మాకు తెలియజేయండి
- గంజాయి మత్తులో ఎంజాయ్ చేయకండి
- వేదికపై ప్రసంగిస్తున్న భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు





**భద్రాచలం, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** భద్రాచలం పట్టణం డబల్ బెడ్ రూమ్ కాలనీలో పట్టణ సీఐ నాగరాజు సారధ్యంలో డ్రగ్స్ పై చైతన్యం అనే అంశంపై ఏర్పాటు చేసిన పోలీసు బృందాల కళా ప్రదర్శనలో మాట్లాడుతూ... భద్రాచలం పట్టణంలో ఎటువంటి గంజాయి రవాణా జరిగిన పోలీసు వారికి తెలియజేయాలని ఆయన కోరారు.యువత గంజాయి మత్తులో ఎంజాయ్ చేయొద్దని బ్రతుకుని నరకం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు.యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి గొప్పగా ఎదగాలని తల్లిదండ్రుల శ్రమను గుర్తించి చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్త వహించాలని వారి శ్రమకు తగ్గ ఫలాన్ని అందించాలని విద్యార్థి దశ గొప్పదని క్రమశిక్షణగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ప్రతి ఒక్కరూ గంజాయి మహమ్మారికి దూరంగా ఉండి తమ జీవితాలను బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు.గంజాయి ఎవరన్నా స్మగ్లింగ్ చేస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారిపైన కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. కళా ప్రదర్శనలో గంజాయి మత్తులో జీవితాలు ఎలా విచ్ఛిన్నం చేసుకున్నారు మనకు కళ్ళకు కట్టినట్లు పోలీస్ కళాబృందాలు వివరించాయని వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నానని అంతేకాకుండా ఈ కళావేదిక్కు సహకరించిన ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలియజేస్తున్నానని ఆయన వివరించారు.ఈ గంజాయి డ్రగ్స్ మహమ్మారుల చైతన్య కళా ప్రదర్శనలో పట్టణ పోలీస్ అధికారులు వివిధ కాలనీల మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్, గడ్డం సుధాకర్ రావు ఎమ్మార్పీఎస్ మాజీ సీనియర్ నాయకులు అలవాల రాజా, మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తుపానుతో తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులకు న్యాయం చేయండి : ప్రత్తిపాటి

ప్రభుత్వాలు నిర్దేశించిన మద్దతు ధర సక్రమంగా రైతులకు అందించండి

రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకూ నష్టం జరగకూడదన్న ముఖ్యమంత్రి ఆదేశాలను దృష్టిలో పెట్టుకొని సీసీఐ యంత్రాంగం పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలిశా

నల్లబర్లీ పొగాకు పూర్తిగా కొంటాం.. దేశంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పొగాకు కొనుగోళ్లు చేపట్టి, ఇప్పటివరకు రైతులకు రూ.270 కోట్లు చెల్లించారు : మంత్రి గొట్టిపాటి

కలెక్టర్ కృతికా శుక్లా, మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి నాదెండ్ల మండలం గణపవరంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి










**చిలకలూరిపేట నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ప్రతి పత్తి రైతుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) న్యాయం చేయాలని, పల్నాడు జిల్లాలో ఈ ఏడాది రైతాంగం 2.53 లక్షల ఎకరాల్లో, నియోజకవర్గవ్యాప్తంగా 28వేల ఎకరాల్లో పత్తి సాగుచేశారని, ఆఖరి క్వింటావరకు వారి నుంచి కొనుగోలు చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం నాదెండ్ల మండలం గణపవరంలోని మద్ది లక్ష్మయ్య కాటన్ కంపెనీ పక్కనున్న ధనలక్ష్మి కాటన్ ఎంటర్ ప్రైజెస్ లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావులు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి ప్రారంభించి, రైతుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**రైతూ నష్టపోకూడదన్న ముఖ్యమంత్రి ఆదేశాలను దృష్టిలో పెట్టుకొని కొనుగోళ్లు జరపండి..**

అధికవర్షాలతో ఈ సంవత్సరం పత్తి దిగుబడి బాగా తగ్గిందని, వచ్చిన కొద్దిపాటి ఉత్పత్తిని రైతుల నుంచి సకాలంలో సేకరించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు వారికి న్యాయంచేయాలని ప్రత్తిపాటి కోరారు. నిబంధనలు సడలించి అయినా రైతుకు మేలుచేసే దిశగా ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల కష్టానికి విలువిచ్చే నాయకుడని, ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో ఒక్కరైతుకు కూడా నష్టం జరగకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాటి చెప్పారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ రైతుల సమస్యలు తెలిసిన నాయకుడని, ఆయన సూచనలు.. ఆదేశాల్ని యంత్రాంగం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. మొంథా తుపాను వల్ల సంభవించిన పంటనష్టాన్ని ప్రభుత్వం ఇప్పటికే అంచనావేసి, కేంద్ర బృందానికి వాస్తవాలు తెలియచేసిందని ప్రత్తిపాటి తెలిపారు. ముఖ్యమంత్రి కూడా స్వయంగా రైతుల్ని ఆదుకోవాలని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కోరారన్నారు.

**అవకాశముంటే చిలకలూరిపేటకు మాత్రమే ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయండి..**

సీసీఐ పర్చేజ్, మానిటరింగ్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు కేంద్రాన్ని పర్యవేక్షిస్తూ, కష్టకాలంలో ఉన్న పత్తిరైతుల్ని ఆదుకోవాలని, క్వింటాలుకు రూ.8,110 కి తగ్గకుండా ధర చెల్లించాలని ప్రత్తిపాటి సూచించారు. చిలకలూరిపేట, నరసరావుపేటకు మాత్రమే ఒక సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రి గొట్టిపాటి, కలెక్టర్ కృతికా శుక్లాకు విజ్ఞప్తిచేశామని, వీలైతే చిలకలూరిపేట నియోజకవర్గానికి మాత్రమే ప్రత్యేకంగా ఒక కేంద్రం ఉండేలా చూడాలని కూడా కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు. బయట మార్కెట్లతో పోలిస్తే ప్రభుత్వం కొంటున్న శనగ ధరల్లో వ్యత్యాసాన్ని పరిగణనలోకి తీసుకొని రైతులకు న్యాయం చేయాలని మంత్రి గొట్టిపాటిని కోరుతున్నామన్నారు.

**దేశంలో ఎక్కడాలేని విధంగా చంద్రబాబు రూ.270కోట్లతో పొగాకు కొనుగోళ్లు చేపట్టారు : మంత్రి గొట్టిపాటి**

గతేడాదితో పోలిస్తే పత్తి మద్దతు ధర 6-7 శాతం పెంచడం జరిగిందని, ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులకు ఎంతచేసినా తక్కువేనని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభిప్రాయపడ్డారు. బయట మార్కెట్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని క్వింటాకు రూ. 4,500 - 5వేలవరకు ధర చెల్లిస్తున్నారని తెలిసినవెంటనే చిలకలూరిపేటలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి పుల్లారావు కోరినట్టు మంత్రి తెలిపారు. రైతాంగం తడిచిన పత్తిని పూర్తిగా ఆరబెట్టాకే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, అప్పుడే వారు ధర విషయంలో గట్టిగా డిమాండ్ చేయడానికి అవకాశం ఉంటుందని గొట్టిపాటి సూచించారు. సీసీఐ సిబ్బంది నిబంధనల పేరుతో రైతులకు పిచ్చిపట్టించకుండా సరళతరంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. ఇప్పటికే పొగాకు కొనుగోళు జరిపామని, ఇంకా ఎక్కడైనా మిగిలి ఉన్నా పూర్తిగా కొనేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమస్యను ఇప్పటికే మంత్రి అచ్చెన్నాయుడికి తెలియచేసినట్టు గొట్టిపాటి తెలిపారు. దేశచరిత్రలో ఏ ప్రభుత్వం కూడా పొగాకు కొనుగోళ్లు జరపలేదని, కేవలం చంద్రబాబు గారి చొరవవల్లే ప్రభుత్వం రూ.270 కోట్లు ఖర్చుపెట్టి పొగాకు కొనుగోళ్లు చేపట్టిందన్నారు. అలానే కోకో, మామిడి, శనగ, ఇతర అపరాల కొనుగోళ్లపై కూడా కూటమిప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. మొక్కజొన్న బయట మార్కెట్లో రూ.1500ల వరకు కొంటున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.2,400 వరకు ఉందని గొట్టిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా,

**జనసేన ఇంచార్జి తోట రాజారమేష్,**

మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, బీజేపీ నాయకులు శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మార్కెట్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, పెంట్యేల శేషయ్య, గంగా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, డిఏవో జగ్గారావు, సిసిఐ డైరెక్టర్, అధికారులు రమేష్, టీడీపీ ముఖ్య నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదివాసి భూముల ఆక్రమణపై కఠిన చర్య కోరుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఫిర్యాదు







**రంపచోడవరం, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐటీడీఏ కార్యాలయం మరియు సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ తరఫున దాడివిధంగా ఫిర్యాదు చేయబడింది. స్థానిక కీలక నేత పీతా ప్రసాద్ తెలిపారు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ మరియు ఆదివాసి భూములను నాన్-ట్రైబల్ వర్గాలు అక్రమంగా ఆక్రమించి, తప్పుడు పద్ధతుల్లో పట్టాలు చేయించుకుంటున్నట్లు వారు ఆరోపిస్తున్నారు.

**పరిచయం ౨ ఏం జరిగింది?**

ఆదివాసి సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్ బుధవారం రంపచోడవరం ఐటీడీఏ, అలాగే సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి, అధికారులపై ఫిర్యాదు నమోదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, ఏజెన్సీ చట్టాలు అమలులో ఉన్నప్పటికీ రెవెన్యూ పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించడం వల్ల ప్రభుత్వ భూములు, ఆదివాసి భూములు అన్యాయంగా దావాదారుల చేతిలోకి వెళ్లిపోతోందన్నది ప్రధాన ఆవేదనగా ప్రస్తావించారు.

**ప్రధానవేత్తల డిమాండ్లు**

స్థానిక అధికారులు వెంటనే విచారణ చేసి, అక్రమంగా అయ్యే పట్టాలన్నీ రద్దు చేయడంతో పాటు, భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. ఎల్-టి-ఆర్-పీ (%ాా్ౖరా%) చట్టం కింద నమోదు చేయవలసిన కేసులు వేగవంతంగా తీసుకొని, నాన్-ట్రైబల్ ఆక్రమింపులపై శిక్షా చర్యలు తీసుకోవాలి. కబ్జాలు తీసుకుని పెట్టిన వ్యక్తుల నుంచి ఆదివాసి భూములను విడిపించి, వాటిని అసలు హక్కుదారులైన ఆదివాసులకు తిరిగి అందజేయాలి.

**ఆరోపణలు మరియు హెచ్చరికలు**

పీతా ప్రసాద్ సూచించినట్టు, పలుశ్రీల ఎల్-టి-ఆర్-పీ కేసులు నడుస్తున్నప్పటికీ కొన్ని భూములపై నాన్-ట్రైబల్స్ బినామీ పేర్ల ద్వారా ఆధిపత్యం చూపించి ఆధిపత్యం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అంతేకాదు, కొంతమంది రాజకీయతత్వం కలిగిన వర్గాలు వైఎస్ఆర్సిపి పేరును పలుపంచి ఆదివాసి నాయకులను బెదిరిస్తున్నారంటూ పీతా ప్రసాద్ ప్రభుత్వ మరియు స్థానిక అధికారుల దృష్టికి ఇది తీసుకువచ్చారు. వారు హెచ్చరిస్తూ చెప్పారు: “ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులపై బెదిరింపులు ఉంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.”

**పరిషత్ పోరాట సంకల్పం**

ఆదివాసి సంక్షేమ పరిషత్ తరుపున పీతా ప్రసాద్ స్పష్టం చేశారు ౨ సంస్థ ఎప్పుడు ఆదివాసి చట్టాల పరిరక్షణ, హక్కుల సాధన కోసం నిరంతరంగా ఉద్యమిస్తుందని, ఎవరి బెదిరింపులకూ ఆలస్యం చేయకుండా పోరాటం చేస్తూనే ఉంటారని. వారు ప్రభుత్వానికి పిలుపునిచ్చి, ఏజెన్సీ చట్టాల అమలుకు తక్షణ శ్రద్ధ చూపించాలని కోరారు.

**స్థానిక పరిస్థితి ౨ చిన్న నేపథ్యం**

ఏజెన్సీ ప్రాంతాల్లో అదికారిక ఆక్రమణ, బినామీ పేర్లతో భూముల లావాదేవీలు, మరియు రెవెన్యూ పంచాయతీ నిబంధనలపై అనేక ఇబ్బందులు గతంలోనూ ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఫిర్యాదు చేయడం ద్వారా స్థానిక శాంతి, న్యాయం పరిరక్షణకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం మరోసారి గుర్తుచేసింది.

**చివరలో ౨ పరిణామాలు ఏమవుతాయి?**

పీతా ప్రసాద్ యొక్క ఫిర్యాదు స్థానిక అధికారులు, ఐటీడీఏ అధికులు మరియు సబ్ కలెక్టర్ దవారా విచారించబడితే, భూముల అసలు యజమానులను గుర్తించడం, అక్రమ పట్టాలను రద్దు చేయడం మరియు అవసరమైతే ఎల్-టి-ఆర్-పీ చట్టం వర్తింపబడే స్థితిగతులను వేగంగా పరిష్కరించడం జరుగుతుంది. ప్రభుత్వానుకూల చర్యలు లేకపోతే పరిషత్ ధర్నాలు, ఉద్యమాలు చేపట్టబోతున్నట్టు హెచ్చరించారు.

# హైదరాబాద్ నుండి వచ్చి భద్రాచలం లో రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్న దంపతులు

కుమారుడి జన్మదినం సందర్భంగా రక్తదానం






**భద్రాచలం, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** సారపాక పట్టణానికి చెందిన విజయరామరాజు కళ్యాణి దంపతుల కుమారుడు చాణిక్య జన్మదినం సందర్భంగా మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తలసేమియా పిల్లల కోసం హైద్రాబాద్ నుండి వచ్చి భద్రాచల పట్టణంలోని స్థానిక రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ నందు దంపతులు విజయరామరాజు ఓ పాజిటివ్ బ్లడ్ ను కళ్యాణి ఏ పాజిటివ్ బ్లడ్ ను స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవత్వాన్ని చాటి యువతకు ఆదర్శంగా నిలిచారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ... గత 2 సంవత్సరాల నుండి వారి కుమారుడి జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం రెడ్ క్రాస్ బ్లడ్ లో తలసేమియా పిల్లల కోసం స్వచ్ఛందంగా రక్తదానం చేస్తున్నారని, ప్రస్తుత సమాజంలో రక్తం ఇవ్వాలంటే భయపడే పరిస్థితుల్లో స్వచ్ఛందంగా హైదరాబాద్ నుండి భద్రాచలం వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ఒక్క రక్తదానం ద్వారానే ప్రాణదానం చేయవచ్చును అన్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి దంపతులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దుంపతులకు శాలువతో సన్మానించి, షీల్డ్ లను అందజేశారు.

# బి టి పి ఎస్ ఉద్యోగుల ఔదార్యం

తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసుల పంపిణీ...





**మణుగూరు,నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** టి పి ఎస్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని తిర్లాపురం పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. బి టి పి ఎస్ చీఫ్ ఇంజనీర్ భూక్య. బిచ్చన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముచ్చటిస్తూ బి టి పి ఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం గత మూడు సంవత్సరాలుగా ప్రత్యేక చొరవతో పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తోందనీ అట్టి సేవా కార్యక్రమాలలో భాగంగా తిర్లాపురం ప్రాథమిక పాఠశాలలో సుమారు వందమంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేయడం అట్టి కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల బాధ్యతను కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తూ చదువును ఇష్టంగా చదువుకోవాలని,కష్టంగా అనిపించుకోకూడదన్నారు. సెల్ఫోన్కు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలనీ.మంచి చదువుతో తల్లిదండ్రులకు, గురువులకు,పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలనీ ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ టీం సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్రామంలో మిషన్ భగీరధ వాటర్ రావడం లేదు మహాప్రభో !



**దుమ్ముగూడెం, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** చిన్న అరుణాచలం గుడి విస్తరణలో భాగంగా తవ్విన గుంతలు వల్ల మిషన్ భగీరథ పైప్ లైన్ పూర్తిగా ధ్వంసం అయ్యింది.ఆలయ ప్రధాన అర్చకులు శివనాగశ్వామికి మరియు నర్సాపురం సెక్రెటరీకి విషయం తెలియజేసి ఇప్పటికి వారాలు గడిసిపోతున్నా సమస్య పరిష్కారం కాలేదు.గత రెండు రోజులు క్రితం నూతన పైపు లైన్ వేసినప్పటికీ ఇంటిటి కనెక్షన్ ఇవ్వడం మాత్రం మర్చిపోయారు.తూఫాను ప్రభావం వల్ల ఇప్పటికే తవ్విన గోతి నీటితోనిండిపోయి ప్రమాదకరంగా మారింది.ఈ ప్రాంతంలో చిన్న పిల్లలు మరియు వృద్దులు,వ్యవసాయ పొలాల వెళ్ళు రైతులు నిత్యం తిరుగుతుంటారు.ఏదైనా ప్రమాదం జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించగలరని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం....

బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ రాజు ఆరోపణ...



**ఆలేరు నవంబర్ 12. (అఖండభూమి న్యూస్):** గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందారని బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ బండి రాజు అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వృద్ధాప్య, వితంతు, ఆసరా,, ఒంటరి మహిళల ఫెన్షన్ ను 2016 నుండి 4 వేలకు పెంచి, వికలాంగులకు 6000 ఇస్తామని గొప్పలు చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. 6 గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. పెన్షన్ కోసం నూతనంగా దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు...

# అధికార పార్టీ నాయకుడు బెదిరింపులు

-ల.. జా కొడుక చంపేస్తా అంటూ బూతు పురాణం..

-నా బ్రతుక్కు గ్యారెంటీ లేదు..

-సిపికి, వినయ్ రెడ్డికి ఫిర్యాదు చేస్తా-బాధితుడు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలో అధికార పార్టీ నాయకులు అధికారంలో ఉన్నామని రెచ్చిపోతున్నారు. తాజాగా కాల్ రికార్డింగ్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు సిద్ధమైన అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు మరో వ్యక్తికి పోలీసులతో కలిసి బెదిరించినట్లు కాల్ రికార్డింగ్ లో ఉంది. ఒక పొజిషన్లో ఉన్నానని ఆగుతున్న లేదంటే నీకు మీ అన్నకు నేనేంటో చూపిస్తా ల..జ కొడుకా అని దుర్భాషలాడుతున్నట్లు ఆరోపణ. పోలీసు వాళ్లు సైతం రెండు మూడు రోజుల్లో నీ విషయాలన్నీ బయటకు తీసి జైలుకు పంపిస్తామని బెదిరిస్తున్నట్లు కాల్ రికార్డింగ్లో బాధితుడు ఆరోపించాడు. నా బ్రతుక్కు గ్యారెంటీ లేదు నిజామాబాద్ పోలీస్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజక బాధ్యుడు వినయ్ రెడ్డికి ఫిర్యాదు చేస్తానని కాల్ రికార్డింగ్ లో పేర్కొన్నాడు.

**అధికారంలో ఉన్నామని అహం ఎందుకు**

ఆర్మూర్ పట్టణంలో అధికార పార్టీ నాయకులు అధికారంలో ఉన్నామని రెచ్చిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ బదనాం అవుతుందని కనీస ఆలోచన లేకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారు. వినయ్ రెడ్డి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే చిన్న నాయకులు కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తున్నారు. ఇలాంటి నాయకులను వినయ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి దూరంగా పెట్టాలని పలువురు సొంత పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు.

అఖండ భూమి

గురువారం 13 - 11 - 2025

## పేదల వైద్యం ప్రైవేటీకరణ చేస్తే ప్రజా ఉద్యమం తప్పదు

మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** పేదల విద్య వైద్యం ప్రైవేటీకరణ చేస్తే ప్రజా ఉద్యమం తప్పదు మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు బాపట్ల మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ బుధవారం మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులతో కలిసి వైసీపీ పార్టీ కార్యకర్తలు అభిమానులు అంబేద్కర్ సర్కిల్ వద్ద నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారుఅనంతరం తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు

## భవన నిర్మాణ కార్మిక సంఘాం ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి



**యర్రగొండపాలెం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే పీరా పిలుపునిచ్చారు. బుధవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో ప్రాంతీయ సదస్సు గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమబోర్డులో 46 వేలకు పైగా పెండింగ్లో ఉన్న క్లెయిమ్లను వెంటనే పరిష్కరించి కార్మికులకు నిధులు చెల్లించాలన్నారు. కొత్త సభ్యుల నమోదు సరళతరం చేసి వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. పాత కార్డులను రెన్యువల్ చేయాలన్నారు. గత ప్రభుత్వం బోర్డు నుండి దారిమళ్ళించిన నిధులను తిరిగి బోర్డుకు జమ చేయాలన్నారు. సంక్షేమబోర్డు పాలకమండలిలో కార్మిక సంఘాల ప్రతినిధులకు స్థానం కల్పించాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ఎస్కే అన్వర్ బాషా, గౌరవ అధ్యక్షులు ఆవుల యోగయ్య, ఏఐటీయూసీ నాయకులు కృష్ణ గౌడ్, ఎస్కే జాని, బాషా, ఖాదర్ భాషా, సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మన్యంలోమారుమూల ప్రాంతాలకు వైద్యం అందించండి

సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ డిమాండ్



**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి జిల్లాలో మారుమూల ప్రాంతాలకు పూర్తిస్థాయిలో వైద్యం అందక అనేక మరణాలు జరుగుతున్నాయని ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వైద్యం అందించడంలో విఫలం అవుతున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ విమర్శించారు బుధవారం పార్టీ జిల్లా నాయకత్వంతో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా పొట్టి క సత్యనారాయణ మాట్లాడుతూ గిరిజనులు పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని పాలకులు మారుతున్న గిరిజనులు బ్రతుకులు మారడం లేదని విద్యా వైద్యం గిరిజనులకు అందనంత దూరంలో ఉంటున్నాయని అన్నారు ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తులో గిరిజన ప్రాంతం అంతరించిపోతుందని ఆయన ధ్వజమెత్తారు తక్షణమే యుద్ధ ప్రాతిపదికన ప్రతి ప్రాథమిక వైద్య కేంద్రంలో నలుగురు డాక్టర్లను పూర్తిస్థాయి వైద్య సిబ్బందిని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో వైరామవరం మండలం అప్పరు పార్క్ లో గల గుర్తేడు బొడ్డులంక పంచాయతీలో గుర్తేడు బొడ్డులంక ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి వైద్యం అందేలా చూడాలని 104 లను పటిష్టంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జుట్టుకు కుమార్ కమ్మిడి సింహాచలం పాడేరు మండల కార్యదర్శి చంటి రంపచోడవరం నాయకులు దినేష్ రెడ్డి రాజశేఖర్ కృష్ణ పాల్గొన్నారు.

## బదిరెడ్డి గోవింద్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీతో ప్రత్తిపాడు తరలివెళ్లిన వైసీపీ శ్రేణులు





**ఏలేశ్వరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్రెడ్డి అదేశాల మేరకు,ఇంచార్జి ముద్రగడ గిరిబాబు పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం తలపెట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటికరణకు వ్యతిరేకంగా కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో చేపట్టిన నిరసన ర్యాలీ కార్యక్రమానికి వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో వైసీపీ శ్రేణులు తరలి వెళ్లారు.ఈ నిరసన ర్యాలీకి వైసీపీ నాయకులు దేగల చంద్ర మాళి,పేకల జాన్,గొడుగు నాగేంద్ర,అమీర్,దనేడి సురేష్,రాచర్ల రమేష్,సేశెట్టి శ్రీను,ఈపి రాము,సఖిరెడ్డి బుజ్జి,వీరంరెడ్డి రామకృష్ణ,భీశెట్టి రాజా,లోగీసు శేఖర్,బంటుపల్లి శ్రవణ్,పతివాడ జగదీష్,వీరబాబు,పట్టా సుబ్బారావు,బంగారు రాజా తదితరులు తరలి వెళ్లారు.

## విద్యార్థుల తో మాక్ పార్లమెంట్ .





**జి మాడుగుల నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులతో బుధవారం పాఠశాల ప్రాంగణంలో మాక్ పార్లమెంట్ నిర్వహించినట్టు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వేణు తెలిపారు. భగవాన్ బిర్సా ముండా 150 జయంతి పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశం వల్ల విద్యార్థులలో ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని ఆయన ఆశించారు. ఈ కార్యక్రమానికి ఏ టి డబ్ల్యు ఓ నాగ శిరీష, మినీగురుకులం ప్రిన్సిపాల్ విజయ కుమారి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం.

**జి.మాడుగుల, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మండల సర్వసభ్య సమావేశం రేపు శు క్రవారం స్తానిక ఎంపిడిఓ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఓ డేవిడ్ రాజు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశం కు అన్ని శాఖల అధిపతులు పూర్తి సమాచారం తో హాజరు కావాలని ఆయన తెలిపారు. అన్ని సెగ్మెంట్ ఎంపీటీసీ లు, పంచాయతీల సర్పంచ్ లు ఎంపీపీ, జడ్పీటీసీ లు తప్పక హాజరు కాగలరని ఆయన కోరారు

## వెలుగొండ పనులను త్వరగతిన పూర్తి చేసేలా చర్యలు



**యర్రగొండపాలెం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** దోర్నాలలోని కొత్తూరు వద్ద గల వెలుగొండ ప్రాజెక్టు మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ఫీడర్ కెనాల్ గండ్లు,జంట సొరంగాల్లో డీవాటరింగ్ పనులను ఇరిగేషన్ నిపుణుల బృందంతో పరిశీలించిన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు టన్నెల్, ఫీడర్ కెనాల్ లను పరిశీలించి అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన రాష్ట్ర జల వనరులు శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ఈ సందర్భంగా వెలుగొండ పనుల పురోగతిపై చర్చించారు. వెలుగొండ పనులను త్వరగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మరియు జిల్లా అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తాండవ రిజర్వాయర్లో 10 లక్షల చేప పిల్లల విడుదల





? తాండవ రిజర్వాయర్ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం: గౌరవ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు

**?నర్సీపట్నం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ?మత్స్యశాఖ ఆధ్వర్యంలో తాండవ రిజర్వాయర్లో చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమం బుధవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గౌరవ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత గంగమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించి, అనంతరం స్పీకర్ అయ్యన్న గారు, కలెక్టర్ విజయకృష్ణన్ గారు కలిసి తాండవ నీటిలో 10 లక్షల చేప పిల్లలను (వింగర్లింగ్స్) వదిలారు. ?ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, తాండవ రిజర్వాయర్ను అన్ని విధాలా అభివృద్ధి చేసి, రైతులు మరియు మత్స్యకారులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. మన పూర్వీకులు ఎంతో దూరదృష్టితో నిర్మించిన ఈ రిజర్వాయర్ ద్వారా సుమారు 53 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. నర్సీపట్నం నియోజకవర్గంతో పాటు పాకలపాడు, కోటవురట్ల, కోటనందూరు, తుని వరకు రైతాంగం ఈ రిజర్వాయర్పై ఆధారపడి ఉందన్నారు. ?గత ఐదేళ్ల ప్రభుత్వ హయాంలో రిజర్వాయర్ నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, కనీసం గేట్లకు పడిన కన్నాన్ని కూడా పూడ్చలేని దుస్థితిలో గత పాలన సాగిందని ఆయన విమర్శించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ఎన్నికైన రిజర్వాయర్ కమిటీ సభ్యులు (324 మంది) రిజర్వాయర్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ?నాతవరం నుండి తాండవ జంక్షన్ వరకు ఉన్న ఇరిగేషన్ రోడ్డును గతంలో పట్టించుకోలేదన్నారు. తాను ప్రత్యేక చొరవ తీసుకుని ఆ రోడ్డును ఆర్అండ్బీ శాఖకు బదిలీ చేయించానని, రూ. 6.36 కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని, ఒకటి రెండు నెలల్లో నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ?అలాగే, జంక్షన్ నుండి ప్రాజెక్ట్ స్పిల్వే వరకు ఉన్న రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్లు అవసరమని అధికారులు చెప్పారని, ఈ నిధులను సీఎస్ఆర్ గ్రాంట్ల ద్వారా సమీప ఫ్యాక్టరీల నుండి సేకరించి, రోడ్డు నిర్మాణం పూర్తి చేయడానికి సంపూర్ణంగా కృషి చేస్తానని గౌరవ స్పీకర్ గారు తెలిపారు. ?రిజర్వాయర్పై ఆధారపడి 14 గ్రామాల మత్స్యకారులు జీవిస్తున్నారని, వారికి లబ్ధి చేకూర్చేందుకే 10 లక్షల చేప పిల్లలను వదిలామన్నారు. ప్రభుత్వం మత్స్యకారులకు 60 ఏళ్ల నుండి 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తుందని, ఈ ప్రాంతంలో ఇప్పటికే 62 మంది లబ్ధిదారులు ఈ పెన్షన్ పొందుతున్నారని తెలియజేశారు. ?ఈ కార్యక్రమంలో తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, ఆర్డీవో వివి రమణ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ సూర్యచంద్ర, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, తాండవ డి ఈ అనురాధ, ఎఫ్ డి ఓ నాగమణి, నాతవరం ఇన్చార్జి ఎమ్మార్వో మహేష్, ఉమ్మడి విశాఖ జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పి. లక్ష్మణరావు, అనకాపల్లి జిల్లా మత్స్యశాఖ అధికారి పి విజయ, స్థానిక నాయకులు, అధికారులు, రిజర్వాయర్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు మరియు మత్స్యకారులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో భాగంగా చిన్నయ్యపాలెం గ్రామంలో గృహప్రవేశోత్సవం ఘనంగా౦ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ముఖ్య అతిథిగా ప్రారంభం





**రంపచోడవరం నియోజకవర్గం, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా దేశవ్యాప్తంగా పేదలకు సొంత గృహ స్వప్నాన్ని సాకారం చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై) కార్యక్రమం కింద, ఈ ఏడాది 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో సుమారు మూడు లక్షల పైచిలుకు పక్కాగృహాలు నిర్మాణం పూర్తి కావడంతో ప్రభుత్వం తరఫున గృహప్రవేశోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో రాజవొమ్మంగి మండలం జడ్డంగి పంచాయతీ పరిధిలోని చిన్నయ్యపాలెం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన పక్కాగృహాల గృహప్రవేశ కార్యక్రమం విశేషంగా జరిగింది. గృహప్రవేశోత్సవం వైభవంగా ఈ కార్యక్రమానికి రంపచోడవరం ఆర్డీ ఓఫీసర్ (%=.ఐ.ూ%.) అంబేద్కర్ ప్రధాన అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి గృహాల ప్రారంభోత్సవం నిర్వహించారు. నూతన గృహాలను లబ్ధిదారులకు అందజేస్తూ ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన దేశంలో లక్షలాది నిరుపేదలకు గృహస్వప్నాన్ని నెరవేర్చింది. ప్రతి అర్హుడూ సొంత ఇల్లు కలిగి సురక్షిత జీవనం సాగించడం ఈ పథక ప్రధాన లక్ష్యం," అని అన్నారు. అధికారులు %-% ప్రజాప్రతినిధుల సమక్షంలో కార్యక్రమం ఈ సందర్భంగా కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరేశ్వరరావు, తహసీల్దార్ సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ, వర్క్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు. అదే విధంగా, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు రాజకీయ ప్రముఖులు కూడా హాజరై లబ్ధిదారులను అభినందించారు. తొలుత తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు, ఏపీఐఐసీ ఐ డైరెక్టర్ పెద్దిరాజు, బిజెపి మండల అధ్యక్షుడు లోచుల రాజబాబు, సొసైటీ చైర్మన్ ముప్పన డింబకేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావు, వాసంశెట్టి గంగాధర్, ఈరే కొండబాబు, కోపూరి రత్నం, బారంగి అనుదీప్, చెక్క పండుబాబు, కంటపురెడ్డి వీరబాబు, గణజాల మల్లిఖార్జున్, ఎలిశెట్టి అప్పన్న, తోట వీరబాబు, జెట్టి మధు, షేక్ బాజీ, పెదిరెడ్ల సత్తిబాబు, సాగిన చిన్నమ్ములు, గూడెం సీత, గూడెం చిన్నాలమ్మ, బత్తిన లక్ష్మీ, పూజారి సత్యవతి, లక్ష్మీ, పంది చిన్నబ్బాయి, గూడెం కృష్ణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**ప్రజల ఆనందం కృతజ్ఞతలు ప్రభుత్వానికి**

నూతన గృహాలు అందుకున్న లబ్ధిదారులు ఆనందభాష్పాలతో తమ సొంత గృహాలలో అడుగుపెట్టారు. "ఇంతకాలం అద్దెకు ఉంటూ ఇబ్బందులు పడిన మేము ఇప్పుడు మా సొంత ఇంట్లో అడుగుపెట్టడం ఎంతో సంతోషంగా ఉంది" అని పలువురు మహిళలు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి తీసుకుంటున్న ఈ ప్రయత్నం అభినందనీయం అని గ్రామస్థులు కూడా ప్రశంసించారు.

**కార్యక్రమం ప్రధాన సందేశం**

"గృహం అంటే కేవలం ఇటుకలు కాదు ౦ కుటుంబానికి సంతోషం, భద్రత, భవిష్యత్తుకు ఆధారం" అని కార్యక్రమం వేదికగా పలువురు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా, ప్రజల ఆనందకళతో సాగింది.

## భవన నిర్మాణ కార్మిక సంఘాం ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి



**యర్రగొండపాలెం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే పీరా పిలుపునిచ్చారు. బుధవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో ప్రాంతీయ సదస్సు గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమబోర్డులో 46 వేలకు పైగా పెండింగ్లో ఉన్న క్లెయిమ్లను వెంటనే పరిష్కరించి కార్మికులకు నిధులు చెల్లించాలన్నారు. కొత్త సభ్యుల నమోదు సరళతరం చేసి వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. పాత కార్డులను రెన్యువల్ చేయాలన్నారు. గత ప్రభుత్వం బోర్డు నుండి దారిమళ్ళించిన నిధులను తిరిగి బోర్డుకు జమ చేయాలన్నారు. సంక్షేమబోర్డు పాలకమండలిలో కార్మిక సంఘాల ప్రతినిధులకు స్థానం కల్పించాలన్నారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి 6 వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ఎస్కే అన్వర్ బాషా, గౌరవ అధ్యక్షులు ఆవుల యోగయ్య, ఏఐటీయూసీ నాయకులు కృష్ణ గౌడ్, ఎస్కే జాని, బాషా, ఖాదర్ భాషా, సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## యానాదు కుటుంబాలకు చేపలు అమ్ముకునే స్థలం కేటాయించాలి

కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ



**పల్నాడు నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** పల్నాడు జిల్లా సత్తనపల్లి పట్టణంలోని 23వ వార్డులో యానాది కాలనీలో సుమారు 30 యానాదు కుటుంబాలు నివాసం ఉంటున్నారు వీరందరూ చేపలు పట్టి అమ్మడం ద్వారా జీవనోపాధి పొందుతున్నారు ప్రస్తుతం వారికి చేపలు అమ్ముకునేందుకు శాశ్వతమైన స్థలం లేకపోవడంతో వీధుల పక్కన బహిరంగ ప్రదేశాల్లో అమ్మకాలు చేస్తున్నారు అని కోఆర్డినేటర్ మేడే వెంకటరమణకన్నా లక్ష్మీ నారాయణ కి వినతి పత్రం అందజేశారు దీని వలన రోడ్డు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి మరియు వర్షాకాలంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది వ్యాపారులకు కూడా తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి అందువల్ల దయచేసి సత్తనపల్లి పట్టణంలో యానాది కాలనీకి సమీపంలో యానాదు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక స్థలాన్ని ఫిష్ మార్కెట్గా కేటాయించి వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి అని యానాది కాలనీ ప్రజల తరఫున ఫెలోషిప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ మేడే వెంకటరమణ యానాదికమ్ యూనిటీ పరుచూరి వెంకటలక్ష్మి

## వీరభద్రపురం మొగుళ్ళపల్లి లో పొలం పిలుస్తుంది



**యర్రగొండపాలెం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ, గ్రామంలోని పంటల సాగు వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట వేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. కంపెనీల ద్వారా మొక్కజొన్న పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. అన్ని రైతు సేవా కేంద్రాలలో రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉన్నాయి ఎక్కడ కూడా ఎరువుల కొరత లేకుండా చేస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా ప్రైవేట్ డీలర్లు కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపైన చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. మిరప పంటలో ఎక్కువగా తామరపురుగు ఆశించింది.ఈ తామరపురుగు ఆకు అడుగు భాగం లో ఉండి రసాన్ని పీల్చడం వలన ఆకులు ముడుచుకొని పెళుసుగా మారతాయి. దీని నివారణకు ఎసిటమిప్రిడ్ 20%యస్ పిఅనే మందును ఒక లీటరు నీటికి 0.2 గ్రాములు లేదా ఫ్లోనికమైడ్ 0.3 గ్రాములు ఒక లీటరు నీటితో కలిపి ఆకులు అడుగుభాగం తడిచేలా పిచికారీ చేయాలి. అంతే కాకుండా రసం పీల్చే పురుగుల నివారణకు ఒక ఎకరానికి 20 పసుపు బులుగు జిగురు అట్టలను మార్చుకోవాలని సూచించారు. పొలం గట్ల మీద పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి.

## ఢిల్లీ పేలుడు ఘటనపై కేంద్ర కేబినెట్ అత్యవసర భేటీ..,!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటన నేపథ్యంలో కేంద్ర కేబినెట్ ఈరోజు అత్యవసరంగా సమావేశం కానుంది. సాయంత్రం 5.30 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో పేలుడు ఘటనకు సంబంధించిన తాజా పరిస్థితులు, భద్రతా లోపాలు, గూఢచార సంస్థల నివేదికలు, అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నట్లు సమాచారం. భద్రతా అంశాలతో పాటు పలు ఇతర కీలక నిర్ణయాలు కూడా ఈ సమావేశంలో తీసుకునే అవకాశముందని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. ఈ నిర్ణయాలు దేశ భద్రతా దృష్ట్యా కీలకమైనవి కావచ్చని అంచనా.

## సామాజిక సేవలో రాజగోపాల్ రెడ్డి గారు చూపిన బాటలో అనుచరులు...!!!

కిడ్నీలు చెడిపోయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదకు 50 వేలు ఆర్థిక సహాయం చేసిన వీరమల్ల శ్రీశైలం గౌడ్



**గట్టుప్పల్ మండలం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అందరూ బాగుంటేనే సమాజం బాగుంటుందని, మనకు కలిగిన దాంట్లో ఎంతో కొంత పేద ప్రజలకు సమాజానికి పంచుతూ ముందుకు వెళ్ళినప్పుడే మనిషిగా పుట్టినందుకు పరిపూర్ణత వస్తుందని గట్టిగా నమ్మి తన సంపాదనలో ఎప్పుడు పేద ప్రజలకు సాయం చేస్తు ప్రాణాలను నిలబెడుతున్న గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి స్ఫూర్తితో అనుచరులు కూడా పేద ప్రజలకు సహాయం చేస్తూ ముందుకు వెళ్తున్నారు..గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన కరెంటో తు లింగయ్య నాయక్ కు రెండు కిడ్నీలు చెడిపోయి, నెల రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.. విషయం తెలుసుకున్న కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి అనుచరుడు గట్టుపల్ మండల కాంగ్రెస్ నాయకుడు వీరమల్ల శ్రీశైలం గౌడ్ లింగయ్య నాయక్ చికిత్స చేయించుకుంటున్న ఓవైసీ ఆస్పత్రికి వెళ్లి 50,000 ఆర్థిక సహాయం చేశారు.. పేద కుటుంబానికి చెందిన లింగయ్య నాయక్ ఆయన భార్య శ్రీశైలం చేసిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు...

## బి టి ఎస్ వద్ద బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ఎంపీ కూతురు గిరిజ షట్కర్ కు వినతి పత్రం అందించిన మాజీ జెడ్పిటిసి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బిటిఎస్ వద్ద బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని పార్లమెంట్ సభ్యుడు సురేష్ షట్కర్ కుమార్తె రాష్ట్ర ఐటీ సెల్. సోషల్ మీడియా ఇన్చార్జి గిరిజా షెట్కర్ ను వినతి పత్రం అందించారు. బి టి ఎస్ వద్ద బ్రిడ్జి లేకపోవడంతో దోమకొండ. బిబిపేట. ప్రాంతాలకు వెళ్లే ప్రజలు. విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఎంపీ కి. ముఖ్యమంత్రి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలని ఆమెను కోరారు. అందుకు ఆమె స్పందించినట్లు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు రమేష్ గౌడ్. సుతారి రమేష్. అనంతరెడ్డి. కాంగ్రెస్ నాయకుల శంకర్ రెడ్డి. సిద్ధారెడ్డి. వెంకటేశం తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి...

**ధాన్యం అమ్మిన రైతులకు ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలి..**

**రైతు సంఘం జిల్లా నాయకులు మోహన్ పటేల్..**

**రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక..**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రంలో మండల స్థాయి రైతుల సమావేశం గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన దొడ్లే మోహన్ పటేల్ మాట్లాడుతూ. గత 30 రోజులకు పైగా ఐకెపి కేంద్రంలో వరి దాన్యము తెచ్చుకొని రైతులు కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యమును వెంటనే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. రైతులు ఆరుగాలం కష్టపడి వేలాది రూపాయలు అప్పులు చేసి పంట పండిస్తే అధిక వర్షాలతో పంట దెబ్బతిని ఉన్న కాస్త వరి ధాన్యాన్ని మార్కెట్లోకి తెస్తే కొనే నాధుడే లేడని ఆవేదన వెలిబుచ్చారు. రైతులు ధాన్యాన్ని మార్కెట్లకు తెచ్చి కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఇప్పటికే రైతులు మార్కెట్లకు తెచ్చిన ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి సరైన వసతులు లేక పలుమార్లు తడిసి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ధాన్యం నిలువ కోసం ఒక్కొక్క రైతు 10 నుంచి 15వేల రూపాయలు ఖర్చు , ఆరబెట్టడానికి ఒక్క దగ్గర పోయడానికి కూడా కూలీలకు ఖర్చు చేయవలసి వస్తుందని వ్యక్తం చేశారు. ధాన్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితి లేదని అన్నారు. మార్కెట్ కు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం, అధికారులు తీవ్రమైన నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి ధాన్యాన్ని అమ్మిన రైతులకు వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని , లేదంటే పెద్ద ఎత్తున రైతుల చేత ఆందోళన చేపడుతామని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ ,కృష్ణంరాజు, గంగాధర్ ,స్వామి , దశరథ్ రాములు శ్రావణ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**రైతు సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక**

మండల అధ్యక్షులుగా గడ్డం శ్రావణ్ రెడ్డి కార్యదర్శిగా పబ్బా దశరథం పటేల్ ఉపాధ్యక్షులుగా సంజీవ్ పటేల్,నరేష్ సహాయ కార్యదర్శులుగా రజనీకాంత్, రాములు కోశాధికారిగా భాస్కర్ రెడ్డి మరియు 16 మంది సభ్యులతో మండల కమిటీ ఏర్పాటు చేశారు.

# డిసెంబర్ 26 న ఖమ్మంలో సీపీఐ వందేళ్ళ సభ







**సామాజిక న్యాయం, సమానత్వం**

**జనగణనలో కులగణన చేపట్టాలని కోరుతూ 18 న సీపీఐ ఆందోళనలు**

**నవంబర్ చివరి వారంలో కాకినాడలో సీపీఐ జిల్లా జనరల్ బాడీ**

**రాష్ట్ర కార్యదర్శి జి ఈశ్వరయ్య రాక**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తాటిపాక మధు**

**రాజమహేంద్రవరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మోదీ అధికారం చేపట్టిన తర్వాత దేశంలో మత వైశ్యమాలు , ఆర్థిక అసమానతలు, కుల ఆధారిత రాజకీయాలు పెరిగిపోతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు సిపిఐ కాకినాడ జిల్లా కార్యవర్గ సమావేశం తోకల ప్రసాద్ అధ్యక్షతన జరిగింది అనంతరం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది మధు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో అణగారిన వర్గాల హక్కులు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉండగా, మోడీ సర్కారు దాన్ని విస్మరించి కార్పొరేట్ వర్గాలకే ప్రాధాన్యం ఇస్తోందని ఆయన అన్నారు. బీసీలకు హామీ ఇచ్చిన రిజర్వేషన్లు, ఉద్యోగ అవకాశాలు, విద్యలో ప్రోత్సాహక చర్యలు అన్నీ మాటలకే పరిమితమయ్యాయని ఎద్దేవా చేశారు. మోదీ అధికారం లోకి వచ్చిన తర్వాత దేశాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా మత వైషమ్యాలను రెచ్చగొడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరుస్తున్నారని ఆరోపించారు. మోదీ సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాలు, విజిలెన్స్ సంస్థలను పెట్టుకొని ప్రతిపక్షాలను భయపెట్టే విధానంలో కేంద్రం వ్యవహరిస్తోందని ఆరోపించారు డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే చలో ఖమ్మం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం విభజన హామీలను తుంగలో తొక్కి ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం చేసిందని వారు విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల సంక్షేమం గురించి ఆలోచించకుండా రాజకీయ లాభాల కోసమే నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిన ఒక్క మాట మాట్లాడటం లేదని వారు మండిపడ్డారు. బిజెపి పాలనలో దేశంలో మత విద్వేషాలు పెరుగుతున్నాయని ముస్లిం మైనార్టీలతో పాటు దళితులపై అమాయక గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్డీఏ పాలన దోపిడి పాలనగా మారిందని వారు ఆరోపించారు. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా శత వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని వారు అన్నారు. సీపీఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్ లు మాట్లాడుతూ నరేంద్రమోడీ పాలనలో మతోన్మాదం, కులవివక్ష, హింస భయానక స్థాయికి చేరాయని విమర్శించారు. రాజ్యాంగం కల్పించిన సమానత్వం, సౌభ్రాతృత్వం విలువలను ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ శక్తులు దెబ్బతీస్తున్నాయన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో గణాంకాలు దళిత, గిరిజనులపై నేరాలు పెరుగుతున్న ఆందోళనకర పరిస్థితిని స్పష్టంగా చూపుతున్నాయని తెలిపారు. గిరిజన హక్కులను హరించి, అడవులను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే కుట్రలు జరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా జనగణనలో కులగణన చేపట్టి, బీసీలకు స్థానిక సంస్థలలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్నది సిపిఐ డిమాండ్ అని పేర్కొన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలను కాపాడేందుకు అందరూ ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. “సామాజిక న్యాయం సమానత్వం ఆత్మగౌరవం కోసం జరిగే నవంబర్ 18 ఆందోళనలను రాష్ట్రవ్యాప్తంగా జయప్రదం చేయలని అన్నారు ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పప్పు ఆదినారాయణ, ఏ భవాని, బొబ్బిలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి నగరాన్ని ప్రశాంతంగా, శాంతియుతంగా ఉండేలా చూడండి

**ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే తక్షణమే చర్యలు తీసుకోండి..**

**- 200 రూపాయల కోసం ప్రాణాలు తీసేంత దుర్మార్గమా?**

**- ఈవీఎం శానసభ్యులు ఏమి చేస్తునట్టు?**

**- 5 గురు ప్రజాప్రతినిధులు ఉండి కూడా మోరంపూడి ఫ్లైఓవర్ లైటింగ్ రహదారులు పనులు చేయకుండా నిమ్మకుండి పోవడం ఘోరం?**





**రాజమహేంద్రవరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఈ నెల 05 వ తారీఖున స్థానిక రామకృష్ణ థియేటర్ వద్ద సాయంత్రం ఎలుకల ధనుంజయ్ అతని కుమారుని మీద జరిగిన దాడికి నిరసనగా వై.యస్.ఆర్. సిపి జాతీయ అధికార ప్రతినిధి, రాజమండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్, మాజీ గ్రీనింగ్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, పార్టీ ముఖ్య నాయకులు మరియు పార్టీ కుటుంబసభ్యులు అలాగే బాధిత కుటుంబ సభ్యులతో బొమ్మూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది...

**భరత్ మాట్లాడుతూ మనం సభ్యసమాజం లో ఉన్నామా అడవులలో నివసిస్తున్నామా అని ఆవేదన వ్యక్తం చేశారు...**

కేవలం 200 రూపాయల కోసం రాత్రి 9.30 గంటలకు 2వ తరగతి చదువుతున్న బాలుడిని అలాగే అతని తండ్రి ఎలుకుల ధనుంజయ్ మీద కర్ర తో దాడి చేసిన తీరు పట్ల ఆవేదన వ్యక్తం చేశారు, అక్కడ ఉన్న పార్టీ నాయకులు పీట రామకృష్ణ తక్షణమే బాధితుడిని ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకుని వెళ్ళడం అక్కడ డ్యూటీ డాక్టర్ లేకపోవడం కట్టు వేసి వెళ్ళిపొమ్మనడం కనీసం తలకి దెబ్బకు %వీ=×% స్కాన్ తీయక పోవడం కనీసం ప్రైవేట్ ఆసుపత్రి కన్నా వెళ్ళమనక వదిలివేయడం సిబ్బంది నిర్లక్ష్య ధోరణి స్పష్టముగా కనిపిస్తుంది. సంతోష కరమైన వార్త ఏమిటంటే నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం అలాగే స్థానికం గా ఉండే ఈ నిందితుడు మరల బెయిల్ పైన బయటకు వచ్చి తమని ఏమి చేస్తాడో అని భయభ్రాంతులు అవుతున్నారు బాధిత కుటుంబం ఈ విషయంలో పోలీస్ వారు వాటికి తగు రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని భరత్ కోరారు... అలాగే గతంలో మోరంపూడి ఫ్లైఓవర్ శిలాఫలకం ధ్వంసం చేసిన విషయం పైన పోలీస్ శాఖ వారు తగు చర్యలు చేపట్టాలని భరత్ కోరారు...

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కాపాడండి...




**తెలివైన పేద విద్యార్థుల డాక్టర్లు అవ్వాలన్న ఆశలను నాశనం చేసే ప్రయత్నంలో చంద్రబాబు....**

**జగనన్న రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న 17 మెడికల్ కాలేజీలను కాపాడుకుందాం.....**

**ఈ దుర్మార్గపు ఆలోచన చంద్రబాబు విరమించేదాక జగనన్న పార్టీ పోరాటం ఆగదు**



**రాజమండ్రి సిటీ లో పార్టీ పిలుపు మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ చేపట్టిన ర్యాలీ లో మార్గాని భరత్ ....**

**రాజమహేంద్రవరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి సిటీ కంబాల చెరువు, లలితా జ్యూవెలరీ గాంధీ బొమ్మ వద్ద ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ నిరసిస్తూ వై. యస్.ఆర్.సి.పి పార్టీ పిలుపు మేరకు పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు, పార్టీ శ్రేయోభిలాషులు భారీ ర్యాలీ చేపట్టడం జరిగింది. తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించి వినతి పత్రం అందచేసి ర్యాలీ ని ప్రారంభించారు... ఈ ర్యాలీలో నాయకులు మహిళామణులు కార్యకర్తలు మరి ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున వందలాది బైక్ లతో పాల్గొన్నారు, ఈ ర్యాలీకి ప్రజల నుండి అనూహ్యమైన స్పందన లభించింది. దేవీ చౌక్ సెంటర్, లక్ష్మీవారపు పేట మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని రెవెన్యూ అధికారిణికి వినతి పత్రం అందచేశారు.... భరత్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం విద్యార్థుల భవిత మీద ఎంతో దూరదృష్టి ఉన్న మన జగనన్న పేద మధ్య తరగతి విద్యార్థులు మెడికల్ కాలేజీలలో చదివే విధముగా రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపట్టారు తరువాత పదవి లోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం కుట్రపూరితంగా ఆ కళాశాలలను ప్రైవేట్ పరం చేయాలని చూస్తున్నారు. దీనికి నిరసనగా జగనన్న పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో భాగముగా ఇవాళ ఈ ర్యాలీ చేపట్టామని ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుంది అని భరత్ పేర్కొన్నారు... ప్రజలకు మేలు చేయాలని ఈ ప్రభుత్వం ఆశిస్తే ప్రైవేటీకరణ ఆపాలని లేని పక్షంలో మా పోరాటం సాగుతూనే ఉంటుంది అని పేద పిల్లల చదువు కు ఆటంకం కలిగిస్తే సహించేది లేదని భరత్ తెలిపారు....



## బ్రహ్మకుమారీల ఏర్పాటు చేసిన కార్తిక వన సమర్ధనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా



**ప్రత్తిపాడు నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** పవిత్ర కార్తీకమాసం పురస్కరించుకొని ప్రత్తిపాడులోని మామిడి తోటలో బ్రహ్మకుమారీలు కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె స్వామివారి దర్శనం చేసుకుని,అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో ధ్యానం, భజనలు, ఆత్మశాంతి సందేశాలు, సత్సంగం వంటి కార్యక్రమాలు బ్రహ్మకుమారీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ సత్సంకల్పం, సత్సంగం, సత్ప్రవర్తన, సత్కర్మల ద్వారా జీవితాన్ని సన్మార్గంలో నడిపించుకోవడం అత్యంత అవసరమని చెప్పారు. ఆ విలువలను ఆచరించడం ద్వారా మనిషి జీవితంలో శాంతి, సౌఖ్యం కలుగుతుందని వివరించారు. అలాగే ప్రతి వ్యక్తి బ్రహ్మకుమారీల వలే సేవా భావంతో జీవించాలి అనీ, ప్రేమ, శాంతి, ఆత్మీయతను పెంపొందించుకోవాలని, అది ఆధ్యాత్మిక ద్వారానే సాధ్యమని సూచించారు.

## మా నాన్న ధర్మేంద్ర చనిపోలేదు.. బతికే ఉన్నారు : కూతురు ఈషా డియోల్...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ప్రముఖ నటుడు ధర్మేంద్ర మరణించినట్లు దేశవ్యాప్తంగా అనేక మీడియా సంస్థల్లో వార్తా కథనాలు వచ్చాయి. ఉదయం నుంచి సోషల్ మీడియాలో కూడా దీనిపై న్యూస్ ట్రెండ్ అవుతోంది.అయితే ఈ వార్తలు పూర్తిగా తప్పుడు ప్రచారం అని ఆయన కుమార్తె నటి ఇషా డియోల్ స్పందించారు. తన తండ్రి బ్రతికే ఉన్నాడంటూ ఆమె తన అధికారిక ఇన్ స్టా పేజీలో పోస్టు పెట్టారు. ఫ్యాన్స్ ఆందోళనలకు చెక్ పెడుతూ ఆమె ప్రస్తుతం ధర్మేంద్ర ఆరోగ్యం నిలకడగా ఉందని, క్షేమంగా ఉన్నారని అందులో వెల్లడించారు.తన తండ్రి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని భావిస్తున్నట్లు ఈషా చెప్పారు. ధర్మేంద్ర త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆమె ఈ సందర్భంగా ధన్యవాదాలు చెప్పారు. గడచిన కొన్ని రోజులుగా ముంబై బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆయన వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నట్లు కూడా అనేక వార్తలు వచ్చాయి. సోషల్ మీడియాలో, కొన్ని వార్తా కథనాల్లో ఆయన మృతిపై వచ్చిన తప్పుడు వార్తలు ఫ్యాన్ ని ఆందోళనకు ఈషా ఇచ్చిన క్లారిటీ ఫుల్ స్టాప్ పెట్టిందని చెప్పుకోవచ్చు. బాలీవుడ్ హీ-మ్యాన్ గా పిలువబడే ధర్మేంద్ర ఎన్నో గుర్తుండిపోయే పాత్రల్లో నటించి ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి: గౌరవ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు





**?నాతవరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటి సాధనకు చిన్నతనం నుంచే కృషి చేయాలని గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు పిలుపునిచ్చారు. మండలంలోని మర్రిపాలెం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంకు మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ కృష్ణారావు సుమారు రూ. 6 లక్షల విలువైన బల్లలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ అయ్యన్న గారు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ గారు మాట్లాడుతూ, దాత కృష్ణారావు ఉదారతను అభినందించారు. ఒకప్పుడు సరైన అవకాశాలు లేక తాను కాకినాడ వెళ్లి చదువుకున్నానని, నేటి తరానికి అందుబాటులో ఉన్న మెరుగైన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆడపిల్లలు చదువులో అద్భుతంగా రాణించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ?”ప్రతి విద్యార్థి డాక్టర్, ఇంజనీర్, కలెక్టర్ వంటి స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ కలను సాకారం చేసుకునే దిశగా కష్టపడాలి” అని స్పీకర్ గారు హితవు పలికారు. గ్రామాభివృద్ధి విషయంలో మర్రిపాలెం గ్రామస్థుల ఐక్యత ఆదర్శనీయమన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి పాటుపడాలని సూచిస్తూ, విద్య, వైద్య రంగాలకు తాను ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి వి రమణ, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల సొంత ఇంటికల నెరవేరుతోంది

**- షరతులులేని సంక్షేమ అమలు చేస్తున్న ప్రభుత్వం**

**- అర్బన్ రూ.14.97 కోట్ల వ్యయంతో 3097 గృహాలు**

**- క్వారీ ప్రాంతంలో పేదల ఇంటికి గృహప్రవేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా చైర్మన్ బొడ్డు, కమిషనర్ రాహుల్**





**రాజమహేంద్రవరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** పేద మధ్య తరగతి ప్రజల సొంత ఇంటికల నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. క్వారీ ప్రాంతంలోని 46వ డివిజన్ రామదాసు పేటలో ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో పూర్తి చేసిన గృహానికి బుధవారం గృహ ప్రవేశం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కమిషనర్ రాహుల్ మీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 17నెలల్లో అర్బన్లో రూ.14.95 కోట్ల వ్యయంతో 3097 గృహాలు పూర్తి చేసి లబ్దిదారులకు అందచేస్తున్నామని చెప్పారు. గతంలో ఈ గృహాలకు రూ.1.80 లక్షలు ఇచ్చేవారని, కూటమి ప్రభుత్వం మరో రూ.50 వేలు అదనంగా ఇస్తూ గృహ నిర్మాణానికి 20 టన్నుల ఇసుక ఉచితంగా అందచేస్తోందని చెప్పారు. తమ ప్రభుత్వం షరతులు లేని సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఆయన చెప్పారు. గత వైసీపీ పాలకులు ఇళ్ళ స్థలాల పేరుతో ప్రజలను మభ్యపెట్టారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు విమర్శించారు. వైసీపీ చట్టబద్ధతలేని ఆ పట్టాలకు చట్టబద్ధత కల్పించి లబ్దిదారులకు త్వరలో అందచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. పేదలకు రెండు సెంట్ల చొప్పున ఇళ్ళ స్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు త్వరలో వెలుగుబందలో పట్టాలు ఇవ్వడానికి ఉన్న అడ్డంకులు తొలగించి చట్టబద్ధత కల్పించి లబ్దిదారులకు అందచేయడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం నేడు మూడు లక్షలకు పైగా గృహాలు లబ్దిదారులకు అందచేస్తోందని చెప్పారు. అర్బన్లో రెండు సెంట్లు, రూరల్ ప్రాంతంలో మూడు సెంట్ల స్థలం లబ్దిదారులకు ఇస్తారని ఆయన తెలిపారు. అలాగే నగర పాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా కూడా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ బిర్సాముండా జయంతిని విజయవంతం చేయాలి

**బిజెపి నియోజకవర్గ కన్వీనర్ , రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు**







**కొయ్యూరు అల్లూరి జిల్లా నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 16న జిల్లా కేంద్రం పాడేరులో నిర్వహించనున్న బిర్సాముండా జయంతోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి పాడేరు నియోజకవర్గం కన్వీనర్, రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ కూడా కృష్ణారావు కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ అధ్యక్షతన కృష్ణదేవపేట అల్లూరి సీతారామరాజు పార్క్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కృష్ణారావు మాట్లాడుతూ స్వతంత్ర గిరిజన సమరయోధుడు భగవాన్ బిర్సాముండా 150వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నిర్దేశించిందన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తగు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో నిర్వహించనున్న జయంతి కార్యక్రమానికి ఒరిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని, విశిష్ట అతిథులుగా గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ హాజరుకానున్నారన్నారు. పాడేరు జూనియర్ కళాశాల మైదానంలో జనజాతి గౌరవ్ దివస్ భగవాన్ బిరసముండా 150వ జయంతి కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నేతలు జె ప్రభాకర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పద్మరాజు, సన్యాసిరావు, జిల్లా నేతల సుబ్రహ్మణ్యం అరిమెల రాజు, ఆర్ చంద్ర రావు, ఎం.చిన్న మాజీ మండలాధ్యక్షుడు అప్పలరాజు, వివిధ ధార్మిక సంస్థలు ప్రతినిధులు ఎం శ్రీను డివిడి ప్రసాద్ తదితర పలువురు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడులో పీఎంఎవై గృహ ప్రవేశాల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**లబ్ధిదారులకు తాళాలు,గృహ మంజూరు పత్రాలు అందచేసిన ఎమ్మెల్యే సత్యప్రభ**



**ప్రత్తిపాడు నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షల గృహాప్రవేశాలు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,జనసేన నాయకులు మేడిశెట్టి బాబి చేతుల మీదుగా గృహ ప్రవేశాల వేడుకను ప్రారంభించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు తాళాలు మరియు నూతన గృహ నిర్మాణం మంజూరు పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 964 మంది లబ్ధిదారుల ఇల్లు నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందని,వారందరికీ తాళాలు అందచేయడం జరిగిందన్నారు.ఏలేశ్వరం నగర పంచాయతీలో 269 ఇల్లు మంజూరు చేయడం జరిగిందని,వాటి నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.పేదలకు సొంత ఇంటి కల నెరవేర్చే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,ఎమ్మార్వో సూర్యప్రభ,ఎంపీడీఓ కుమార్ బాబు, హౌసింగ్ డిఈ సువర్ణ రాజు,రాష్ట్ర ఖాదీ,చిన్న పరిశ్రమల వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,నాయకులు యాళ్ల జగదీశ్,యర్రాబత్తుల గోవిందునాయుడు,మంతెన వెంకటరమణ,ఇళ్ల అప్పారావు, కరణం సుబ్రహ్మణ్యం,గాబు సుభాష్,చెక్కపల్లి నవీన్ తదితరులు ఇళ్ల గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న 4గురు వ్యక్తులు అరెస్ట్



**యర్రగొండపాలెం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం మండలం కొత్త గోళ్ళ విడిపి గ్రామం ఊరు శివారుల సమీపాల్లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు. వీరి వద్ద నుండి 12,300 నగదు ను సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసిన ఎర్రగొండపాలెం ఎస్సై పి చౌదయ్య , పోలీసు సిబ్బంది ఉన్నారు.

## స్వదేశానికి తిరిగి వచ్చిన ఎంపీపీ గొల్లపల్లి బుజ్జికి ఘనస్వాగతం పలికిన కూటమి నాయకులు,అభిమానులు





**ఏలేశ్వరం, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అమెరికా పర్యటన విజయవంతంగా పూర్తిచేసుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన కాకినాడ జిల్లా ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జికి మధురపూడి విమానాశ్రయం వద్ద కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు.ముందుగా ప్రత్తిపాడు,జగ్గంపేట నియోజకవర్గాల చెందిన కూటమి నాయకులు,మిత్రులు,బుజ్జి అభిమానులు భారీ కార్ల ర్యాలీతో మధురపూడి విమానాశ్రయానికి చేరుకుని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి బయటికి రాగానే భారీ గజమాలలతో పాటు పుష్ప గుచ్చాలు అందజేసి ఆత్మీయ స్వాగతం పలికారు.అనంతరం కార్ల ర్యాలీతో యర్రవరం చేరుకున్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జికి ఆయన అభిమానులు తోట చక్రధర్,చప్పా అచ్చిబాబు ఆధ్వర్యంలో ఆయన భారీ బాణసంచా కాల్పులతో ఘన స్వాగతం పలికారు.అనంతరం బుజ్జి స్వగ్రామం పెద్దనాపల్లిలో అభిమానులు,కూటమి శ్రేణులు,మహిళలతో హారతులు ఇచ్చి భారీ గజమాల వేసి ఆత్మీయ ఆలింగనాలతో అపూర్వ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సిబిఎన్ ఆర్మీ కోఆర్డినేటర్ యాళ్ల జగదీష్,ఏలేశ్వరం మండల టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ మెంబెర్ భూపాలపట్నం ప్రసాద్,నాయకులు గొంతిన సురేష్,బొదిరెడ్డి గోపి,పెంటకోట మోహన్,బస్వా ప్రసాద్,మైరాల కనకారావు,చిక్కాల లక్ష్మణరావు,పసల సూరిబాబు,పలివెల శ్రీనివాస్,పెంటకోట శ్రీధర్,రుచి రమేష్,ధనేకుల భద్రం,గంగిరెడ్ల మణికంఠ,రామిశెట్టి విష్ణు,పంపిన ప్రసాద్ తదితరులు పాల్గొని స్వాగతం పలికారు.

## చందోలు పోలీస్ స్టేషన్ లో రికార్డులు తనిఖీ

**డి ఎస్ పి జి.రామాంజనేయులు**





**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా పిట్టల వాని పాలెం మండలం లోని చందోలు పోలీస్ స్టేషన్ లో బుధవారం డి ఎస్ పి రామాంజనేయులు తనిఖీలు రికార్డులు తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనను పోలీస్ స్టేషన్ ఎస్ ఐ మర్రి శివకుమార్ క్రోటన్ మొక్క అందజేసి సిబ్బందితో కలిసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు డి ఎస్ పి రమానంజనేయులు సంవత్సర కాలంలో ఇక్కడి పరిణామాలు ఏ విధంగా ఉన్నాయో క్షుణ్ణంగా రికార్డులను పరిశీలన చేశారు ప్రజల రక్షణ కోసం తీసుకుంటున్న జాగ్రత్తలు తెలుసుకున్నాం అన్నారు నిత్యం రహదారి ప్రమాదాలు జరగకుండా తీసుకునే చర్యలు పై వివరణ కోరడం జరిగిందని తనిఖీల్లో చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ మర్రి శివకుమార్ పని తీరు విధి నిర్వహణ చాలా బాగుంది అన్నారు మండల ప్రజలు ఎస్సై పని తీరు పై అభినందనలు వెల్లువ తెలపటం ఒక శుభపరిణామం అన్నారు

## గండేపల్లి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్




**కాకినాడ జిల్లా గండేపల్లి నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన జాస్తి ధర్మారావు ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని, సింగరంపాలెం గ్రామానికి చెందిన బోళ్ల పుల్లయ్య ఇటీవలే మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆయన వెంట గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, క్లస్టర్ ఇంచార్జ్, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, చింతమనేని చంటిబాబు, ఉండవల్లి బుల్లియ్య, గద్దె అబ్బన్న, కంటే వసంతరావు, పోతుల బుల్లియ్య, జాస్తి రాధాకృష్ణ, దాసరి ధనయ్య, చందర్రావు, దొరబాబు, పాలకుర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పీపీపీతో రాష్ట్రానికి అదనంగా 220 మెడికల్ సీట్లు

- పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందుబాటులోకి
- రెండేళ్లలోనే 1750 మెడికల్ సీట్లు లభ్యం
- ఫీజులు, రిజర్వేషన్లకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** జగన్ ప్రభుత్వ విధానం కన్నా కూటమి ప్రభుత్వ పీపీపీ విధానం వల్ల మన రాష్ట్ర విద్యార్థులకు అదనంగా 220 మెడికల్ సీట్లు వస్తాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇందులో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 110 సీట్లు పేద, మధ్య తరగతి విద్యార్థులకు అదనంగా పెరుగుతాయని పేర్కొన్నారు. అలాగే రెండేళ్ల లోనే పది మెడికల్ కాలేజీల నిర్మాణాలు, వైద్య సిబ్బంది నియామకాలు పూర్తి అయి 1750 మెడికల్ సీట్లు మన రాష్ట్ర విద్యార్థులు త్వరగా పొందుతారని, జగన్ చేసినట్టు చేస్తే ఈ 1750 సీట్లు పొందాలంటే 15 ఏళ్లు ఎదురు చూడాలన్నారు. పీపీపీ విధానంలో నిర్మించే ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్య సేవలు పేదలు పొందుతారని, రిజర్వేషన్లు, ఫీజులకు ప్రభుత్వ విధానాలే కొనసాగుతాయి. 1995 - 2004 మధ్య చంద్రబాబు ప్రభుత్వం జిల్లాకొక మెడికల్ కాలేజీ, రెవిన్యూ డివిజన్ కొక ఇంజనీరింగ్ కాలేజీ స్థాపించారు. అందువల్లనే నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో 18, ప్రైవేట్ రంగంలో 18, మొత్తం 36 మెడికల్ కాలేజీలు మన రాష్ట్రంలో నడుస్తున్నవి. దీనివల్ల రాష్ట్రంలో పేద విద్యార్థులు ఎక్కువమంది డాక్టర్లు కాగలిగారని వివరించారు. రాష్ట్రంలో వైద్యుల కొరత ఎక్కువ కాకుండా ఉండేందుకు దోహదపడిరది. కేవలం ప్రభుత్వంపైనే ఆధారపడితే వైద్యుల కొరత తీవ్రంగా ఉండేది. అలాగే నేడు ప్రతి నలుగురు ఎన్ఆర్ఐలలో ఒకరు తెలుగువారు ఉన్నారంటే అందుకు కారణం ఆనాడు చంద్రబాబు అమలు చేసిన హైబ్రిడ్ విధానమే కారణమని తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాలు పొందిన మన డాక్టర్లు, ఇంజనీర్లు వేలకోట్లు తమ తల్లిదండ్రులకు, తోబుట్టువులకు పంపిస్తున్నారు. కొందరు విదేశాల్లో డబ్బు సంపాదించి మన రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించి వేలాది ఉద్యోగాలు కల్పించారు. ఇదంతా చంద్రబాబు హైబ్రిడ్ విధానాలవల్లే సాధ్యమైంది. చైనా, వియత్నాం హైబ్రిడ్ విధానాలు అమలుచేసి ఆ దేశాలు సంపన్న దేశాలుగా అభివృద్ధి అయ్యాయి. నార్త్ కొరియా, క్యూబా పిడివాదంతో హైబ్రిడ్ విధానాలు అవలంబించనందున వెనకబడిపోయాయని పేర్కొన్నారు.

**మెడికల్ కాలేజీలపై జగన్ మొసలి కన్నీళ్లు :** జగన్ విధానం రెంటికీ చెడ్డ రేవడిగా ఉందని, 2014-19 మధ్య చంద్రబాబు పాలనలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 15శాతం కేంద్ర కోటా పోగా మిగిలిన అన్ని మెడికల్ సీట్లు ప్రభుత్వ(కన్వీనర్) కోటా లోనే ఉండేవని, రూ.10వేల ఫీజు చెల్లిస్తే సరిపోయేదని, ఈ విధానాన్ని జగన్ మారుస్తూ జీఓ 107,108,133 విడుదల చేసి 50శాతం మెడికల్ సీట్లు ప్రైవేటుకు కేటాయించారని, ఫీజులు కూడా భారీగా పెంచారని, సెల్ఫ్ ఫైనాన్స్ కేటగిరికి రూ.12 లక్షలకు పెంచారని, ఎన్నారై కేటగిరి ఫీజు రూ. 20 లక్షలకు పెంచారని, ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో సగం సీట్లు ప్రైవేటుకు కేటాయించింది జగన్ ప్రభుత్వమేనని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొత్తగా చేసింది ఏమీలేదని, మెడికల్ కాలేజీల సీట్లు ప్రైవేటీకరించిన జగన్ నేడు కార్చేది మొసలి కన్నీరు మాత్రమేనని, జగన్ విధానంలో 50శాతం సీట్లు ప్రైవేటుకు పోవడమే కాక మరో 15 శాతం సీట్లు కేంద్ర కోటాలో ఇతర రాష్ట్రాలకు పోతాయని ఈ విధంగా రెంటికి చెడ్డ రేవడి చేశారని మండిపడ్డారు. పీపీపీ విధానంలో కేంద్ర కోటాలో 15 శాతం ఇతర రాష్ట్రాలకు ఇవ్వాల్సిన పనిలేదన్నారు. 10 మెడికల్ కాలేజీల్లో అదనంగా మన రాష్ట్ర విద్యార్థులకు ప్రభుత్వ కోటాలో అదనంగా 110 సీట్ల తోపాటు ప్రైవేటు కోటాలో మరో 110 సీట్లు మొత్తం 220 సీట్లు పెరుగుతాయన్నారు. మెడికల్ సీట్లు మన రాష్ట్ర విద్యార్థులకు పెరగడం ముఖ్యంగాని ఎవరు నిర్వహణ చేస్తారనేది ముఖ్యం కాదన్నారు. పీపీపీ విధానంలో కూడా 50 శాతం మెడికల్ సీట్లు ప్రభుత్వ(కన్వీనర్)కోటా లోనే ఉంటాయని, జగన్ ప్రైవేటుకు కేటాయించిన సీట్లే పీపీపీ విధానంలో ప్రమోటర్ భర్తీ చేస్తారని, పీపీపీ కాలేజీల యాజమాన్య హక్కులున్నీ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఉంటాయని, రిజర్వేషన్లకు ప్రభుత్వ నిబంధనలే అమలు జరుగుతాయని, 33 ఏళ్ల తర్వాత వాటి నిర్వహణకూడా ప్రభుత్వ స్వాధీనమవుతుందని వివరించారు. కరెంట్ కోతలు నివారించుటకు గతంలో పీపీపీ విధానంలో జేగురుపాడు విద్యుత్ ప్లాంట్ ను నిర్మించడమైందని, నేడు 33 ఏళ్లు పూర్తి అయినందున అది తిరిగి ప్రభుత్వ స్వాధీనమైందని గుర్తు చేశారు. జగన్ పాలనలో గంగవరం పోర్టును ప్రైవేట్ వారికి అమ్మి వేశారని, విశాఖ స్టీలు ప్లాంటు భూములు అమ్మి వేయమని కేంద్రానికి జగన్ సలహా ఇచ్చారని, మెడికల్ సీట్లు ప్రైవేటీకరించింది కూడా జగనేనని తెలిపారు. ఇప్పుడు జగన్ కారుస్తున్నది మొసలి కన్నీళ్లు మాత్రమేనని తెలిపారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర నిధులు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయని జగన్ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రూ.8,480కోట్లు ఖర్చు చేస్తేనే అవి పూర్తి అయి ఉండేవి. కానీ ఐదేళ్ల పాలనలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.1550 కోట్లు మాత్రమే. ఇందులో ఒక రూపాయి కూడా రాష్ట్ర నిధులు జగన్ ఖర్చు చేయలేదు. ఖర్చు చేసిన రూ.1550 కోట్లు పూర్తిగా కేంద్ర నిధులే. పీజీ మెడికల్ సీట్ల కోసం కేంద్రం ఇచ్చిన 700 కోట్లు కూడా దారి మళ్లించి స్పెషలిస్టు వైద్య విద్యకు నష్టం చేశారు. ఐదేళ్ల పాలనలో 18 శాతం మాత్రమే మెడికల్ కాలేజీల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. ఈ వాస్తవానికి విరుద్ధంగా 17 కాలేజీలు నిర్మించినట్లుగా అబద్దాలు చెబుతున్నారు. క్లాసులు ప్రారంభమైన 5 కాలేజీల్లో కూడా అరకొర సౌకర్యాలే కల్పించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై జగన్ అభివృద్ధి.. సంక్షేమ పథకాలకు కోత పెట్టి మెడికల్ కాలేజీలు నిర్మించాలా..? అని ప్రశ్నించారు.

**జగన్ పాలనలో వైద్య ప్రమాణాలు 10 వ స్థానానికి దిగజారింది నిజం కాదా? :** నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం వైద్య, ఆరోగ్య ప్రమాణాల్లో చంద్రబాబు పాలన (2014 -19) లో 4 వ స్థానంలో ఉన్న ఏపీని, జగన్ పాలన (2019-2024)లో 10 వ స్థానానికి దిగ జార్చింది నిజమని ఆ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. ఆరోగ్య సేవలు గొప్పగా అందించాననే జగన్ మాటలు శుద్ధ అబద్దాలు మాత్రమేనని, విషపూరిత మద్యం ప్రభుత్వ షాపుల ద్వారా సరఫరా చేసి 35 లక్షల మంది పేదల ఆరోగ్యాలు పాడుచేశారని మండిపడ్డారు. వారి లివర్, కిడ్నీలు, మెదడు దెబ్బతిని సుమారు 30 వేల మంది మరణించారని పేర్కొన్నారు. జగన్ పాలనలో సరఫరా చేసిన మద్యంలో విషపూరిత కెమికల్స్ ఉన్నాయని చెన్నై, బెంగుళూరు, చివరకు అమెరికా ల్యాబ్స్ కూడా స్పష్టం చేశాయన్నారు. వీటిపై జగన్ ప్రభుత్వం తగు తనిఖీలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. నేడు కూటమి ప్రభుత్వంలో కల్తీ మద్యంపై ఒకటి, రెండుచోట్ల ఆరోపణలు వస్తే వెంటనే బాధ్యులపై కేసులు నమోదు చేసి, వారిని అరెస్టు చేయడమైంది. నాణ్యత పరీక్షల కోసం ఎక్సైజ్ సురక్ష యాప్ ను వినియోగదారులకు అందించడమైందని, నాణ్యతాప్రమాణాల కోసం 13 రకాల పరీక్షలు చేస్తున్నారని, ఇలా జగన్ ప్రభుత్వం ఎందుకు చేయలేదు అని ప్రశ్నించారు. కల్తీ మద్యానికి జంగారెడ్డిగూడెంలో 27 మంది పేదల ప్రాణాలు పోయారని, బాధ్యులపై చర్యలు తీసుకోకపోగా సమర్థించారని మండిపడ్డారు. విజయవాడలో కల్తీ మద్యం వల్ల 6 మంది ప్రాణాలు పోయినా బాధ్యుడ్కైన వైకాపా నేత మల్లాది విష్ణుపై చర్యలు తీసుకోలేదన్నారు. పీపీపీ విధానంలోనే మెడికల్ సీట్లు పెరుగుతాయన్నారు. త్వరగా కాలేజీ నిర్మాణాలు పూర్తవుతాయని, ఆస్పత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని, రెండేళ్లలోనే 1750 మెడికల్ సీట్లు మన విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయని, స్వార్థ రాజకీయ ప్రయోజనం కోసం జగన్ ముఠా అబద్ధపు ప్రచారాలతో అలజడి రెచ్చగొట్టే కుట్రలు చేస్తోందని, ఈ కుట్రల్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్రను సాధించుకుని తెలుగువారు దేశంలో అగ్రస్థానంలో నిలబడాలన్నారు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్.

## శ్రీ సాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు సాక్షిగణపతిస్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షిగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. ఈ ఉదయం సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షిగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## ప్రజలందరికీ పక్కా ఇళ్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం.

**రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎంవివి ప్రసాద్.**



**కొయ్యూరు, అల్లూరి జిల్లా నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి పక్కా ఇళ్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మరియు మాజీ జిసిసి ఛైర్మెన్ ఎంవీవీ ప్రసాద్ అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కొయ్యూరు మండలం డౌనూరు పంచాయితీ బచ్చింత గ్రామంలో ఏంపీపీ బడుగు రమేష్ బాబు, ఎంపీడీవో జీవిడి ప్రసాద్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఎంవివి ప్రసాద్, స్థానిక సర్పంచ్ పొట్టిక భవానీ, గృహ నిర్మాణ శాఖ ఏ ఈ ఆధ్వర్యంలో బుదవారం నూతనంగా నిర్మించిన 5 గృహాలను ప్రారంభోత్సం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సొంత ఇళు లేని వారందరికి పక్కా ఇళ్లు ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం అని ఆయన అన్నారు. ఎంపీపీ రమేష్ బాబు మాట్లాడుతూ మారుమూల నున్న నిరుపేదలకు సైతం ఇళ్ళు నిర్మించుకునే అవకాశం కల్పించటం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏ ఈ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అర్హులందిరి ఇళ్లు మంజూరు చేయనున్నట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిల్డ్ అధికారి గోవిందరావు, సర్పంచ్ భవానీ, టీడీపీ మండల మహిళ నాయకురాలు బొనంగి సత్యవతి, పలువురు టీడీపీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణ చేస్తే ఆమరణ దీక్ష చేస్తానన్నా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ టీ.కే విశ్వేశ్వర రెడ్డి,





**రాజమహేంద్రవరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ చేస్తే ఆమరణ దీక్ష చేస్తానని ఈ విషయంలో వైసిపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని ధ్వజమెత్తారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ టి కె విశ్వేశ్వర రెడ్డి. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సత్యనారాయణ ను కలిసి కాంగ్రెస్ శ్రేణులు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా హాస్పిటల్ లో పేదలకు ఎదురౌతున్న సమస్యలను దృష్టిలో పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ టి కె విశ్వేశ్వర రెడ్డి ఆసుపత్రి వద్ద మాట్లాడుతూ రాజమండ్రి మెడికల్ కాలేజీ ఇప్పటికే ప్రారంభమైందని ఇది తిరిగి ప్రైవేట్ చేయడం జరగదని కానీ రాజమండ్రి సిటీ వైసిపి ఈ అంశంలో ప్రజలను తప్పుదారి పట్టించేలా ప్రచారం చేస్తుందని ఇది అంతా గమనించాలని కోరారు. రాజమండ్రి సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పేద రోగులు అనేక బాధలు పడుతున్నారని వారి సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ రాజమండ్రి సిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పట్నాల శ్రీనివాస్ , నిడదవోలు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మేడవరపు భద్రం దొర, కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్, కాంగ్రెస్ నేతలు బెజవాడ రంగారావు, దేవత సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ర్యాలీకి ప్రజల నుండి అనూహ్యమైన స్పందన...

**పేద విద్యార్థుల డాక్టర్లు అవ్వాలన్న ఆశలను నాశనం చేసే ప్రయత్నంలో చంద్రబాబు....**



**రాజమహేంద్రవరం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** జగనన్న రాష్ట్ర వ్యాప్తంగా నిర్మిస్తున్న 17 మెడికల్ కాలేజీలను కాపాడుకుందాం ఈ దుర్మార్గపు ఆలోచన చంద్రబాబు విరమించేదాక జగనన్న పార్టీ పోరాటం ఆగదు రాజమండ్రి సిటీ లో పార్టీ పిలుపు మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ చేపట్టిన ర్యాలీ లో మా జాతీయ అధికార ప్రతినిధి శ్రీ మార్గాన్ని భరత్ రామ్ గారి ఆధ్వర్యంలో జరిగిన భారీ బైక్ ర్యాలీ విభాగం దేవీ చౌక్ సెంటర్, లక్షివారపు పేట మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయానికి చేరుకుని రెవెన్యూ అధికారిణికి వినతి పత్రం అందచేశారు.... కార్యక్రమంలో పాల్గొన్న రాజమండ్రి అర్బన్ మైనార్టీ సిటీ మైనార్టీ సెల్ అధ్యక్షులు. ఎండి. ఆరిపుల్లా ఖాన్. సిటీ జనరల్ కమిటీ ప్రధాన కార్యదర్శి. ఎండి షబ్బీర్. ఏడవ వార్డు. ఇంచార్జ్. సయ్యద్ గౌస్ మొహిద్దిన్. మాజీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్.ఎండి. ఆరిఫ్.స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్. షేక్ నిజం. సీనియర్ నాయకులు. ఎండి. కరీం ఖాన్. బడే ఖాన్. ఎస్కే మస్తాన్. సయ్యద్ అల్తాఫ్. రమీజ్ . ఖలీల్. అక్తర్. జబ్బర్ హుస్సేన్. చోటు. సాదిక్. సోషల్ యాక్టివిటీ సభ్యులు. అమీర్ పాషా. తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

**వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు**






**ప్రత్తిపాడు నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ముద్రగడగిరి ఆధ్వర్యంలో ప్రత్తిపాడు లయన్స్ క్లబ్ నుండి ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జీవో రద్దు చేయాలని భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రతిపాడు తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు ముద్రగడగిరి మీడియాతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేయడం జరుగుతుందని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ అనేక పథకాలు పెట్టి లక్షలాది మందికి రాష్ట్ర ప్రజలకు సేవ చేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే చెల్లుతుందని రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తెచ్చిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. లక్షలాది కోట్లు అమరావతికి ఎలా ఖర్చు చేస్తున్నారని ప్రశ్నించారు కూటమి ప్రభుత్వం 140 హామీలు ఇచ్చారు నెరవేర్చిన దాకనాలు ఎక్కడ లేవు 10 కోట్ల హెరిటేజ్ కంపెనీలపై అప్పు చేసి పెడుతున్నారని మండిపడ్డారు. మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపే వరకు వైసీపీ పార్టీ తరపున పోరాటం చేస్తామన్నారు.

# గోమంగి మండలం ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

**గోమంగి మండలం ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలి.**

**కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ మెంబర్ పాచిపెంటచిన్నస్వామి విజ్ఞప్తి.**





**నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** గోమంగి నూతన మండలం ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. పిసిసి డెలిగేట్ మెంబర్ పాచిపెంట చిన్నస్వామి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: పెదబయలు మండలాన్ని కేంద్ర బిందువుగా ఉన్న గోమంగిని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే గోమంగి ఆనుకుని ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలు 17 పంచాయితీలు అభివృద్ధి చెందుతుందని, దశాబ్దాల కాలాల నుండి గోమంగి మండలం ఏర్పాటు చేయాలని రాజకీయ పార్టీలకు,సంఘాలకు అతీతంగా ప్రజలు పోరాటాలు నిర్వహిస్తున్నారని, మండలం ఏర్పడితే విద్యా,వైద్యం,విద్యుత్, రోడ్లు, మరింత అభివృద్ధి చెందుతుందని, మేం కూడా ఆ ప్రాంతాల్లో అనేకమార్లు పర్యటించడం జరిగింది. పెదబయలు మండలం ఒరిస్సా బోర్డర్ కు ఆనుకొని ఉండడంతో మండలం మొత్తం పంచాయతీలో గోమంగి పంచాయతీ వైపే ఆనుకుని ఉందని అభివృద్ధికి అమడ దూరంలో ఉన్న గోమంగి మండలం కావాలని చుట్టుపక్కల ప్రజలు చేస్తున్నా న్యాయబద్ధమైన పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం గోమంగి మండలం ఏర్పాటు చేస్తున్నట్టు ప్రతిపాదించిందని, అయితే దీన్ని అడ్డుకునే ప్రయత్నాలు కొంతమంది చేస్తున్నారు. గోమంగి మండలం రాకుండా అడ్డుకోవడం అంటే గోమంగి లింగేటి బొంగరం పోయిపల్లి జంగూడ. ఇంజరి లక్ష్మీపేట గిన్నెలకోట తదితరఆ 17 పంచాయితీల అభివృద్ధిని అడ్డుకోవడమేనని, పార్టీలకు సంఘాలకు అతీతంగా పోరాటం చేస్తున్న గోమంగి ప్రాంత ప్రజలకు, ఆ పోరాటాలకు మద్దతిచ్చి సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మండలం ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేస్తారు ఈ కార్యక్రమంలో ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ తెలగంజి సోమేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి శెట్టి భగత్ రామ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డుంబరి దామోదర్ కొర్ర కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి లాంటి పార్టీ అధికారంలో ఉంటేనే బిడ్డలైన కార్యకర్తల భవిష్యత్ కు తిరుగుండదు : ప్రత్తిపాటి

**మన నాయకుడి కష్టం.. కృషిలోనే రాష్ట్ర భవిష్యత్.. పార్టీ భవిష్యత్ ఇమిడిఉన్నాయనే నిజాన్ని ప్రతి కార్యకర్త గుర్తించాలి**

**ప్రభుత్వ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, రాష్టానికి వస్తున్న పెట్టుబడులపై విస్తృత ప్రచారం జరగడం లేదనే అసంతృప్తితో అధినేత ఉన్నారు.**

**చంద్రబాబు కష్టాన్ని గుర్తించి, వ్యక్తిగత అభిప్రాయాలు, అసంతృప్తులు పక్కనపెట్టి, సుదీర్ఘ లక్ష్యం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం**

**నియోజకవర్గస్థాయి మండల, క్లస్టర్, బూత్, యూనిట్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి**









**చిలకలూరిపేట నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** తల్లి లాంటి పార్టీ అధికారంలో ఉంటే ఎప్పటికైనా బిడ్డల్లాంటి కార్యకర్తలకు తప్పక న్యాయం జరుగుతుందని, వారి భవిష్యత్ కు తిరుగు ఉండదని, ఈ సత్యాన్ని టీడీపీ కార్యకర్తలు, నాయకులు విధిగా గ్రహించాలని, మన నాయకుడు చంద్రబాబు మన పనితీరు సరిగా లేదని బాధపడుతున్నారని, చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కేడర్ చురుగ్గాలేదనే అసంతృప్తితో అధినేత ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో జరిగిన నియోజకవర్గస్థాయి మండల, పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ, వార్డు కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథి హోదాలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిశీలకురాలు దాసరి ఉషారాణితో కలిసి తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రత్తిపాటి.. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతర కేక్ కటింగ్ చేసి వివిధ హోదాల్లోని నాయకుల ప్రమాణ స్వీకారం అనంతరం పార్టీశ్రేణుల్ని ఉద్దేశించి కీలకోపన్యాసం చేశారు. తెలుగుదేశంతో పాటు మిత్రపక్షాలైన కూటమిపార్టీలను గౌరవించాలని, అప్పుడే మన నాయకుడు రాష్ట్రం కోసం, ప్రజల కోసం పడుతున్న శ్రమకు సార్థకత చేకూరుతుందని ఈ విషయాన్ని పార్టీ శ్రేణులు గుర్తించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తల్లో అసంతృప్తి ఉన్నమాట వాస్తవమేనని, కానీ ఎక్కడ లోపముందో వారు కూడా గమనించాలన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు, భేషజాలతో పార్టీకి నష్టం కలిగించే ఆలోచనల్ని అందరూ విడనాడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు నాయకుడి కష్టాన్ని గుర్తించకుండా స్వప్రయోజనాలతో వ్యవహరిస్తున్నారన్నారు. ఇదే విధానం కొనసాగితే శ్రేణులతో పాటు పార్టీకి కూడా నష్టం వాటిల్లుతుందన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పినట్టు కూటమిప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటే, మూడు పార్టీల శ్రేణులకు ఎనలేని మేలు కలుగుతుందన్నారు.

**ప్రాధాన్యత అంశాల కోసం అసంతృప్తి, అసమ్మతి సరికాదు..**

పదవులు ఉన్నా లేకున్నా ఐక్యత చాలా ముఖ్యమన్న ప్రత్తిపాటి. ప్రతిపక్ష పార్టీ చేస్తున్న విషప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో కూడా పట్టుదలతో పనిచేయాలన్నారు. చంద్రబాబు, లోకేశ్ లు దేశంలో ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్టానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు రేయింబవళ్లు తీవ్రంగా శ్రమిస్తోంది మన భవిష్యత్, రాష్ట్ర భవిష్యత్ కోసమేననే నిజాన్ని అందరూ అంగీకరించాలన్నారు. వయసును, ఆరోగ్యాన్ని ఖాతరు చేయకుండా ఆయన ఎవరికోసం కష్టపడుతున్నారో తెలుసుకోకపోతే మొదటికే మోసం వస్తుందన్నారు. మూడుపార్టీలు అధికారంలో ఉన్నప్పుడు పదవుల సర్దుబాటులో చిన్నచిన్న అసంతృప్తులు ఉంటాయని, ఈ రోజు కాకుంటే రేపైనా న్యాయం జరుగుతుందనే నమ్మకంతో పనిచేయాలి గానీ, అసంతృప్తి, అసమ్మతితో వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు.

**సోషల్ మీడియాలోనూ వైసీపీకి చెక్ పెట్టి పైచేయి సాధించాలి..**

ఈ ఐదేళ్లలో చిలకలూరిపేట నియోజకవర్గంలో ఇది లేదు అనే విధంగా అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో ఉన్నట్టు చెప్పిన ప్రత్తిపాటి, ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్య వీడిపోతే, అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఏపీనే టాప్ లో ఉందన్న ప్రత్తిపాటి. తల్లికి వందనం సహా అధినేత సమర్థంగా అమలుచేస్తున్న పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తే, ఓటు బ్యాంకు పెంచుకోవడం పెద్దకష్టం కాబోదన్నారు. గత ఎన్నికల్లో నమోదైన ఓట్ షేర్ కంటే అదనంగా 10 శాతం పెరిగేలా ప్రతి కార్యకర్త, నాయకుడు విధిగా ప్రజలతో మమేకం కావాల్సిందేనని, ముఖ్యంగా పేదల సేవలో (పింఛన్ల పంపిణీ) కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిందేనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. టీడీపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించడంతో పాటు.. సోషల్ మీడియాలో వైసీపీ దుష్ప్రచారానికి చెక్ పెట్టడంలో మనదే పైచేయి అయ్యేలా మైండ్ కి పనిచెప్పాలన్నారు. పార్టీఆదేశాలు ఇవ్వకముందే వ్యక్తిగత అంశాల జోలికి పోకుండా, దుష్ప్రచారం చేయకుండా కేవలం పార్టీ ప్రజలకు చేస్తున్న మంచినే ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేసుకుంటూ ఎప్పటికప్పుడు నియోజకవర్గానికి వీలైనన్ని నిధులు సాధించే ప్రయత్నం చేస్తున్నట్టు ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమానికి విచ్చేసిన పసుపు శ్రేణులకు భోజన ఏర్పాట్లు చేయించిన ప్రత్తిపాటి... వారితో మాట్లాడుతూ అక్కడే భోజనం చేశారు.

## ఏవో సుధా మాధురి ఆధ్వర్యంలో చిరు ధాన్యాల సాగుపై రైతులకు అవగాహన



**నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** చిరుధాన్యాల సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలని రైతు శిక్షణా కేంద్రం ఏడిఏ మాల కొండయ్య అన్నారు. బుధవారం జగపతినగరం గ్రామంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి అధ్యక్షతన చిరుధాన్యాలు,వాటి ఆధారిత ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు శిక్షణా కేంద్రం ఏ డి ఏ మాలకొండయ్య,ఏఓ సంజీవ్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిరుధాన్యాలు వేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించారు. ఏఓ సంజీవ్ మాట్లాడుతూ భూసారం పెరుగుతుందని,చిరు ధాన్యాల ఉత్పత్తులకు ప్రస్తుతం మార్కెట్లో మంచి గిరాకీ ఉందని,కాబట్టి రైతులకు తప్పనిసరిగా పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి నాగం సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుతం వరి కోతలు అవుతున్నందున రైతులందరూ ధాన్యాన్ని బాగా ఆరబెట్టుకోవాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆకుల సురేష్,గ్రామ వ్యవసాయ సహాయకులు రమ్య,మంజుష,మణికంఠ,పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఏకలవ్య, కాలేజీ విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ

**పాండు కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరు పాండురాజు**



**కొయ్యూరు అల్లూరు జిల్లా నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** చింతపల్లి ఏకలవ్య పాఠశాల కళాశాల విద్యార్థులకు సెల్ఫ్ డిఫెన్స్ పై శిక్షణ తరగతులను కళాశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాండు కరాటే అకాడమీ ఇంటర్నేషనల్ కోపంగా క్లబ్ జిపిఎన్ ట్రాక్టర్ ఎగ్జామినల్ పాండురాజు పర్యవేక్షణలో కరాటే సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవకాశాన్ని కల్పించిన కళాశాల ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ కు బాకూరు పాండురాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కరాటే ఇన్స్ట్రక్టర్ మొట్టడం సత్య సురేష్ కుర్ర గణేశు పాఠశాల కళాశాల సిబ్బంది కరాటే విద్యార్థులు పాల్గొన్నారు

## తెలుగు యువత అధ్యక్షుడు మార్పు ఆనంద్ జన్మదిన వేడుకలు

**వేడుకల్లో దగ్గు మల్లి రాణి**



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల మండలం తెలుగు యువత మండల అధ్యక్షుడు మార్పు ఆనంద్ జన్మదిన వేడుకలను బుధవారం బంధుమిత్రులతో కలిసి జరుపుకున్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బాపట్ల పార్లమెంట్ మహిళా అధికారి కార్యదర్శి దగ్గు మల్లి రాణి బొకే పుష్పగుచ్ఛం అందజేశారు జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న ఆనంద్ కు మహిళ కార్యదర్శి దగ్గు మల్లి రాణి కేక్ ను తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు

## కొత్తపేటలో ఆలమూరు తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారం, ఘనంగా నేతలకు సత్కారం





**ఆలమూరు, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ కేంద్రం కొత్తపేటలోని కాపు కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలమూరు మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, ఎంపీపీ వైస్ చైర్మన్ మరియు ఆలమూరు గ్రామ ప్రధాన కార్యదర్శి కేత రాంబాబులతో యూనిట్ ఇన్చార్జి మాజీ జెడ్పీటీసీ రామానుజుల శేషగిరిరావు, క్లస్టర్ ఇన్చార్జులు ఈదల సత్తిబాబు,వంటిపల్లి సతీష్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు భావన ప్రసాద్ తో పాటు పార్టీకి చేసిన విశేష సేవలను గుర్తించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీ వెన్నెముక అని పేర్కొన్నారు. కొత్తపేట తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బండారు సంజీవ్ మాట్లాడుతూ, "కార్యకర్తలే పార్టీ బలం, బలగం. ప్రతి కార్యకర్తకు యువ నాయకులు నారా లోకేష్ నాయకత్వంలో గుర్తింపు లభిస్తుంది" అని తెలిపారు. పార్టీ అధినేత, ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మార్గదర్శకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. వాసిరెడ్డి రాంబాబు, ఆకుల రామకృష్ణతో పాటు నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఆలయప్రాంగణములోని వీరభద్రస్వామికి విశేష పూజలు



**శ్రీశైలం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి జ్వాలావీరభద్రస్వామివారికి విశేషపూజలనునిర్వహిస్తోంది. ఆలయప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది. కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది. ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి జరుగుతుంది. కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమంనిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను నిర్వహించబడుతుంది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ,గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడుతుంది.

## శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు










**శ్రీశైలం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగావెంకట అన్నమాచార్య సేవాట్రస్ట్, విశాఖపట్నం వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వాతాపి గణపతిం, విఘ్నరాజం, నాగేంద్రహారాయ, భో..శంభో భవ్య, గీతిక, సాహితీ, దీపశ్రీ తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## విశాఖలో దొరికిన గోమాంసం యజమాని సుబ్రహ్మణ్యం గుప్తానా స్నేహితుడు...

**బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ**



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** విశాఖపట్నంలో గోమాంసం దొరికిన యజమాని సుబ్రహ్మణ్యం గుప్తా నా అనుచరుడు కాదు.. నా స్నేహితుడు అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుప్తాతో పాటు కలిసి నేను షటిల్ ఆట ఆడుతూ ఉంటాను విశాఖలో అతనికి చెందిన కోల్డ్ స్టోరేజ్ లీజుకు ఇచ్చాడు వారు గో మాంసం నిల్వ చేస్తారని ఆయనకి తెలీదు అటువంటి వ్యాపారాలకు ఎవరూ ఇవ్వరు గో మాంసం నిల్వ చేశారని తెలిసిన తర్వాత మాంసం కాల్చి వేయమన్నాడు గో మాంసం నిల్వ చేసిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు నాకు ఆ వ్యాపారంలో భాగస్వామ్యం ఉందని ప్రచారం చేస్తున్నారు నా వ్యాపారాలు నాకు ఉన్నాయి అవి చూసుకుంటే చాలు ఇంకొకరి వ్యాపారాల్లోకి వెళ్ళను నేను ఏ వ్యాపారం చేసిన నీతిగా నిజాయితీగా ధర్మంగా చేస్తా తప్పు ఎప్పుడూ చేయను

## ఆదివాసీ గ్రామాల్లో నూతన గృహప్రవేశ కార్యక్రమం.





**అనంతగిరి, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** గృహ నిర్మాణ సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఇల్లులు గృహప్రవేశాలలో భాగంగా అనంతగిరి మండలంలో కొత్తూరు పంచాయతీలో బెద్దగూడ గ్రామంలో బురిడి భాగ్యవతి లాజర్ వారి ఇంటిని గృహప్రవేశ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతగిరి జెడ్పిటిసి దీసారి గంగరాజు,ఎంపీటీసీ మూతబోయిన సన్యాసి నాయుడు,అనంతగిరి తహసిల్దార్ వీరభద్ర చారి,హౌసింగ్ ఏఈ ప్రధాని ఆశిష్ భార్గవ్,వర్క్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు,వార్డు మెంబర్లు కూటమి నాయకులు లబ్ధిదారులు హాజరయ్యారు.

## విధులకు డుమ్మా కొడుతున్న టీచర్స్ పై శాఖపరమైన చర్యలు

**-కె.బాలాజీ,మండల విద్యా శాఖ అధికారి.**



**అనంతగిరి, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** విధులకు వెళ్ళని ఉపాధ్యాయులకు శాఖ పరమైన చర్యలు తప్పవని అనంతగిరి మండల విద్యాశాఖ అధికారి కె. బాలాజీ అన్నారు. ఇటీవల ఎంపీపీ పాఠశాలలకు చెందిన బుడ్డి గరువు, చింతలపాలెం స్కూల్స్ ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడుతున్నట్టు పత్రికలలో వార్తలు వచ్చయన్నారు, ఈ విషయాన్ని ఆన్లైన్ లో ఇద్దరు టీచర్స్ ను వివరణ తీసుకోవడం జరిగిందన్నారు. మరో సారి పాఠశాల తనిఖీ లో డుమ్మా కొట్టినట్టు తెలిస్తే ఆయా ఉపాధ్యాయులపై జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సోమేపల్లి రాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది




**త్రిపురాంతకం నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం సోమేపల్లి , రాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. వరి పంట కు అగ్గి తెగులు సోకుతున్నట్లు అగ్గి తెగులు గుర్తించడం జరిగింది. వాతావరణం చల్లగా ఉండటం వల్ల రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గడం వలన అగ్గి తెగులు వస్తుందని తెలియజేశారు. ఈ అగ్గి తెగులు 20 నుంచి 23 డిగ్రీలు సెల్సియస్ ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు ఎక్కువగా వ్యాప్తి చెందుతుందని తెలియజేశారు. నత్రజని ఎరువులు ఎక్కువగా వరి పంటకు వేయడం వలన ఈ తెగులు వస్తుందని తగిన మోతాదులు మాత్రమే నత్రజని ఎరువులు వాడవలనని తెలియజేశారు. అగ్గి తెగులు నివారణకు ట్రై సైక్లో జోన్ 1 లీటర్ నీటిలో 0.5 గ్రాములు కలిపి పిచికారి చేయాలని మండల వ్యవసాయ అధికారి బి. సంగమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఈ వాతావరణ పరిస్థితులలో వరి పంట లో వచ్చే వివిధ తెగుళ్లు , పురుగులు గురించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పంట నమోదు రేపటితో చివరి తేదీ కనుక రైతులందరూ కూడా గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి పంట నమోదు చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. అలాగే 30% సబ్సిడీతో పెసలు మినుములు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందని కావలసిన రైతులు తమ గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గ్రామ పెద్దలు సర్పంచ్ గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ పశు సహాయకులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

## జన్మదిన వేడుకలలో పాల్గొన్న తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్....



**భూదాన్ పోచంపల్లి నవంబర్ 12. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనరసింహ కుమారుని ప్రథమ పుట్టినరోజు వేడుకలలో జిల్లా పరిషత్ తాజా మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డితో కలిసి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూదాన్ పోచంపల్లి మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి, రాజా మాజీ వైస్ ఎంపీపీ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, చిన్నారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన గాంధీజీ విద్యార్థులు...!!!

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన గాంధీజీ విద్యార్థులను అభినందించిన ఎస్సై : వెంకన్న గౌడ్



**చండూరు నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** నవంబర్ 07 వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో 69వ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎస్ జి ఎఫ్ అండర్ -14, అండర్ -17 బాల బాలికల కరాటే పోటీలలో నల్గొండ జిల్లా చండూరు మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొని ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ కరాటే పోటీలకు ఎంపికైన సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో స్థానిక ఎస్సై వెంకన్న గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను శాలువాలు, మెమొంటోలతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్వీయ రక్షణ కోసం విద్యార్థులు ముఖ్యంగా బాలికలు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందడం చాలా అవసరం అన్నారు. రాష్ట్ర స్థాయిలోనూ విద్యార్థులు ప్రతిభ చూపి, జాతీయ స్థాయికి వెళ్లి విజయం సాధించి చదివిన పాఠశాలకు, పుట్టిన ఊరుకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత, మహిళల భద్రతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన వారిలో ఎం. శ్రీనిధి (అండర్ -17), గోపీలత (అండర్-17) ఎం చక్రధర్ (అండర్-14)లు, అదేవిధంగా సిల్వర్ మెడల్ సాధించిన టి. అన్నవరం (అండర్-17) సి.హెచ్. విష్ణు (అండర్-17) పి.సహస్ర (అండర్-14) లు సన్మానం పొందిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, కరాటే కోచ్ శ్రీధర్ సాగర్,ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, పిఈటి సాయిరాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు...

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేడు పోరాట దీక్షలు



రాజకీయాలకు అతీతంగా బీసీలు పాల్గొనాలి....

బీసీ సంఘం నాయకులు కొత్త పిలుపు...

**భువనగిరి నవంబర్ 12. (అఖండభూమి న్యూస్):** బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు తెలంగాణ బిసి జేఏసీ రాష్ట్ర కార్యనిర్వాహక చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు నేడు జిల్లా వ్యాప్తంగా హస్టాంగా ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు బిసి సంఘం జిల్లా నాయకులు కొత్త నరసింహస్వామి చెప్పారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ధర్మదీక్షలలో బీసీలు రాజకీయాలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు...

## ప్రత్యేక గ్రీవెన్స్ రద్దు...

జిల్లా కలెక్టర్ హనుమంతరావు...



**భువనగిరి నవంబర్ 12. (అఖండభూమి న్యూస్):** ప్రతి గురువారం నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగ వాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. బుధవారం నాడు ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు నిర్వహించే గ్రీవెన్స్, ఉద్యోగ వాణి కార్యక్రమం ఉండదని అన్నారు. ప్రజలు, ఉద్యోగులు వారి సమస్యలపై దరఖాస్తు ఇచ్చేందుకు రావద్దని సూచించారు....

## బిసి బిసి పొలిటికల్ ఫ్రంట్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా విక్రమ్ గౌడ్ నియామకం....



**ఆలేరు నవంబర్ 12. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన కోళ విక్రమ్ గౌడ్ ను బిసి పొలిటికల్ ఫ్రంట్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా నియమిస్తూ బుధవారం నాడు హైదరాబాదులోనే చిక్కడపల్లిలో గల బిసి పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్ నాయకులతో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికలలో సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బీసీల సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, సమస్య పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు. తనపై నమ్మకంతో తనకు అవకాశం కల్పించిన బిసి పొలిటికల్ ఫ్రంట్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ ఆయిల్ వెంకన్న గౌడ్, అంబాల నారాయణ గౌడ్, బిసి పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర నాయకులు బైరి శేఖర్ గౌడ్, తెలంగాణ బార్ అండ్ రెస్టారెంట్ అధ్యక్షులు జితేందర్ గౌడ్, ఎలికట్టె విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు....

## బీఎస్పీ మండల అధ్యక్షులుగా నరేష్ నియమకం





**రామన్నపేట నవంబర్ 12. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల బీఎస్పీ అధ్యక్షులుగా నకిరేకంటి నరేష్ ను నియమిస్తూ, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల శ్రీకాంత్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు కత్తుల కాన్షిరాం నియమించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను మండల అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు కాన్షిరామ్ కు కృతజ్ఞతలు తెలిపారు, మండలంలోని ప్రజా, రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిసి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీలతో కలిసి బహుజన రాజ్యాధికారం సాధించడం కోసం బీఎస్పీ పార్టీని బలోపేతం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఇంఛార్జి గుని రాజు, ఉపాధ్యక్షులు పావురాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి, దాశరథి, సినారె వంటి ఎంతోమంది సాహితి, సర్వభౌములకు నిలయం మన తెలంగాణ....

**హైదరాబాద్ నవంబర్ 12. (అఖండభూమి న్యూస్):** విప్లవ పోరాటాలతో పాటు మహా కవులు కాళోజి, దాశరధి, సినారె, అందెశ్రీ లాంటి ఎంతోమంది సాహితీ, సర్వభూములకు నిలయం మన తెలంగాణ. ఈ గడ్డపై పుట్టి ఒక వెలుగు వెలిగిన అతిరథ మహారథులు ఎందరికో జన్మనిచ్చింది మన తెలంగాణ. ప్రతిభ ఉండి కూడా చీకట్లో మగ్గుతున్న రచయితలు మరెందరో. ఇలాంటి తెలంగాణ రచయితలు అందరికీ ప్రజా పాలన రెండేళ్ల విజయోత్సవాల సందర్భంగా ఒక అద్భుత అవకాశం. అపన్న హస్తం ఆధ్వర్యంలో తెలంగాణ యంగ్ రైటర్స్ 2025 పోటీలు. మీలో ప్రతిభతో ఆకట్టుకునే కథనాలను రాసి, నగదు బహుమతుని గెలుచుకోవడం పాటు, తమలోని సృజనాత్మక శక్తిని బయటి ప్రపంచానికి తెలియజేసే సువర్ణ అవకాశం. పోటీలలో పాల్గొనేవారు మూడు విభాగాలలో తమ ప్రతిభను నిరూపించాల్సి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. సృజనాత్మకత వ్యాసం, తెలంగాణ అంటే మీ దృష్టిలో ఏమిటి, అనాదిగా ఈ నేల తన ప్రత్యేకతను ఎలా నిలుపుకుంటున్నదో తమ సొంత భావనలతో వివరిస్తూ, 5 పదాలకు మించకుండా వ్యాసాన్ని రాయాలి. కాల్పనికరచన. ప్రజా ప్రభుత్వ ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలైనా వాటిలో ఒకదానిని ఎంచుకొని, భవిష్యత్తు తెలంగాణను ఏ విధంగా ఆవిష్కరిస్తున్నదో ఐదు వందల పదాలకు మించకుండా తమ అభిప్రాయాన్ని రాయాలని నిర్వాహకులు సూచించారు. భారత్ భవిష్యత్తు పట్టణం. మూసి




పునరుద్ధరణ, రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిబుల్ ఆర్) యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల. హైడ్రా. కవిత/పాట. ప్రజా ప్రభుత్వ రెండేళ్ల సంక్షేమ, అభివృద్ధి, పాలను వివరిస్తూ కవిత, పాట, లేదా స్వయంగా మీ పాట, కవితను స్వయంగా మీరే పాడి కూడా పంపవచ్చునని తెలిపారు. ఉత్తమ రచనలను పుస్తక రూపంలో ప్రచురిస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన ప్రతి ఒక్కరు వినియోగించుకొని తమలోని శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు https://forms.gle/Rg4V7TsuJDDRjMWdA ను సంప్రదించాలని సూచించారు....

# సిపిఐ నిబంధనలతో పత్తి రైతులకు శాపం కారాదు







నిబంధనలను సగలించి, పత్తి రైతుల పత్తిని పూర్తిగా కొనుగోలు చేయాలి....

సిపిఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి డిమాండ్...

**లింగాల ఘనపూర్ నవంబర్ 12. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని రైతాంగాన్ని అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్న కుట్రలలో భాగంగా సిసిఐ నిబంధనల ద్వారా పత్తి రైతులను ఇబ్బందులకు గురి చేసేందుకు మరోసారి కుట్రలు చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు. బుధవారం నాడు జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండల సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో పత్తి మిల్లులలో సిసిఐ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం పంటలో పత్తివేసిన రైతులు అనేక కష్టనష్టాలను ఓర్చి, అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి, పండించిన పత్తి పంట చేతికొచ్చే సమయంలో మెంతో తుఫాన్ పత్తి రైతులను తీవ్రంగా నష్టం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన కొద్దిపాటి పంటను విక్రయించేందుకు పత్తి మిల్లులలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే, సీసీఐ అధికారులు నిబంధనల పేరుతో పత్తి కొనుగోలు సరిగా చేయకపోవడంతో రైతులు మనోవేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసిన సిసిఐ అధికారులు నూతన నిబంధనల ద్వారా ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడంతో పత్తి రైతులు దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. మిగిలిన పత్తిని ప్రైవేట్ దళారులకు అమ్మడంతో వారు ఆసరా చేసుకుని 6200 నుండి 6500 వరకు మాత్రమే కొనుగోలు చేస్తూ, రెండు శాతం కమిషన్ తీసుకుంటూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. వెంటనే పూర్వపు పద్ధతిలో 12 క్వింటల్ల పత్తిని కొనుగోలు చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చి, నష్టపోయిన రైతాంగని కాదుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జనగామ జిల్లాకు ఆనుకొని ఉన్న గుండాల, మోత్కూర్, ఆలేరు పరిసర ప్రాంత రైతులకు మిల్లులు అందుబాటులో లేకపోవడంతో జనగామకు తీసుకువస్తే వేరే జిల్లాకు సంబంధించిన పత్తిని ఇక్కడ కొనుగోలు చేయకపోవడంతో తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకొని రైతాంగం నష్టపోతున్నారని వివరించారు. ప్రభుత్వ నిబంధనలను తొలగించి, కొనుగోలు పక్క ఎలా ఎలాంటి అవకతవకలు జరగకుండా జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాటు చేయాలని సూచించారు. కటింగ్ పేరుతో ప్రతి బండికి 50 కిలోల వరకు కోత పెడుతున్నారని ఆరోపించారు. తేమా శాతం 20% గా ఉన్న కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు తీసుకువచ్చిన మొత్తం పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసే విధంగా ప్రభుత్వ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతులతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, జిల్లా నాయకులు బూడిద గోపి, లింగాల గణపురం మండల కార్యదర్శి బొడ్డు కరుణాకర్, నాయకులు పంతం సాయి ప్రసాద్, రాపోలు సమ్మయ్య, అజ్మీర సురేష్ నాయక్, గుండి అంజయ్య, బాబు, తదితరులు పాల్గొన్నారు....

# అనగారిన వర్గాల ఆశాజ్యోతి అందెశ్రీ....

తన రచనలు, కవితలు, గానంతో తెలంగాణ ప్రజలను చైతన్యపరిచారు....

అందెశ్రీకి ఘన నివాళులు అర్పించిన రాజకీయ పార్టీలు, ప్రజా, దళిత, అంబేద్కర్ సంఘాలు....

**ఆలేరు నవంబర్ 12.(అఖండభూమి న్యూస్):** ప్రముఖ ప్రజా రచయిత, కవి, కళాకారుడు, గాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచి, ఉద్యమం వైపు మళ్ళించిన డాక్టర్ అందెశ్రీ అకాల మరణంతో ప్రజా కలలు, సాంస్కృతిక, సాహిత్యానికి పెద్ద లోటు అని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పేరపు రాములు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తుంగ కుమార్, సిపిఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య, సిపిఎం సీనియర్ నాయకులు మరిగాడి చంద్రశేఖర్లతో కలిసి



అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో పుట్టిన అందెశ్రీ అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం తన ఆట, పాటలతో ప్రజలను చైతన్యం చేసి ముందుకు నడిపించారని కొనియాడారు. కేవలం ప్రభుత్వాలు అందెశ్రీని కీర్తించడం, పాడే మోయడం ద్వారా అందెశ్రీ లక్ష్యం నెరవేరినట్లు కాదని స్పష్టం చేశారు. అందెశ్రీ అనగారిన వర్గాల సంక్షేమం కోసం, వారి జీవితాలలో మార్పు రావాలని తన రచనల ద్వారా నిరంతరం పరితపించే వారని గుర్తు చేశారు. అందెశ్రీ కలలుగన్న అణగారిన వర్గాల జీవితాలలో మార్పు గురించి ప్రభుత్వాలు పాటుపడినప్పుడే అందెశ్రీకి నిజమైన నివాళులు అందుతాయని అన్నారు. అందెశ్రీ చేసిన కృషిని ఆదర్శంగా తీసుకొని బడుగు, బలహీన వర్గాల జీవితాలలో మార్పు కోసం ప్రజా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, నాయకులు కల్లెపు అడివయ్య, ఇక్కిరి శ్రీనివాస్, సిపిఎం నాయకులు జూకంటి పౌల్, కొల్లూరు మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, నాయకులు దార జోగయ్య, ఆలేరు వ్యవసాయం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, నాయకులు దార యాదగిరి, పాకాల నరేష్, గుజ్జ పాండు, జూకంటి అనిల్, బాబు, నల్లమాస తులసయ్య, బుడిగె లక్ష్మయ్య, బుగ్గ నవీన్, సురేష్, నమిలే అంజిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# వాడి బద్దం గంగారెడ్డికి ఎవరి అనుమతులు అవసరంలేదు

-ఆక్రమించిన ఎవరు ఏమి చేయరు..?

-అనుమతులు లేకుండా మూడుమడిగేలు..

-రోడ్డును ఆక్రమించి షెడ్డు ఏర్పాటు..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం మామిడిపల్లి 9వ వార్డులో గోవింద్ పెట్ చౌరస్తా వద్ద రైల్వే బ్రిడ్జి పక్కన వాడి బద్దం గంగారెడ్డి అనే వ్యక్తి మున్సిపల్ అనుమతి లేకుండా మొదటి అంతస్తులో మూడు షటర్ మడిగెలను నిర్మించాడు. గోవింద్ పెట్ కు వెళ్లే చౌరస్తా వద్ద ప్రధాన రోడ్డుకు అనుకొని ఎలాంటి మున్సిపల్ అనుమతి లేకుండా మొదటి అంతస్తులో భారీ రేకుల షెడ్డు వేసి మూడు మడిగేలను నిర్మించాడు. మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో మరింత దర్జాగా రోడ్డు స్థలాన్ని సైతం కబ్జా చేశాడు. రోడ్డును ఆక్రమించి షెడ్డు వేస్తున్నాడని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేస్తే టౌన్ ప్లానింగ్ వారు పనులను నిలిపివేసి వెళ్లారు. అధికారులు వెళ్ళగానే బద్దం గంగారెడ్డి పనులు పూర్తి చేశాడు. తనకు ఎవరి అనుమతులు అవసరం లేదని, తనని ఎవరు ఏమి చేయలేరని మరోసారి రుజువు చేశాడు. గ్రౌండ్ ఫ్లోర్ లో నున్న మడిగేల ముందు రోడ్డు వరకు రేకుల షెడ్డు వేసి స్థలాన్ని కబ్జా చేశాడు. షెడ్డు వేసి కంకరతో సిసి చేశారు. మున్సిపల్ అనుమతి లేకుండా మొదటి అంతస్తులో మూడు షటర్లను నిర్మించడమే కాక గ్రౌండ్ ఫ్లోర్ లో మున్సిపల్ సలాన్నీ కబ్జా చేసి షెడ్ వేయడం పట్ల పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రోడ్డు పక్కనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్న మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి ప్రధాన రోడ్డుపక్కన మొదటి అంతస్తులో నిర్మించిన మూడు షటర్లను, రోడ్డు పక్కన వేసిన అక్రమ షెడ్డును తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



# ఒంటరిగా భూ పోరాటం చేస్తున్న కొండి పవన్ కుమార్





-సమస్యత్మకమైన భూమిని సర్వే చేసిన జిల్లా ఏడి..

-హైకోర్టు ఆదేశాలతో..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలం లోని అమీనాపూర్, సాయంపేట్, వేల్పూర్ గ్రామాల సరిహద్దులలోని కొండి లక్ష్మి, కొండి పవన్ కుమార్ వారి కుటుంబ సభ్యులకు చెందిన భూమిని హైకోర్టు ఆదేశాలతో సర్వే ల్యాండ్ జిల్లా ఏడి అశోక్ బుధవారం సర్వే చేశారు. వేల్పూర్ మండలం అమీనాపూర్ లోని సర్వే నెంబర్ 35, 36, శాయంపేట లోని సర్వే నెంబర్లు 60 నుంచి 76 వరకు, వేల్పూర్ లోని సర్వే నెంబర్లు 788/3, 791/ 7/1, 791/2/2, 791/5, 787/4/2, 787/5, 791/6, 791/ 8, 791 /1, 793/8/2, 788/2 లలో నున్న భూమినీ సర్వే చేసి హద్దులు పెట్టారు. కొండి పవన్ వారి కుటుంబ సభ్యులకు చెందిన 29 ఎకరాలలో 7 ఎకరాలు కబ్జాకు గురి అయ్యిందని హైకోర్టులో కేసు వేశారు. హైకోర్టు ఆదేశాలతో సర్వే ల్యాండ్ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ ఆధ్వర్యంలో సర్వే చేసి హద్దులు పెట్టారు. సర్వే చేయడానికి ముందు చుట్టుపక్కల ఉన్న రైతులకు నోటీసులు ఇవ్వడంతో రైతులు సర్వే చేసే సమయంలో హాజరయ్యారు. అందరి సమక్షంలో ఏడి సర్వే చేసి పంచనామా చేశారు. ఈ సందర్భంగా ల్యాండ్ సర్వేర్ ఏడి అశోక్ మాట్లాడుతూ హైకోర్టు ఆదేశాలతో మూడు గ్రామాల సరిహద్దులో గల కొండి పవన్ కుమార్, వారి కుటుంబ సభ్యులకు చెందిన భూమిని గుర్తించడానికి సర్వే చేయడం జరిగిందని చెప్పారు. ఈ సర్వే వివరాలను కోర్టుకు అందజేస్తానన్నారు. ఈ సర్వేలో ఆర్మూర్ డిఐ శేఖర్ వర్మ, నిజామాబాద్ డిఐ జగన్నాథం, వేల్పూర్ మండల సర్వేయర్లు తులిశ్యా, ప్రథమ్ కుమార్, వేల్పూర్ ఆర్ఐ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 13 - 11 - 2025

## సూర్యాపేట జిల్లా కేంద్రంలో మినీ రవీంద్రభారతిని నిర్మాణంచేయాలి...



**సూర్యాపేట, నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న... సూర్యాపేట జిల్లా కేంద్రంలో కళా ప్రదర్శనలు,సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం మినీ రవీంద్ర భారతిని నిర్మాణం చేయాలని ప్రజానాట్యం మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోనీ ఎం వి ఎన్ భవన్ లో ప్రజానాట్యమండలి డివిజన్ మహాసభ జరిగింది.మహాసభకు హాజరైన ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రం సాంస్కృతిక,జానపద కళాకారులకు నిలయమని పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలో ఔత్సాహిక కళాబృందాలు సుమారు 200కు పైగా నమోదయ్యాయని అన్నారు. జానపద కళారూపాలు ప్రదర్శన, ఆటా పాట కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి సరైన వేదిక లేక కళాకారులు,అభిమానులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గ్రామీణ ప్రాంతంలో సంస్కృతి సంప్రదాయాన్ని కాపాడుతున్నటువంటి జానపద మరియు యక్షగాన వృత్తి కళాకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కళాకారులను గుర్తించి ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లలో 10% రిజర్వేషన్ కల్పించాలని 50 సంవత్సరాలు పైబడ్డ వృద్ధ కళాకారులకు 4000 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.మూఢనమ్మకాలు, డ్రగ్స్, నేరాలపై సమాజాన్ని చైతన్యం చేయాల్సిన అవసరముందన్నారు. జిల్లాలో కళప్రదర్శనల కోసం కళా వేదికలు ఏర్పాటు చేయాలన్నారు. మహాసభలో సూర్యాపేట పి ఎన్ ఎం డివిజన్ అధ్యక్షులుగా పిడమర్తి అశోక్,ప్రధాన కార్యదర్శిగా యాతాకుల ప్రవీణ్ లతో పాటు మరో 17 మందితో డివిజన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి రాంబాబు పిఎన్ఎం జిల్లా సహాయ కార్యదర్శి నందిపాటి సతీష్,పిఎన్ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గుల ప్రభాకర్ సిరపంగి సోమయ్య, బచ్చలకూర వెంకటేష్,సతీష్, మర్రి ఐలమ్మ,జ్యోతి,కరుణ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుల సమస్యల సాధనకై కమిషనర్ కార్యాలయం ముందు జరిగే కార్యక్రామనకి కార్మికులు తరలిరావాలి

చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు....



**ఆత్మకూర్ ఎం నవంబర్ 12.(అఖండభూమి న్యూస్):** చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 20న హైదరాబాద్ లోని చేనేత, జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం ముందు నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు పిలుపునిచ్చారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో కమిషనర్ కార్యాలయం ముందు నిర్వహించే ఆందోళన కార్యక్రమం సందర్భంగా ముద్రించిన కరపత్రాలను ఆయన చేనేత కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ చేనేత పరిశ్రమ పరిరక్షణ, కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించడం సమంజసం కాదని అన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా నూలు, రంగులు, ముడిచారుకులపై కాకుండా నేసిన బట్టల పై కూడా జీఎస్టీ పేరుతో పన్నులు వేసి, గత పది సంవత్సరాల నుండి మోడీ ప్రభుత్వం చేనేత రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. అనేక సంక్షేమ పథకాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడంతో పాటు చేనేత, హ్యాండ్లూమ్ బోర్డును సైతం ఎత్తివేసి, చేనేత కార్మికులకు రక్షణ లేకుండా చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు రుణమాఫీ ప్రకటించి, దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ నిధులు విడుదల చేయకుండా, ప్రకటనలకే రాష్ట్ర ప్రభుత్వం పరిమితం అయ్యిందని విమర్శించారు. నేతన్న భరోసా కాగితాలకే పరిమితంఅయి చేనేత కార్మికులకు ఇలాంటి రక్షణ లేకుండా చేశారని చెప్పారు. చేనేతపై జీఎస్టిని పూర్తిగా తొలగించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తృప్త ఆర్డి 2 బకాయిలను వెంటనే జమ చేయాలని కోరుతూ 20న హైదరాబాదులోని నాంపల్లిలోగల చేనేత, జోలి శాఖ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే మహా ధర్నా కార్యక్రమానికి రాష్ట్రంలోని చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు ముషం శ్రీనివాస్, వంగరి బుచ్చి రాములు. గుర్రం నరసింహ, ఎలగందుల శ్రీనివాస్, సుల్తాన్ కృష్ణమూర్తి, శ్రీనివాస్, గర్దాస్ లింగయ్య, ఎలగందుల మహేష్, రచ్చ శ్రీనివాస్, ఎలగందుల దేవదాస్, తదితరులు పాల్గొన్నారు....

## రాజ్ గోపాల్ రెడ్డి ఆర్డర్స్ : ఊరి బయటే వైన్స్...!!



**చండూరు నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసే వారికి మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కొన్ని నిబంధనలు పెట్టిన సంగతి తెలిసిందే,వాటిని గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేయాలని, సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకే తెరవాలని సూచించారు. అయితే అందుకనుగుణంగానే నియోజకవర్గంలో చాలా చోట్ల గ్రామానికి బయటే వైన్స్ ఏర్పాటు చేస్తున్నారు,కాగా నియోజకవర్గానికి 32 దుకాణాల ఏర్పాటుకు పర్మిషన్ లభించింది...

## అధికార పార్టీ నాయకుడు బెదిరింపులు

-ల.. జా కొడుక చంపేస్తా అంటూ బూతు పురాణం..

-నా బ్రతుక్కు గ్యారెంటీ లేదు..

-సిపికి, వినయ్ రెడ్డికి ఫిర్యాదు చేస్తా-బాధితుడు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ నవంబర్ 12(అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణంలో అధికార పార్టీ నాయకులు అధికారంలో ఉన్నామని రెచ్చిపోతున్నారు. తాజాగా కాల్ రికార్డింగ్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు సిద్ధమైన అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడు మరో వ్యక్తికి పోలీసులతో కలిసి బెదిరించినట్లు కాల్ రికార్డింగ్ లో ఉంది. ఒక పొజిషన్లో ఉన్నానని ఆగుతున్న లేదంటే నీకు మీ అన్నకు నేనేంటో చూపిస్తా ల..జ కొడుకా అని దుర్భాషలాడుతున్నట్లు ఆరోపణ. పోలీసు వాళ్లు సైతం రెండు మూడు రోజుల్లో నీ విషయాలన్నీ బయటకు తీసి జైలుకు పంపిస్తామని బెదిరిస్తున్నట్లు కాల్ రికార్డింగ్లో బాధితుడు ఆరోపించాడు. నా బ్రతుక్కు గ్యారెంటీ లేదు నిజామాబాద్ పోలీస్ కమిషనర్, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజక బాధ్యుడు వినయ్ రెడ్డికి ఫిర్యాదు చేస్తానని కాల్ రికార్డింగ్ లో పేర్కొన్నాడు.

**అధికారంలో ఉన్నామని అహం ఎందుకు**

ఆర్మూర్ పట్టణంలో అధికార పార్టీ నాయకులు అధికారంలో ఉన్నామని రెచ్చిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ బదనాం అవుతుందని కనీస ఆలోచన లేకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారు. వినయ్ రెడ్డి పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుంటే చిన్న నాయకులు కాంగ్రెస్ పార్టీని బదనం చేస్తున్నారు. ఇలాంటి నాయకులను వినయ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి దూరంగా పెట్టాలని పలువురు సొంత పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు.

## లక్ష దీపోత్సవానికి సిద్ధం చేస్తున్న జ్ఞానేశ్వర్ గౌడ్..



**వెల్దుర్తి నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్) :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు లక్షద్వీపోత్సవానికి సర్వం సిద్ధం చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ టిడిపి లీడర్ జ్ఞానేశ్వర్ గౌడ్ తెలిపారు.బుధవారం స్థానిక ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు లక్ష దీపోత్సవానికి గ్రౌండ్ లెవెల్ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లక్షద్వీపోత్సవం వెల్దుర్తి మండలంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ లక్ష దీపోత్సవం కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నిర్వహించడం వలన హిందువులకు హిందూ సమాజానికి ఎంతో శ్రేయస్కరమని అన్నారు. హిందువులే కాకుండా మిగతా మతాలకు చెందిన వారు కూడా కలిసి లక్షద్వీపోత్సవంలో పాల్గొంటే పుణ్యం వస్తుందని తెలిపారు. ఈ లక్ష దీపోత్సవం కార్యక్రమం గత 5 సంవత్సరాల నుండి నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ లక్ష దీపతో కులమత వర్గా విభేదం లేదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మినిస్టర్ కేఈ ప్రభాకర్, ఎమ్మెల్యే కే శ్యాం కుమార్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ అదేవిధంగా మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ హాజరై లక్షద్వీపోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## రంగాపురం లో దారణ హత్య

- వివాహేతర సంబంధమే హత్యకు ప్రధాన కారణం అని మృతుని కూతురు ఫిర్యాదు







**బేతంచర్ల నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్) :** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామం మద్దిలేటి స్వామి ముఖ ద్వారం వద్ద సయ్యద్ మహబూబ్ బాషా ( 41 ) బుధవారం దారణ హత్యకు గురయ్యాడు. మృతుని కూతురు సయ్యద్ ఆసియా ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక గ్రామానికి చెందిన బోయ మదన భూపాల్ కు మా తల్లి సయ్యద్ మున్ని కి వివాహేతర సంబంధం ఉందని అనుమానంతో మా తండ్రి సయ్యద్ మహబూబ్ బాషా నిత్యం గొడవపడేవాడని ఆమె తెలిపింది. ముద్దాయి మదన గోపాల్ మంగళవారం అర్ధరాత్రి 12.30 నిమిషములకు మా ఇంటికి వచ్చి, మా నాన్న పై గొడవపడి బల్లెంతో పొడిచి చంపాడని ఆమె తెలిపింది. నా తండ్రి అక్కడికక్కడే మృతి చెందాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. సంఘటన స్థలానికి బేతంచెర్ల సీఐ వెంకటేశ్వరరావు చేరుకొని దర్యాప్తు చేశారు .సయ్యద్ ఆసియా ఫిర్యాదు మేరకు సీఐ కేసు నమోదు చేశారు.

## ఎలక్ట్రిక్ స్కూటీ షోరూం ను ప్రారంభించిన మాజీమంత్రి బుగ్గన



**బేతంచర్ల నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్) :** బేతంచర్ల పట్టణంలో పాత బస్టాండు లో శేష సాయి కాంప్లెక్స్ లో వైసిపి పట్టణ కన్వీనర్ జాకీర్ హుస్సేన్ నూతన ఎలక్ట్రిక్ స్కూటీ షోరూం ను ఏర్పాటు చేశారు. బుధవారం నూతన ఎలక్ట్రిక్ స్కూటీ షోరూమ్ ని రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించి అనంతరం స్కూటీని నడిపారు. కార్యక్రమంలోఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మండల వైసీపీ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, వైసిపి నాయకులు గూని నాగరాజు, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ బీరువలి నాగేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామచంద్రుడు, మండల కన్వీనర్ కుంచ తిరుమలేశ్వర రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ,



కౌన్సిలర్ ఇబ్రహీం, సలీం, కాజా, సొసైటీ చైర్మన్ రుద్రవరం నారాయణ, సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు గొర్లగుట్ట వెంక రెడ్డి, చలపతి రెడ్డి, పిక్కిలి మనోహర్ నాయుడు, బుగ్గన రామకృష్ణారెడ్డి, అల్తాఫ్, మల్లిరెడ్డి, వలి భాష, సిరి శీను, ఎద్దులన్న, అడపాల తిరుమలేష్, గూని నాగేశ్వరరావు, బ్రహ్మానాయుడు, రాఘవేంద్ర రెడ్డి, ధరణి, చిరంజీవి, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేపల పంపిణీని విజయవంతం చేయాలి




జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్

**సూర్యాపేట,నవంబర్ 12 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని రిజర్వాయర్లకు, చెరువులకు మత్స్య శాఖ ద్వారా ఉచిత చేపల పంపిణీని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని కలెక్టర్ వి సి ఛాంబర్ లో వీడియో కాన్ఫి రెన్స్ ద్వారా పంచాయతీ, ఇరిగేషన్, అగ్రికల్చర్, మత్స్య శాఖ అధికారులు అలాగే సొసైటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. 80-100 మి.మి. ల పొడవు ఉన్న పెద్ద చేప పిల్లలను పులిచింతల, యాతవాకిళ్ల రిజర్వాయర్లకు 37.99 లక్షల పెద్ద చేప పిల్లలు,186 శాశ్వత చెరువులకు 2.02 కోట్ల పెద్ద చేప పిల్లలు,35-40 మి.మి. ల పొడవు ఉన్న 97.67 లక్షల చిన్న చేప పిల్లలను 431 సీజనల్ కుంటల కు మొత్తం 4.40 కోట్ల రూపాయలతో కట్ల(బొచ్చ), రోహు(మోష్), మృగాల (గడ్డిచెప ) జాతులకు చెందిన 3.3816 కోట్ల చెప పిల్లలను ఉచితంగా పంపిణి చేయటం జరుగుతుందని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లాలో దాదాపుగా చెరువులు, రిజర్వాయర్లు నిండి ఉన్నాయని తెలిపారు. చేప పిల్లలు వేసేటప్పుడు చెరువులు మూడో వంతు నీరుతో నిండి ఉండాలని తక్కువగా ఉంటే చేప పిల్లలు విడుదల చేయరాదని, నీరు కాలుష్యం కాకుండా చూడాలని ఎక్కడ అయితే చేప పిల్లలు పంపిణీ చేస్తారో ఒకరోజు ముందుగానే ఆయా చెరువు సొసైటీ కమిటీకి సమాచారం ఇవ్వాలని తర్వాత రోజు ఉదయమే చేప పిల్లలను పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రిజర్వాయర్లు పరిధిలో జిల్లా మత్స్యశాఖ అధికారి, జిల్లా ఇరిగేషన్ అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, మత్స్యశాఖ పారిశ్రామిక సొసైటీ అధ్యక్షుడు,10 మంది లైసెన్స్ ఉన్న సభ్యులు లతో కమిటీ ఏర్పాటు చేయాలని, శాశ్వత చెరువులు సొసైటీ పరిధిలో జిల్లా మత్స్యశాఖ అధికారి లేదా అతని తరపున ప్రతినిధి,ఎంపీడీవో, మండల వ్యవసాయ అధికారి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు, అట్టి చెరువు సొసైటీ ప్రెసిడెంట్,పదిమంది సభ్యులతో కమిటీ ఏర్పాటు అవుతుందని అలాగే సీజనల్ కుంటలలో జిల్లా మత్స్య శాఖ అధికారి తరపున ఒక ప్రతినిధి, పంచాయతీ కార్యదర్శి, ఏఈఓ, అట్టి చెరువు సొసైటీ ప్రెసిడెంట్,సొసైటీలోని 10 మంది సభ్యులతో కమిటీ ఏర్పడుతుందని తెలిపారు. ఆయా కమిటీ ఆధ్వర్యంలోనే చేప పిల్లలను రిజర్వాయర్లు ,చెరువులు కుంటలలో పంపిణి చేయాలని ఆయా కమిటీ ఆధ్వర్యంలోనే ఎన్ని పిల్లలు వేస్తున్నారో లెక్కించి వాటి యొక్క పరిమాణం బరువులు కొలవాలని అక్కడే అందరి సభ్యులతో సంతకం తీసుకోవాలని అట్టి వివరాలను టీ మత్స్య యాప్ లో అప్లోడ్ చేయాలని చెరువులో చేప పిల్లలను విడుదల చేసేటప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల్ని తప్పనిసరిగా ఆహ్వానించాలని తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే జిల్లా అధికారుల దృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని సొసైటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరిస్తూ అధికారులను సమన్వయం చేసుకుంటూ ప్రతి ఒక్కరు చొరవ తీసుకుని చేప పిల్లలు మంచిగా ఎదిగేలా సహకరించి మత్స్య కారుల జీవనాధారం మెరుగుపడేలా చూడాలని, మంచిగా చేపలను పెంచటం ద్వారా ప్రజలకు పోషకాహారం అందించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి బి నాగులు నాయక్,సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## పంక్చర్ రిపేర్ పేరుతో మోసం! మిమ్మల్ని ఎలా బురిడీ కొట్టిస్తున్నారో తెలుసా?

చాలా మంది వాహనదారులు టైర్ పంక్చర్ సమస్యను ఎదుర్కొంటారు. అప్పుడు దగ్గరలోని పంక్చర్ షాపుకు వెళ్లడం సాధారణం. అయితే, కొన్నిసార్లు ఈ సాధారణ ప్రక్రియ కూడా మోసానికి దారితీయవచ్చు. మీరు ఊహించని విధంగా మిమ్మల్ని కొందరు మోసం చేసే అవకాశం ఉంది. అలాంటి ఒక మోసం గురించే ఇప్పుడు మనం తెలుసుకోబోతున్నాం.

**నకిలీ పంక్చర్లు:**

ఇది ఒక మోసం. పంక్చర్ రిపేర్ షాపు యజమాని లేదా పనిచేసే వ్యక్తి టైర్‌కు ఒకటే పంక్చర్ ఉన్నప్పటికీ అనేక పంక్చర్లు ఉన్నాయని చెబుతాడు. అలా చెప్పి ప్రతి రిపేర్‌కు అదనంగా డబ్బు వసూలు చేస్తారు.

**ఎక్కువ పంక్చర్లు:**

ఉదాహరణకు, వారు “సార్, మీ టైర్‌కు 2, 3 లేదా అంతకంటే ఎక్కువ పంక్చర్లు ఉన్నాయి” అని చెప్పి ఒక పంక్చర్ రిపేర్‌కు బదులు ఎక్కువ పంక్చర్ల రిపేర్‌కు డబ్బు తీసుకుంటారు. ఒక పంక్చర్ రిపేర్‌కు రూ. 100 అయితే, వారు మూడు పంక్చర్లు ఉన్నాయని చెబితే, మీరు కేవలం రూ. 100కు బదులు రూ. 300 చెల్లించాల్సి వస్తుంది.

**ఏం చేయాలి:**

కొందరు పంక్చర్ రిపేర్ చేసేవారు అక్రమంగా డబ్బు సంపాదించడానికి తప్పుడు మార్గాలు అనుసరిస్తున్నారు. వారి మోసపూరిత చర్యల గురించి చాలామందికి తెలియదు. దీనివల్ల వాహనదారులు తమ కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. వారు చేసే మోసాల్లో ముఖ్యమైనది నకిలీ పంక్చర్లు చూపించడం. మీ టైర్‌కు నిజానికి ఒకే పంక్చర్ ఉన్నప్పటికీ, అక్కడ పనిచేసే వ్యక్తి మీకు రెండు లేదా మూడు అంతకంటే ఎక్కువ పంక్చర్లు ఉన్నాయని నమ్మబలుకుతాడు. దీనికి కారణం ఒక్కో పంక్చర్‌కు వేర్వేరుగా డబ్బు వసూలు చేయవచ్చు. ఉదాహరణకు, ఒక సాధారణ పంక్చర్ రిపేర్‌కు వారు రూ. 100 తీసుకుంటుంటే, మీ టైర్‌కు మూడు పంక్చర్లు ఉన్నాయని చెబితే మీరు రూ. 300 చెల్లించాల్సి వస్తుంది. నిజానికి అక్కడ ఒకే పంక్చర్ ఉంటుంది. ఇలాంటి మోసాలు చాలా తెలివిగా జరుగుతాయి. చాలామంది దీనిని గుర్తించలేరు. మరి ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండాలంటే ఏం చేయాలి? కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మీరు మోసపోకుండా ఉండవచ్చు. మీరు పంక్చర్ షాప్‌కు వెళ్లినప్పుడు, రిపేర్ చేసే వ్యక్తికి అదనపు ఛార్జీలు చెల్లించడానికి అంగీకరించే ముందు టైర్‌కు నిజంగా ఎన్ని పంక్చర్లు ఉన్నాయో స్వయంగా చూడమని అడగండి. ఒకటికి మించి పంక్చర్లు ఉన్నాయని వారు చెబితే, వాటిని మీకు స్పష్టంగా చూపించమని కోరండి. కొన్నిసార్లు వారు కావాలనే ఎక్కువ పంక్చర్లు సృష్టించే అవకాశం కూడా ఉంటుంది. కాబట్టి, మీరు టైర్‌ను పరిశీలించేటప్పుడు జాగ్రత్తగా ఉండండి. అనుమానాస్పదంగా అనిపిస్తే, వేరే షాప్‌లో కూడా ఒకసారి చూపించుకోవడం మంచిది.



Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559